ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 02.05.2025 | సంపుటి : 11 సంచిక : 283 | పేజీలు : 12 వెల: రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు

స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదు

బీసీలకు న్యాయం చేయడానికి బీజేపీ కృషి

తెలంగాణలో కులగణన తూతూమంత్రమే: కిషన్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు

మిగతా 2లో..

# కులగణనపై కేంద్రం మెడలు వంచిన రాహుల్

ఇది కాంగ్రెస్ విజయం • తెలంగాణ మోడల్ తీసుకోండి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మా అనుభవాన్ని ఉపయోగించుకోండి • ముమ్మర కసరత్తు చేసి ప్రక్రియ పూర్తి చేశాం

- రాష్ట్రం యూనిట్‌గా కులగణన చేపట్టాలి
- పలు రకాల కమిటీలు వేసి ముందుకు వెళ్లాలి
- ఏడాది కాలపరిమితిలో ప్రక్రియను పూర్తి చేయాలి
- మీడియా సమావేశంలో కేంద్రానికి సీఎం సూచనలు

హైదరాబాద్(జనంసాక్షి):కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని, రాహుల్ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ మార్గనిర్దేశర ప్రకారం, తెలంగాణలో కుల గణనను సక్రమంగా నిర్వహించి, దేశానికి ఒక మోడల్‌గా నిలిపింది. గురువారం సిఎం మీడియాతో మాట్లాడారు. కేశవరావు, మధుయాష్కీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని యూనిట్‌గా కుల గణన చేయడం అత్యంత

మిగతా 2లో..





## వచ్చే మార్చినాటికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి

ప్రతికూల పరిస్థితులతోనే ఎస్ఎల్బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేత

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మహబూబ్‌నగర్,మే1(జనంసాక్షి):ఎస్ఎల్బీసీటన్నెల్ సంఘటన దురదృష్టకరం అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బాధ్యతగా ఆ కుటుంబ సభ్యులను ఆదుకుంటాం.. దొరకని ఆరు మృతదేహాలు బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వపరంగా ఒక్కో కుటుంబానికి 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాం.. జియో లాజికల్ సర్వే సూచన మేరకే రెస్క్యూ ఆపరేషన్ నిలిపివేశాం.. ఆరు మృతదేహాల ఘటన స్థలంలో క్రిటికల్ కండిషన్ ఉంది, రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటంతో పనులు ఆపేశామని అన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనుల పూర్తి కోసం హై లెవెల్

మిగతా 2లో..



# ఆర్థిక పరిస్థితి బాగోలేదు.. ఆలోచించండి

సమ్మె ఆలోచన విరమించుకోండి • ఆర్టీసీ కార్మికులకు సీఎం విజ్ఞప్తి

- ఏమైనా సమస్యలుంటే మంత్రిని సంప్రదించాలి
- కేసీఆర్ మాటలు నమ్మి మోసపోవద్దు
- తెలంగాణపై లక్షల కోట్లు అప్పు పెట్టి వెళ్లిపోయాడు
- గత అప్పులకు వడ్డీల కోసం అప్పులు చేస్తున్నాం
- రూ. లక్ష కోట్ల కాళేశ్వరం మూడేళ్లకే కూలింది
- రవీంద్రభారతి మే డే వేడుకల్లో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి):ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే

మిగతా 2లో..




## జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితా అనుసంధానం

ఎలక్షన్ కమిషన్ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ(జనంసాక్షి):కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసు కుంది. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయనున్నట్లు తెలిపింది. ఇందుకోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్

## 'భూభారతి'ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తాం

పోర్టల్‌పై అవగాహన కల్పింస్తాం : మంత్రి పొంగులేటి



హైదరాబాద్(జనంసాక్షి):భూభారతి పోర్టల్ విస్తృత స్థాయిలో ప్రజల్లోకి వెళ్లిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూ భారతికి అనూహ్య స్పందన లభిస్తుంది. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి అయ్యాయి. 555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి చేశాం.. భూ సమస్యలపై ఇప్పటి వరకు 11, 630 దరఖాస్తులను స్వీకరించాం.. ఈ నెల 5వ తేది నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతిని అమలు చేస్తాం అన్నారు. మార్పుకు నాంది భూ భారతి పోర్టల్.. అయితే, 20 జిల్లాల్లో 45 సదస్సుల్లో స్వయంగా నేనే పాల్గొన్నాను అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి ప్రకటించారు.



## ఉద్రిక్తతలను తగ్గించుకోవాలి

జైశంకర్, షెహబాజ్ షరీఫ్‌కు అమెరికా ఫోన్

బాధ్యులకు శిక్ష తప్పదని స్పష్టం చేసిన భారత విదేశీ వ్యవహారాల మంత్రి

వాషింగ్టన్(జనంసాక్షి):పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను యావత్ ప్రపంచం నిశితంగా గమనిస్తోంది. ఈ పరిణామాల వేళ తాజాగా అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని ఇరు దేశాలను కోరారు.ఈ విషయాన్ని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టమ్మీ బ్రూస్ ఓ ప్రకటనలో వెల్లడించారు. "ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ చేపట్టే ఎలాంటి చర్యలకైనా

మిగతా 2లో..

# మిలిటెంట్లను వదిలేదిలేదు

వెంటాడి వేటాడి వెతికి పట్టుకుంటాం • ఏ ఒక్కరినీ వదలకుండా శిక్షిస్తాం

పహల్గాం ఉగ్రదాడి ఘటనపై తొలిసారి స్పందించిన హోంమంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ(జనంసాక్షి):ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టుకొని శిక్షిస్తామని వేటాడి వెంటాడి పట్టుకుంటామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఉగ్రదాడిపై తొలిసారి షా స్పందించారు. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నామని అన్నారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో చోటుచేసుకున్న ఉగ్రదాడిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తొలిసారి స్పందించారు. ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదాన్ని అంతం చేస్తామని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేంత వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పడం ఖాయం. ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టు-కొని శిక్షిస్తాం. కాశ్మీర్ ఉగ్రవాద చర్యకు గట్టి సమాధానం ఇస్తున్నాం. దాడి చేసి విజయం సాధించామని అనుకుంటే అది పొరపాటే. ఇది మోదీ సర్కార్. మోదీ సర్కార్ ఎవరినీ వదిలి పెట్టదు. వెంటాడి వెంటాడి అంతం చేస్తుంది. పహల్గామ్‌లో అమాయకుల చావులకు కారణమైన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని అన్నారు.

## ఐఎస్ఐ చీఫ్‌కు పాక్ కీలక బాధ్యతలు

వరుసగా ఏడో రోజు కవ్వింపులు

నియంత్రణ రేఖ వెంబడి కాల్పులు

ఇస్లామాబాద్(జనంసాక్షి): పహల్గాం దాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఉగ్రదాడికి ప్రతీకారంగా తమపై న్యూదిల్లీ ఏ క్షణమైనా దాడులు చేపట్టొచ్చని పాక్ భయపడుతోంది. ఈ క్రమంలోనే తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ మహమ్మద్ ఆసిమ్ మాలిక్‌కు కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయనను జాతీయ భద్రతా సలహాదారుగా నియమిస్తున్నట్లు ప్రకటించింది.

మిగతా 2లో..



## మన బలగాల స్థైర్యాన్ని దెబ్బతీయొద్దు



- పహల్గాం ఘటనపై సుప్రీంలో పిటిషన్
- విచారణకు తిరస్కరణ

న్యూఢిల్లీ(జనంసాక్షి):జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల ముష్కరులు జరిపిన పాశవిక దాడితో యావత్ దేశం ఉలిక్కిపడింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడాలని దేశమంతా ఒక్కటైంది. ఈ నేపథ్యంలో పహల్గాం దాడిపై

మిగతా 2లో..

## టీజీపీఎస్సీ గ్రూప్ 1 పిటిషన్లపై విచారణ నేటికి వాయిదా

మార్కుల కేటాయింపుపై స్పష్టత ఇవ్వండి

పరీక్షల్లో అవకతవకలపై టీజీపీఎస్సీకి హైకోర్టు ఆదేశం



హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో గ్రూప్-1 పరీక్షకు సంబంధించి హైకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణ రేపటికి వాయిదా పడింది. ఈ కేసు విచారణను జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు శుక్రవారానికి వాయిదా వేశారు. గ్రూప్-1 పిటిషనర్ల తరఫున న్యాయవాది రచనా రెడ్డి వాదనలు వినిపించారు. "గ్రూప్-1 మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయి. ప్రిలిమినరీ, మెయిన్స్‌కు వేర్వేరుగా హాల్‌టికెట్లు ఇచ్చారు. మెయిన్స్‌కు వేరే హాల్‌టికెట్లు ఇస్తున్నట్లు టీజీపీఎస్సీ ముందు చెప్పలేదు. మెయిన్స్ రాసే అభ్యర్థుల సంఖ్యలోనూ గందరగోళం ఉంది. మెయిన్స్ 21,075 మంది రాశారని టీజీపీఎస్సీ చెప్పింది. తుది ఫలితాల్లో మాత్రం 21,085 మంది అని పేర్కొన్నారు. అభ్యర్థుల సంఖ్య

మిగతా 2లో..

# ముంబై వేదికగా 'వేవ్స్'

అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో కార్యక్రమం : ప్రధాని నరేంద్ర మోదీ

ముంబయి(జనంసాక్షి):అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 'వేవ్స్' కార్యక్రమానికి నాంది పలికింది.ముంబయి వేదికగా నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సు నేడు లాంఛనంగా ప్రారంభమైంది. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ భారతీయ చలన చిత్ర పరిశ్రమను ఉద్దేశించి ప్రసంగించారు. సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం నటీనటులు, కళాకారులు అందిస్తోన్న సేవలను కొనియాడారు. ఆరెంజ్ ఎకానమీకి దేశంలో నాంది పడిందని వ్యాఖ్యానించారు."భారత్‌లో ఆరు లక్షల గ్రామాలు ఉన్నాయి. ఒక్కో ఊరికీ ఒక్కో కథ ఉంది. మన గ్రామాల్లోని ప్రతి వీధీ ఒక కథ చెబుతుంది. మన దేశంలోని ప్రతి పర్వతం ఒక పాట పాడుతుంది. ప్రతి నదీ ఒక గేయం ఆలపిస్తుంది. శివుడి ఢమరుకం సృష్టిలోని తొలి శబ్దం. మన దేశం అనేక విభిన్న సమాజాల సమాహారం" అని భారతీయ

మిగతా 2లో..



## రామ్‌దేవ్‌కు హైకోర్టు మళ్లీ మొట్టికాయ

శీతలపానీయం ప్రకటనపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం

కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించడమేనని వ్యాఖ్య

న్యూఢిల్లీ,మే1(జనంసాక్షి):రూఅఫ్జాపై రామ్‌దేవ్ కొత్త వీడియో విడుదల చేయడంపై ఢిల్లీ హైకోర్టు గురువారం తీవ్రంగా స్పందించింది. అవమానకరమైన వ్యాఖ్యలతో రూఅఫ్జాపై రామ్‌దేవ్ మరో కొత్త వీడియోను రూపొందించడం కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించడమేనని ఆగ్రహం వ్యక్తం చేసింది. రామ్‌దేవ్ ప్రవర్తన ఆయన ఎవరి నియంత్రణలోనూ లేరని, తన సొంత ప్రపంచంలో

మిగతా 2లో..



## సుంకాలపై చర్చిద్దాం రండి

చైనాకు అమెరికా ప్రతిపాదన • స్పందించని డ్రాగన్

వాషింగ్టన్(జనంసాక్షి):టారిఫ్‌లపైవిస్తృత స్థాయిలో చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం చైనా అధికారులను సంప్రదించింది. ఈ విషయాన్ని బీజింగ్‌కు చెందిన ఓ మీడియా సంస్థ వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగా పంపిణీ వ్యవస్థలు దెబ్బతినకుండా ఈ చర్యలు చేపట్టినట్లు అభివర్ణించింది. ట్రంప్ సర్కారు ఇప్పటికే చైనా వస్తువులపై ఏప్రిల్‌లో 145శాతం సుంకాలు విధించింది. దీనికి ప్రతిస్పందనగా బీజింగ్ కూడా అగ్రరాజ్య వస్తువులపై 125శాతం సుంకాలను విధించింది. ఈ నేపథ్యంలో అమెరికా అధికారులు వివిధ మార్గాల్లో చైనీయులను సంప్రదించినట్లు సీసీటీవీ

మిగతా 9లో..

## ఇజ్రాయెల్‌లో భీకర కార్చిచ్చు

జెరూసలెం శివారులోని అడవుల్లో ఎగిసిపడుతున్న మంటలు

నగరాన్ని ఆవరించిన పొగ

దేశంలో అత్యవసర పరిస్థితి

2లో



## రాజస్థాన్‌లోని హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం

ఘటనలో నలుగురు మృతి

## ఐఎస్ఐ చీఫ్‌కు పాక్ కీలక బాధ్యతలు

ఈ మేరకు అధికారిక నోటిఫికేషన్ కూడా జారీ చేసినట్లు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. మాలిక్‌కు ఎన్ఎస్ఏ చీఫ్‌గా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ఆయనను గతేడాది సెప్టెంబరులో ఐఎస్ఐ చీఫ్‌గా నియమించారు. నిఘా సంస్థ అధిపతి కంటే ముందు.. పాక్ ఆర్మీ జనరల్ హెడ్ క్వార్టర్స్‌లో అడ్జుటంట్ జనరల్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. మిలిటరీ అడ్మినిస్ట్రేటివ్ వ్యవహారాలను పర్యవేక్షించారు. పాక్ సైన్యంలో మాలిక్ అడ్జుటంట్ జనరల్‌గా పనిచేస్తున్నప్పుడే మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టు.. ఆయన మద్దతుదారుల ఆందోళనలపై ఆర్మీ అణచివేత వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. గతంలో బలోచిస్థాన్, దక్షిణ వజీరిస్థాన్‌లో ఆర్మీ డివిజన్లకు నాయకత్వం వహించారు. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొని కఠినంగా ముందుకుసాగుతాడని మాలిక్‌కు పేరుంది. అలాంటి వ్యక్తికి ఇప్పుడు జాతీయ భద్రతా సలహాదారుగా పాక్ అదనపు బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యం సంతరించుకుంది.పహల్గాం దాడికి పాక్ సీమాంతర ఉగ్రవాదమే కారణమన్న భారత్.. దాయాదితో దౌత్య సంబంధాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలోనే ఇటీవల త్రివిధ దళాలతో కీలక సమావేశం నిర్వహించిన ప్రధాని మోదీ.. 'సీమాంతర ఉగ్రవాదం, దాని సూత్రధారులపై చర్యలు ఎప్పుడు, ఎలా తీసుకోవాలన్న విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని' అని స్పష్టం చేసినట్లు సమాచారం.మరోవైపు, ఉద్రిక్తతల వేళ సరిహద్దుల్లో అలజడి కొనసాగుతూనే ఉంది. వరుసగా ఏడో రోజు నియంత్రణ రేఖ వెంబడి పాక్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. ఉరి, కుప్వారా, అఖ్నూర్ సెక్టార్‌లో భారత్ ఆర్మీపై కాల్పులు జరిపింది. దీన్ని భారత సైన్యం గట్టిగా తిప్పికొట్టింది. సరిహద్దుల్లో కొనసాగుతున్న కవ్వింపులపై పాకిస్థాన్‌ను భారత్ గట్టిగా హెచ్చరించినట్లు తెలుస్తోంది. భారత మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్, పాక్ సైనిక డైరెక్టర్ జనరల్ మంగళవారం హాట్‌లైన్‌లో మాట్లాడుకున్నారు.

## మన బలగాల స్థైర్యాన్ని దెబ్బతీయొద్దు

సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్థైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా అని కోర్టు పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది."ఇది చాలా క్లిష్ట సమయం. ఉగ్రవాదంపై పోరులో ప్రతి పౌరుడు చేతులు కలపాలి. ఇలాంటి పిటిషన్లు దాఖలు చేసేటప్పుడు కాస్త బాధ్యతతో వ్యవహరించండి. అందులో సున్నితత్వాన్ని అర్థం చేసుకోండి. ఇలాంటి చర్యలతో మన బలగాల స్థైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా? మీక్కూడా దేశంపై బాధ్యత ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దు" అని ధర్మాసనం సూచించింది. "ఇలాంటి అంశాలను న్యాయ పరిధిలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించొద్దు. ఉగ్రవాద ఘటనల విచారణకు జడ్జీలు నిపుణులు కారు" అని ధర్మాసనం వెల్లడించింది. అయితే, ఇతర రాష్ట్రాల్లో కశ్మీరీ విద్యార్థుల భద్రత కోసమే తాను ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేసినట్లు పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. విద్యార్థుల కోసమే అయితే హైకోర్టులకు వెళ్లొచ్చని తెలిపింది. కోర్టు సూచనలతో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు..

## ఉద్రిక్తతలను తగ్గించుకోవాలి

మా సహకారం కొనసాగిస్తామని జైశంకర్ తో ఫోన్‌కాల్‌లో రూబియో భరోసానిచ్చారు. అదే సమయంలో ఉద్రిక్తతలు తగ్గించుకొని, దక్షిణాసియాలో శాంతిభద్రతలు నెలకొల్పేందుకు ఇరు దేశాలు కలిసి పనిచేయాలని కోరారు" అని బ్రూస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఇక, పాక్ ప్రధాని షెహబాజ్ తోను రూబియో మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడిని ఖండించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ అనాలోచిత దాడిపై దర్యాప్తునకు పాక్ అధికారులు సహకరించాలని ఆయన అన్నారు. ఉద్రిక్తతలను తగ్గించుకునేందుకు భారత్‌తో ప్రత్యక్ష చర్చలు జరపాలని పాక్‌కు సూచించారు. ఇలాంటి నీచమైన హింసకు పాల్పడే ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాల్సిందేనని రూబియో స్పష్టం చేశారు.అమెరికా విదేశాంగ మంత్రితో ఫోన్ కాల్‌పై జైశంకర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "పహల్గాం దాడికి సీమాంతర ఉగ్రవాదమే కారణం. ఇందుకు బాధ్యులైన వారందరికీ కఠిన శిక్ష తప్పదు. ఈ దాడి జరిపిన వారు, వారికి మద్దతిచ్చిన వారితో పాటు కుట్రదారులను ముందుకు తీసుకొస్తాం" అని భారత విదేశాంగ మంత్రి పునరుద్ఘాటించారు.

భారత్‌లోని పాక్ జాతీయులకు గడువు పొడిగించిన కేంద్రం

పహల్గాం ఉగ్ర దాడితో భారత్-పాక్ సంబంధాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలోనే పాక్ జాతీయులు మన దేశం వీడి వెళ్లేందుకు గడువు విధించిన సంగతి తెలిసిందే. అయితే ఆ ఉత్తర్వుల్లో తాజాగా సవరించినట్లు తెలుస్తోంది. పాక్ జాతీయులు తిరిగి వెళ్లడానికి ఇచ్చిన గడువు మంగళవారంతో ముగిసింది. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 30న వాఘా-అటారీ సరిహద్దును మూసివేస్తామని గతంలో కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఇచ్చిన ఉత్తర్వును తాజాగా సవరించినట్లు సమాచారం. ఆంక్షలు సడలడంతో తదుపరి ఆదేశాలు వెలువడేవరకు వారు ఆ సరిహద్దు నుంచి పాక్ వెళ్లేందుకు వెసులుబాటు కలిగిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో భారత్‌ను వీడి వెళ్లాలని పాక్ జాతీయులను కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో బుధవారం నాటికి మొత్తం 786 మంది వెళ్లిపోయారు. వారిలో 55 మంది దౌత్యాధికారులు, వారి డిపెండెంట్లు, సహాయక సిబ్బంది, 8 మంది పాకిస్థాన్ వీసాలున్న భారతీయులున్నారు. గత 6 రోజుల్లో వారంతా అటారీ-వాఘా సరిహద్దు మీదుగా పాకిస్థాన్‌కు వెళ్లిపోయారు. పాకిస్థాన్ నుంచి భారత్‌కు 1,465 మంది వచ్చారు. వీరిలో 25 మంది దౌత్యాధికారులు, అధికారులు, దీర్ఘకాల వీసాలు ఉన్న 151 మంది పాకిస్థాన్ జాతీయులు ఉన్నారు.

## ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు

కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు' అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో నిలిచిపోనుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాటకాలకు తెరలేపుతున్నారు.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, కుట్రలు కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. అలాగే, ముస్లింలను తీసుకెళ్లి బీసీల్లో చేర్చడం దారుణం.. కాంగ్రెస్ అన్ని తప్పుడు నిర్ణయాలు చేసింది.. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్రపతుల అభ్యర్థిత్వాలను వ్యతిరేకించింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మోడీ సర్కార్ ఎన్నో ఏళ్ల పెండింగ్ అంశం ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టుకు తమ వైఖరిని స్పష్టం చేశాక.. వర్గీకరణ అంశంపై కోర్టు కీలక తీర్పు ఇచ్చింది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మోడీని కులం పేరుతో దూషించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు.

# కులగణనపై కేంద్రం మెడలు వంచిన రాహుల్

అవసరం అని చెప్పారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం, వర్గం ఉందని ఆయన వివరించారు. ఆయన చేసిన సర్వే 8 పేజీల ప్రశ్నావళి ద్వారా రూపొందించబడింది. ఈ సర్వేలో ప్రైవసీ యాక్ట్‌ను కూడా అనుసరించామని, 95 వేల మంది ఎన్యూమరేటర్లను నియమించి, సర్వే మానిటరింగ్ కోసం సూపర్ వైజర్లు నియమించామని తెలిపారు. సర్వేలో 3 శాతం మంది పాల్గొనకపోవడం వల్ల తిరిగి వారికి అవకాశం ఇచ్చామనీ, తెలంగాణ మోడల్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి మోడీకి రేవంత్ రెడ్డి సలహా ఇస్తూ...కేబినెట్ మంత్రులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి, టర్మ్ ఆఫ్ రిఫరెన్స్‌ను రూపొందించండని ఆయన పేర్కొన్నారు. అలాగే, కుల గణనను సమాజానికి ఎక్స్-రే లాంటిదిగా భావించారు, దీనికి సంబంధించిన ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ సూచించారు. మేము 57 ప్రశ్నలు 8 పేజీల ప్రశ్నావళిలో రూపొందించాం. ప్రజల సమాచారాన్ని గోప్యంగా ఉంచాము. కేవలం ఆయా కులాల పర్సంటేజ్ మాత్రమే ఇచ్చామని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం దీనికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, కుల గణనకు ముందు వచ్చిన కేంద్రానికి అభినందనలు తెలిపారు. జనగణనతో పాటు-కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కేంద్రం నిర్ణయంపై రాజకీయాలు మాట్లాడదల్చుకోలేదని వెల్లడించారు.కుల గణనపై తెలంగాణ రాష్ట్రానికి అవగాహన ఉందన్నారు. కుల గణన కోసం దేశ వ్యాప్తంగా ఒక కమిటీ- ఏర్పాటు- చేయాలన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో కులం ఒక్కో జాబితాలో ఉందని తెలిపారు. కుల గణన కోసం మంత్రులతో ఒక కమిటీ ఏర్పడి చేయాలని.. అధికారులతో, నిపుణులతో ఒక కమిటీ వేసి అధ్యయనం చేయాలని సూచించారు. కులగణన కోసం తెలంగాణ మోడల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కేంద్రానికి తెలిపారు. మంత్రుల కమిటీ- వెంటనే నియమించాలన్నారు. మంత్రుల కమిటీకి తోడుగా నిపుణుల కమిటీని వేయాలన్నారు. ఈ రెండు కమిటీలతో దేశవ్యాప్తంగా అధ్యయనం చేయించాలని తెలిపారు. అలాగే ఈ వ్యవహారమంతా ఏడాదిలోగా పూర్తి చేయించాలన్నారు. తాము ప్రజల నుంచి, ప్రజా సంఘాల నుంచి అనేక విషయాలు, సూచనలు తీసుకొని కులగణన చేశామన్నారు. కుల గణన కోసం 95,000 ఎన్యూమరేటర్లను నియమించామని.. పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు- చెప్పారు. మంత్రుల కమిటీ-ఎప్పటికప్పుడు పర్యవేక్షించిందన్నారు. కుల గణన చేసిన తర్వాత పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని.. కుల గణనలో పాల్గొనని వాళ్ళకి మరోసారి అవకాశం ఇచ్చామన్నారు. మూడు నెలల్లోనే ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుల గణన చేశామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్రంతో కలిసి నడవడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కుల గణన విషయంలో కేంద్రానికి వచ్చే సందేహాలకు సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. 1931 తర్వాత కుల గణన చేసింది తెలంగాణ ప్రభుత్వమే అని అన్నారు. కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి అన్ని రకాలుగా మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. కుల గణన ఎప్పుడూ మొదలు పెడతారో మోదీ చెప్పాలన్నారు. ఎప్పటి లోగా కుల గణన చేస్తారని ప్రశ్నించారు. కుల గణన సీక్రెట్ డాక్యుమెంట్ కాదని.. కుల గణన విధివిధానాలు బయట పెట్టాలన్నారు. 50 శాతం పరిధి పెంచి రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి ఆమోదించామన్నారు. తెలంగాణ బలహీన వర్గాల తరపున రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. రాహుల్ సూచనల మేరకు కుల గణన నిర్వహించామని.. కుల గణన క్రెడిట్ రాహుల్ గాంధీదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తాము కులగణనపై దేశానికి మార్గదర్శకంగా నిలిచామని స్పష్టం చేశారు. దేశంలోని అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయని, కుల గణన క్రెడిట్ రాహుల్ గాంధీదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తాము కులగణనపై దేశానికి మార్గదర్శకంగా నిలిచామని స్పష్టం చేశారు. దేశంలోని అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయని, కులగణన చేయాలని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించాయని అన్నారు. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం. కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష నిర్వహించాం. అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.



## ఆర్థిక పరిస్థితి బాగోలేదు.. ఆలోచించండి

ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన ముడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు-అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటు-ంబం మాత్రం కోట్లు-వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్ల అప్పు చేసి పదవి దిగి వెళ్లిపోయారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఆ డబ్బులన్నీ ఎక్కడికి పోయాయో ఆనవాళ్లు తెలియడం లేదన్నారు. కేసీఆర్ చేసిన అప్పుల వడ్డీలు చెల్లించేందుకే రూ.1.58 లక్షల కోట్లు అప్పు చేయాల్సి వచ్చిందన్నారు. కేసీఆర్ రూ. లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మిస్తే.. అది మూడేళ్లకే కూలిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1000 గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తున్నాం. తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం.నూతన రాష్టంగా ఏర్పాటైన నాటికి మిగులు రాష్టంగా ఉన్న తెలంగాణ రూ.8.15 లక్షల కోట్ల అప్పుల్లోకి ఎందుకు పోయింది? రాష్టం అప్పులపాలయితే.. కేసీఆర్ కుటుంబానికి పత్రికలు, ఛానెళ్లు, ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? కనీసం ధర్నా చౌక్‌లో నిరసన తెలిపే హక్కు లేకుండా దాన్ని మూసివేశారు. ప్రస్తుతం పరిశ్రమల అవసరా లకు తగినట్లుగా మన కోర్సులు లేవు. వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచాలని నిర్ణయించాం. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం.ప్రభుత్వానికి ప్రతినెలా రూ.18 వేల కోట్ల ఆదాయం వస్తోంది. గత ప్రభుత్వం చేసిన అప్పులపై కిస్తీలకు రూ.6 వేల కోట్లు పోతోంది. ప్రతి నెలా ఉద్యోగుల జీతభత్యాలకే రూ.6 వేల కోట్లు పోతోంది. ప్రతి నెలా రూ.22 కోట్లు వేల కోట్లు వస్తే తప్ప.. ప్రభుత్వ కనీస అవసరాలు తీరవు. అని మండిపడ్డారు

## జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితా అనుసంధానం

ఇండియా నుంచి మరణాల సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీసుకుంటామని వెల్లడించింది. తద్వారా అత్యంత కచ్చితత్వంతో ఓటరు జాబితాను నవీకరించే వీలుంటుందని పేర్కొంది."నమోదిత మరణాలకు సంబంధించిన సమాచారాన్ని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు సకాలంలో పొందే వీలుంటుంది. చనిపోయిన వారి కుటుంబీకుల నుంచి విజ్ఞప్తి వచ్చేంతవరకు వేచి చూడకుండా.. ఆర్‌జీఐ నుంచి సమాచారం వచ్చిన వెంటనే బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధ్రువీకరించుకుంటారు" అని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎన్నికల నిబంధనలు-1960, జనన, మరణాల నమోదు చట్టం-1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది. ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్‌ను మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతోపాటు అటు పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలుంటుంది. దీంతోపాటు బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఈసీ వెల్లడించింది.



## వచ్చే మార్చినాటికి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి

టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేశామన్నారు. 2026 మార్చి 31వ తేదీ వరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ హామీ ఇచ్చారు. అయితే, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు వేగవంతానికి చర్యలు చేపట్టి 2027 మార్చి నాటికి ఉదండాపూర్ వరకు నీరు అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రాజెక్టుల కోసం భూ సేకరణకు సత్వర చర్యలకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నాం.. పాలమూరు జిల్లా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో కృష్ణా నది జలాల కేటాయింపులో పాలమూరు, నల్లగొండకు తీరని అన్యాయం జరిగింది అన్నారు. 819 టీ-ఎంసీల కృష్ణ జలాలను ఆంధ్రకు కేటాయిస్తుంటే.. కేసీఆర్ సర్కార్ చోద్యం చూసిందన్నారు. 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు వాటా దక్కింది.. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం లక్ష కోట్ల ప్రజాధనం గోదావరి పాలు చేశారు.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు మరో రెండు ఏళ్లలో పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## ముంబై వేదికగా 'వేవ్స్'

సంస్కృతిని ఆయన కొనియాడారు. 'వేవ్స్' అనేది కేవలం కొన్ని అక్షరాల సమూహం మాత్రమే కాదని.. సంస్కృతి, సృజనాత్మకత, సార్వత్రిక అనుసంధానమని పేర్కొన్నారు. సృజనాత్మకతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో త్వరలోనే 'వేవ్స్' అవార్డులను ప్రవేశపెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రతిష్ఠాత్మక స్థాయిలో వీటిని అందించనున్నట్లు తెలిపారు. "భారత్.. ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మారుతోంది. ఆరెంజ్ ఎకానమీ కి నాంది పడింది. సృజనాత్మక కేంద్రంగా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలి. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలి. 1913లో తొలి చిత్రం 'రాజా హరిశ్చంద్ర' విడుదలైంది. సినిమాల వల్ల మన దేశ ఘనత నలుదిశలకు వ్యాప్తి చెందింది. ఇటీవల 50 దేశాల గాయకులు కలిసి 'వైష్ణవ జనతో' అనే గీతాన్ని ఆలపించారు. సృజనాత్మకత ఉన్న యువతే దేశానికి అసలైన ఆస్తి. కంటెంట్ క్రియేటర్లను ప్రోత్సహిస్తాం" అని ప్రధాని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులకు భారతీయ సినిమాను పరిచయం చేసిన సత్యజిత్ రే, రాజ్ కపూర్, రాజమౌళి, ఏఆర్ రెహమాన్ వంటి ప్రముఖులను ఆయన ప్రశంసించారు. నేటి నుంచి నాలుగు రోజులపాటు జరగనున్న ఈ కార్యక్రమంలో రజనీకాంత్, చిరంజీవి, మోహన్‌లాల్, రాజమౌళి, ఆమిర్‌ఖాన్, ఏఆర్ రెహమాన్ తదితర సినీ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామ్‌దేవ్‌కు హైకోర్టు మళ్లీ మొట్టికాయ

నివసిస్తున్నారని ధృవీకరిస్తుందని జస్టిస్ అమిత్ బన్సాల్ పేర్కొన్నారు. ఆయన ఆలోచనలను తనలోనే ఉంచాలని, వాటిని వ్యక్తపరచవలసిన అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. హమ్‌దార్డ్ సంస్థకి చెందిన రూఅఫ్జాపై రామ్‌దేవ్ ఇకపై ఎటు-వంటి బహిరంగ వ్యాఖ్యలు, ప్రకటనలు లేదా వీడియోలను పోస్ట్ చేయకూడదంటూ గతంలో కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వుల దృష్ట్యా ఆయన అఫిడవిట్, వీడియో ప్రాథమికంగా కోర్టు ధిక్కారణ కిందకే వస్తాయని బన్సాల్ మండిపడ్డారు. విచారణకు హాజరుకావాల్సిందిగా రామ్‌దేవ్‌కు నోటీసులు జారీ చేశారు. ఈ నెల ప్రారంభంలో పతంజలికి చెందిన గులాబ్ షర్బత్‌ను ప్రచారం చేస్తూ.. రూఅఫ్జా నుండి వచ్చే ఆదాయాన్ని మదర్సాలు, మసీదుల నిర్మాణానికి నిధులు సమకూర్చేందుకు వినియోగిస్తున్నారని రామ్‌దేవ్ ఆరోపించారు. షర్బత్ జీహాద్ అంటూ రూఅఫ్జాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించాయి. ఈ వ్యాఖ్యలపై విచారణ చేపట్టాల్సిందిగా హమ్‌దార్డ్ కోర్టును ఆశ్రయించింది. రామ్‌దేవ్ వ్యాఖ్యలు సమర్థించలేనివని, దిగ్భ్రాం÷-రతికి గురిచేశాయని ఏప్రిల్ 22న విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు కోర్టు వ్యాఖ్యానించింది. ప్రకటనలు, సోషల్‌మీడియా పోస్టులతో సహా ఆన్‌లైన్ కంటెంట్‌ను వెంటనే తొలగిస్తామని రామ్‌దేవ్ తరపున న్యాయవాది కోర్టుకు తెలిపారు.

## ఇజ్రాయెల్‌లో భీకర కార్చిచ్చు..

**జెరూసలెం(జనంసాక్షి):** ఇజ్రాయెల్‌లో భీకర కార్చిచ్చు చెలరేగింది. జెరూసలెం శివారులోని అడవుల్లో మంటలు ఎగసిపడుతున్నాయి. ఆ నగరంలో దట్టమైన పొగ అలముకుంది.దీంతో దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడింది. 24 గంటల్లో వేలాది మంది స్థానికులను అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలించారు. దేశ చరిత్రలో అతిపెద్ద అగ్ని ప్రమాదాల్లో ఒకటిగా దీనిని అధికారులు అభివర్ణిస్తున్నారు. కార్చిచ్చు కారణంగా 13 మంది గాయపడ్డారు. అయితే ప్రాణనష్టం ఇంకా తెలియరాలేదు. ప్రస్తుతం ఈ కార్చిచ్చు దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వాతావరణం పొడిగా ఉండటం, బలమైన గాలుల వల్ల ఈ మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఈ అగ్ని కీలలు జెరూసలెం నగరానికి చేరుకోవచ్చని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు. ఇది జాతీయ అత్యవసర పరిస్థితి అని అన్నారు. జెరూసలెంను రక్షించుకోవడం ప్రస్తుత ప్రాధాన్యం అని పిలుపునిచ్చారు. టెల్ అవీవ్, జెరూసలెంను కలిపే రోడ్డుని మూసివేశారు. రహదారులు మొత్తం దట్టమైన పొగ కమ్ముకుంది. రోడ్డు మార్గంలో మంటలు చుట్టుముట్టడంతో, పలువురు తమ వాహనాలు విడిచిపెట్టి పరిగెడుతున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. సహాయక చర్యల కోసం సైన్యం కూడా రంగంలోకి దిగింది.

## టీజీపీఎస్సీ గ్రూప్ 1 పిటిషన్లపై విచారణ నేటికి వాయిదా

ఎలా పెరిగిందనే విషయంలో స్పష్టత లేదు. పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ అక్రమాలు జరిగాయి. కోఠి పరీక్ష కేంద్రంలో కేవలం మహిళలే ఉన్నారు. ప్రిలిమ్స్‌కు మాత్రం పురుషులు, మహిళలకు కేటాయించారు. ఎంపిక చేసుకున్న అభ్యర్థులకు మేలు చేసేందుకే అలా చేశారు" అని ఆమె వాదించారు.గ్రూప్ 1 నియామకాలు చేపట్టొద్దని ఇప్పటికే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయగా.. వాటిని ఎత్తివేయాలని టీజీపీఎస్సీ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. దీంతో మధ్యంతర పిటిషన్ పైనా రచనారెడ్డి వాదనలు వినిపించారు. మధ్యంతర ఉత్తర్వులు కొనసాగించాలని కోరారు. దీంతో శుక్రవారం వాదనలు విని తీర్పు రిజర్వు చేస్తామని న్యాయమూర్తి తెలిపారు.

**మార్కుల కేటాయింపుపై స్పష్టత ఇవ్వండి**

టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ పలువురు అభ్యర్థులు దాఖలుచేసిన పిటిషన్లపై గురువారం హైకోర్టు మరోసారి విచారణ చేపట్టింది. మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. పరీక్షా కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోసారి మూల్యాంకనం చేసేలా టీజీపీఎస్సీని ఆదేశించాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. టీజీపీఎస్సీ తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. కొంతమంది అభ్యర్థులు మెయిన్స్ ఫలితాలపై అపోహపడుతున్నారని కోర్టుకు తెలిపారు. నిపుణుల పర్యవేక్షణలోనే మూల్యాంకనం జరిగిందని వివరించారు. తెలుగులో జవాబులు రాసిన వాళ్లకు మార్కులు ఏవిధంగా కేటాయించారని టీజీపీఎస్సీని న్యాయస్థానం ప్రశ్నించగా... ఆయా సబ్జెక్టుల నిపుణులు మూల్యాంకనం చేసి మార్కులు కేటాయించారని తెలిపారు.ఇదే కేసులో బుధవారం కూడా విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ నామవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారని, ఇక్కడమాత్రం ఆంగ్లంలో మాట్లాడిన వారికే ఎక్కువ మర్యాద ఇస్తారని అన్నారు. "ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలి. మెయిన్స్ మూల్యాంకనంలో అనుసరించే ప్రాతిపదిక, మార్కుల కేటాయింపు విధానంపై వివరణ ఇవ్వాలి" అని టీజీపీఎస్సీని ఆదేశించారు.

## రాజస్థాన్‌లోని హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం

**జైపూర్(జనంసాక్షి):** రాజస్థాన్‌లోని ఓ హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. తన బిడ్డను కాపాడాలని ప్రయత్నించిన ఓ తల్లి..చిన్నారిని మూడో అంతస్తు నుంచి కిందకి విసిరేసింది. ఈ ఘటన అజ్మేర్‌లో చోటుచేసుకుంది. నాజ్ హోటల్‌లో ఎలక్ట్రికల్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ వ్యాపించింది. ఈ అగ్ని ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఒక మహిళ, చిన్నారి ఉన్నారు. ఈ క్రమంలోనే ఒక తల్లి తన బిడ్డను కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసింది. తన చిన్నారిని మూడో అంతస్తు నుంచి కిందకు విసిరేసింది.కింద ఉన్నవారు ఆ చిన్నారిని పట్టుకున్నారు. ఆ తర్వాత ఆమె కూడా దూకేందుకు ప్రయత్నించగా అందులోనే చిక్కుకుపోయింది. చిన్నారికి మాత్రం స్వల్ప గాయాలైనట్లు స్థానికులు వెల్లడించారు. ఈ సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# మహిళల ఆర్థిక స్థిరత్వమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**మంథని పట్టణంలో 410 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు**



**మంథని, (జనంసాక్షి) :**

మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మంత్రి శ్రీధర్ బాబు మంథని పట్టణంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. మంథని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం, ఇందిరా మహిళా శక్తి ద్వారా ఏర్పాటు చేసిన 2.5 లక్షల విలువ గల మొబైల్ క్యాంటీన్, మార్కెట్ ఏరియాలో 5 లక్షల విలువగల నైనిక నైటీస్, ఫ్యాషన్ వేర్ మ్యాచింగ్ సెంటర్ మంత్రి ప్రారంభించారు. పాత పాల కేంద్రంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు అనువైన స్థలం పరిశీలించారు. మొబైల్ క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి అధికారులతో కలిసి టిఫిన్ చేసి చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. మహిళలకు ఆదాయం మార్గాలు పెరగాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని పట్టణంలో మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం ద్వారా 10 మంది మహిళలకు ఉపాధి లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో మంథని లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని, ప్రయాణాలు చేస్తూ వాణిజ్య వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని మంత్రి తెలిపారు. మంథని పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలకు మొదటి జాబితాలో 410 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, ఇండ్ల స్థలం లేని వారికి కూడా పంపిణీ చేసేందుకు ప్రభుత్వ స్థలం గుర్తించే కార్యక్రమం కలెక్టర్, ఆర్డీఓ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. ప్రజలు ఓపికతో ఉండాలని

ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద క్యాంటీన్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి వివిధ అంశాలలో మహిళలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమైన యువతనే దేశానికి రక్ష

**సైదాపూర్ మే 1 (జనం సాక్షి)**



డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్రలో భాగంగా గురువారం రోజున సైదాపూర్ మండలం లో వెన్నంపల్లి, సోమారం, లక్ష్మన్న పల్లె, ఆరెపల్లి, ఎక్లాస్పూర్, దుద్దెనపల్లి గ్రామాలలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర కొనసాగింది . దుద్దెనపల్లిలో జరిగిన అవగాహన సభలో ఎమ్మెల్సీ వాణి దేవి పాల్గొని ప్రసంగించారు. స్వామి వివేకానంద పేర్కొన్నట్లుగా ఆరోగ్యమైనటువంటి యువతననే దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉన్నది దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్,రాజుగుర్, సుఖదేవ్ లాంటి యువతను నేటి యువత ఆదర్శంగా తీసుకుని స్వంతంగా ఎదుగుతూ దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని పేర్కొన్నారు. అలాంటి యువత మత్తుకు మద్యానికి ఇతర చెడు వ్యసనాలకు బానిసలై అర్ధాంతరంగా చనిపోవడం రాను రాను దేశంలో యువత యొక్క సంఖ్య గణనీయంగా తగ్గే ప్రమాదము ఉందని విచారం వ్యక్తం చేసినారు యువత లేని దేశం వృద్ధాప్యంతో ఉన్న ముసలి వాళ్ళ శత్రుదేశాలకు ఒక అవకాశం కల్పించిన వాళ్ళం అవుతాము చాకలి ఐలమ్మ, సమ్మక్క సారక్క వారసులమైన మహిళలమే మన పిల్లలను చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా డ్రగ్స్ లాంటి మత్తు మహమ్మారిని మన గ్రామాల్లోకి రాకుండా పోరాటం చేసి యువతను కాపాడి ఈ దేశం యొక్క సమగ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని మన మహిళ లోకాన్ని కోరుచున్నాను

ఈ కార్యక్రమంలో ఏపీఎం చెన్నబోయిన కుమారస్వామి, జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, జెఎసి కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య,ఎదులాపురం తిరుపతి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,ఎమ్మార్పీస్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ, జేఏసీ మండల మహిళ నాయకురాలు గాండ్ల పద్మ, బిసి సంఘం నాయకులు వేముల జగదీష్, పెట్టం కుమారస్వామి, తాళ్ల పెల్లి ఆశీర్వాదం, తాళ్ల పెల్లి ప్రభాకర్ ,పోలు ప్రవీణ్ బీసీ నాయకులు, సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, బిల్ల వెంకట్ రెడ్డి, కుమారస్వామి, రాజిరెడ్డి, సుమారపు రాజయ్య ,తాటి పెల్లి యుగంధర్, మట్టెల రవీందర్, ఆడేపు రాజేందర్ సిసలు సొమ్ము రజిత, పి . హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలో బీభత్సం సృష్టించిన గాలివాన...

**ముత్తారం మే 01(జనంసాక్షి)**



నేలకూలిన చెట్లు... నెలకొరిగిన వరి పంటలు...

ముత్తారం మండలంలో పలు గ్రామం లో బుధవా రం రోజున సాయంత్రం గాలివాన బీభత్సవం సృష్టించింది. దానితో మండలం లోని ముత్తారం, హరి పురం, పోతారం, మైదం బండ గ్రామాల్లో ఒక్కసారిగా భారీ ఈదురుగాలులు వీసి భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులకు బలం గా రావడంతో మండలంలోని పోతారం చెరువు కట్ట మీద ఉన్న చెట్లు నేలకూలాయి. దీంతో ఆ మార్గం గుండా రాకపోక లకు అంతయం ఏర్పడింది. అదేవిధంగా గాలి బీభత్సంతో వరి వంట పొలాలు నెలకొరిగి వడ్లు రాలాయి. కోత దశలో ఉ న్న వరి పొలాలు నెలకొరిగి వడ్లు రాలడంతో రైతన్న లబోదిబోమంటున్నాడు. గత కొద్ది రోజులుగా అకాల

వర్షాలు, భారీ ఈదురుగా లులు అటు ప్రజలకు, ఇటు రైతులకు నష్టాన్ని తెచ్చి పెడుతున్నాయి.

# మహిళా కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

**కరీంనగర్ బ్యూరో, మే 01 (జనంసాక్షి) :**



నగరంలోని ముప్పై అయిదవ డివిజన్ శ్రీనగర్ కాలనీలో మహిళా సమాఖ్య భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... స్థానిక మాజీ కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి, మహిళా సమాఖ్య సభ్యుల కోరిక మేరకు సుడా నిధులు పది లక్షలు మంజూరు చేసి గురువారం రోజు పనులు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి, నేతికుంట యాదయ్య, సరిల్ల ప్రసాద్, పిట్టల శ్రీనివాస్, డిఈ రాజేంద్ర ప్రసాద్, ఏఈ సతీష్, మహిళా సమైఖ్య సంఘం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,ఆర్పి విజయ, కాలనీ వాసులు పాల్గొన్నారు.అనారోగ్యం భారిన పడిన వారికి ఆపద్బంధు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి. వివిధ కారణాలతో అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు పడ్డవారిని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు నరేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపద్బంధుగా ఉపయోగపడు తుందని అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో గతంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధితో పాటు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులు పొందిన వారిలో జడగల సాయిప్రియా, బిజిలీ సౌజన్య, తప్పట్ల అనిత, ఖాసీమ్ బీ, శామీ సుల్తానా, ఫారహీన్,షాజియా, కర్రే అమన్, తప్పట్ల లచ్చయ్య, దొమ్మాటి రాజాయ్య, దాసరి రాజు, పెనుకుల

సాయికిరణ్, సైద్ జహీర్ అహ్మద్, కొంకటి మహేష్, నిమ్మల శ్రీనివాస్, మీస రాజేశ్వరి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అస్తపురం రమేష్, షెహన్నా, మాసూమ్ ఖాన్, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులతో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

**యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు**

**విద్యుత్ శాఖ మంథని డిఈ ప్రభాకర్**

**మంథని, (జనంసాక్షి) :**



బుధవారం రాత్రి సంభవించిన భారీ ఈదురుగాలులు, వర్షాల వలన మంథని పరిధిలో పలు చోట్ల చెట్లు విరిగి లైన్ ల మీద పడటంతో స్థంబాలు విరిగిపడి పోయి నాయని, పిన్ ఇన్సులేటర్ లు దెబ్బతిన్నాయని , లైన్లు తెగిపోయి నాయని మంథని డిఈ ప్రభాకర్ తెలిపారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రాత్రంతా విద్యుత్ పునరుద్ధరణ పనులు నిమగ్నమైన సిబ్బంది వెంటనే విద్యుత్ పున్నరుద్దరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరా అందించామన్నారు. సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి , ఇతర అధికారులు కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం సరఫరా తీరు తెన్నులను పర్యవేక్షిస్తూ, పలు సూచనలు చేశారని తెలిపారు. సరఫరా మెటీరియల్ అందు బాటులో ఉంచుకున్నామని , ఇప్పటి వరకు 27 స్థంబాలు నెలకొరి గినయని తెలియజేశారు. పుట్టపాక, గోపాల్పూర్, ఎక్లాస్పూర్, ఖమ్మంపల్లి, కేసనపల్లి, సూరయ్యపల్లి, బోయిన్ పేట్, మంథని తదితర ప్రాంతాలలో ఎక్కువగా నష్టం వాటిల్లిందని మెరుగైన సరఫరా అందించడానికి ఆహర్నిశలు నిబ్బదత్తో పనిచేస్తున్నామని వివరించారు. ప్రజల సహకారంతో క్షేత్ర స్థాయిలో ఉండి పునరుద్దరణ పనులు వేగవంతంగా అయ్యేలా శ్రమిస్తున్నామని , ఎక్కడ అంతరాయం ఏర్పడిన హుటాహుటిన సిబ్బంది చేరుకొని విద్యుత్ సరఫరా అందిస్తున్నామని స్పష్టం చేశారు.

# నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్ట్‌లను వచ్చే మార్చి నాటికి పూర్తి చేస్తాం



**గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే పదేళ్లుగా ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టు పనులు ముందుకు సాగలేదు**

**సాగునీటి ప్రాజెక్ట్ లను పరిశీలించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు**

**మహబూబ్ నగర్ మే 01 (జనంసాక్షి) :**

ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ లో ప్రధాన బాగమైన నార్లాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ పంప్ హౌస్, ప్యాకేజీ 2 ఓపెన్ కెనాల్క, హాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లిఫ్ట్ -1, వనపర్తి జిల్లా రెవల్లి మండలం ఎదుల రిజర్వాయర్, స్టేజ్ 2, కోడేరు మండలం తీగలపల్లి గ్రామంలో పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టు పంప్ హౌస్, సొరంగం, కాల్వ నిర్మాణ పనులను మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పనుల ప్రగతిని మంత్రులకు వివరించారు.ప్రాజెక్టుల సందర్శన అనంతరంమంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమావేశపు హాలులో మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్ని ంటినీ వేగవంతంగా చేయడానికి, సమస్యల పరిష్కారం, అవాంతరాలను తొలగించడానికి తాము ప్రాజెక్ట్ లను సందర్శించినట్లు చెప్పారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ లను పూర్తి చేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, పదేళ్లుగా ఈ ప్రాజెక్ట్ ల పనులు ముందుకు సాగలేదన్నారు. ఈ



నాలుగు ప్రాజెక్టులన్నింటినీ సంపూర్ణంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 2026 మార్చి 31 వరకు అన్ని విధాలుగా 100శాతం పనులను పూర్తి చేయడానికి ఆ దిశగా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ లో భాగంగా నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివేన రిజర్వాయర్లలో 50 టీఎంసీల నీటిని నింపడానికి ఆరు నెలల సమయం పెట్టుకొని, ఏం ఏం పనులు చేయాలో, అదేవిధంగా ఉద్దండాపూర్ రిజర్వాయర్ నింపడానికి 2026 మార్చి వరకు నిర్ధిష్ట గడువును నిర్దేశించుకుని ప్రణాళికబద్దంగా పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీటిని అందించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మొదటి లిఫ్టులో నిరుపయోగంగా ఉన్న రెండు మోటార్లను రెండు మూడు నెలల్లో మరమ్మతులు పూర్తి చేసి వినియోగం లోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. మంత్రుల వెంట ఎంపీ మల్లు రవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ బాదవత్ సంతోష్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రభంజనం సృష్టించిన కృష్ణవేణి విద్యా సంస్థలు..

**గోదావరిఖని, జనంసాక్షి:**



రామగుండం పారిశ్రామిక ప్రాంతం లోని కృష్ణవేణి విద్యాసంస్థలలో పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించడం జరిగినది. కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించడం జరిగినది. విద్యార్థుల మార్కులు 578/600బీ571/600బీ568/600బీ568/600 మరియు 550-600 =20 విద్యార్థులు,500-549=78, విద్యార్థులు,450-499=53 విద్యార్థులు, 400-449=19 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగినది. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో చరిత్ర తిరగ రాయడం అంటే అది కృష్ణవేణి విద్యా సంస్థకే సాధ్యం అని చెబుతూ విద్యార్థులను అభినందించడం జరిగినది ఈ కార్యక్రమంలో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించడం చాలా సంతోషకరం అని తెలియజేస్తూ, విద్యార్థుల చదువు కోసం అహర్నిశలు కష్టపడినటు వంటి కృష్ణవేణి విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి,రామకృష్ణ, సత్యనారాయణ , శైలజ, ఉపాధ్యాయ బృందం ను అభినందించారు.

# అందుబాటులో పత్తి విత్తనాలు.

**ఆదిలాబాద్ ప్రతినిధి. (జనంసాక్షి)**




జిల్లాలో రైతులకు సంబంధించిన పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో కలెక్టర్ రాజర్షి షా జిల్లా సంబంధిత శాఖా అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్షలో వానాకాలానికి సంబందించిన పత్తి విత్తనాల లభ్యత గురించి కంపెనీల వారిగా డిస్ట్రిబ్యూటర్ల వారిగా అడిగి తెలుసుకుని, వ్యవసాయ శాఖకు విత్తనాల లభ్యత గురించి క్రమం తప్పకుండా సమాచారం ఇవ్వాలని సూచించడం జరిగింది. రానున్న వానాకాలానికి పత్తి విత్తనాల లభ్యత విరివిగా ఉందని, ఎటువంటి కొరత లేకుండా ముందస్తుగా కంపెనీల నుండి విత్తన సరఫరా ప్రణాళికను సిద్ధం చేయించి రోజువారి విత్తన లభ్యతను వ్యవసాయశాఖ ద్వార ప్రజలకు సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ పోలీసు శాఖ సిబ్బంది తమతమ మండల పరిధిలో విత్తన డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి రాబోవు వానాకాలంలో విత్తన లభ్యతా నఖిలీ విత్తనాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. అదే విధంగా మండలంలోని ట్రాన్స్పోర్ట్ ఏజన్సీలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో విరివిగా తనిఖీ చేసి ఏదైనా విత్తనాలు బిల్లులు లేకుండా రవాణా చేసినచో కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యంగా, వ్యవసాయ అధికారులు ,వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల వారిగా షెడ్యూల్ తయారుచేసి రైతులకు విత్తన కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తల పైన నఖిలీ విత్తనాలను గుర్తించడంలో అవగాహణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. అదే విధంగా గత సంవత్సరం మాదిరిగా రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులను గోదాములలో పఠిష్ట నిఘా ఏర్పరచి ఎలాంటి బ్లాక్ మార్కెట్కు పత్తి విత్తనాలు తరలకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం 4,40,000 ఎకరాలలో పత్తి పండించవచ్చుని అంచనా వేయడం జరిగిందన్నారు. ఇందుకు గాను 11,00,000 విత్తన ప్యాకెట్లు వివిధ కంపెనీల హైబ్రిడ్లు అవసరం కాగా, కంపెనీలు 21,60,000 ప్యాకెట్లు అందు బాటులో ఉంచడం జరుగుతుం దన్నారు. కనుక ఈ సంవత్సరం పత్తి విత్తనాలు విరివిగా అందు బాటులో ఉంటాయి.

వ్యవసాయశాఖ ఈ విషయాన్ని జిల్లా లోని రైతులకు తెలపాలన్నారు. సమావేశం లో,అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ సలోని ఛబ్రా, RDO వినోద్ కుమార్, DSP జీవన్ రెడ్డి, DSP IB శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి శ్రీధరస్వామి, జిల్లాలోని ADAలు, తహసిల్దార్ వ్యవసాయాధికారులు పాల్గొన్నారు .

# భూతాపం పెరుగుతున్నది!



**భూతాపం పెరుగుతున్న పరిస్థితి కి కారణం మనిషి మాత్రమే. మనుషుల్లో పెరుగుతున్న కక్కుర్తి పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్షంగా పరోక్షంగా కారణం అవుతున్నది. భూమికి పుండు అవుతున్నది. మేల్కొనక పోతే పెను ప్రమాదం... జీవ జాతుల మనగుడ ప్రశ్నార్థకం...పెరుగుతున్న ఉష్ణోగ్రతల తో ఆందోళన చెందుతున్న పర్యావరణ వేత్తలు మానవునితో పాటు సకల జీవరాసులకు ఆధారం విశ్వంలోనే ఏకైక జీవ గ్రహమైనది భూగోళం. విద్యావంతుడైన నేటి మానవుడు అతి విలాసవంతమైన జీవన విధానంతో.. మితిమీరిన కోర్కెలతో ప్రకృతి వనరులను విచ్చలవిడిగా వాడుకుంటూ రేపటి తరాలకు మిగల్చకుండా చేస్తున్నాడు. పర్యావరణాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాడు. తద్వారా ప్రతి సంవత్సరం భూగోళం క్రమక్రమంగా వేడెక్కుతుంది. గ్లోబల్ వార్మింగ్ అలాగే పెరుగుతూ పోతే జీవజాతుల మనుగడ ప్రశ్నార్థకమే అంటూ..పర్యావరణ వేత్తలు ఘోషిస్తున్నారు. ప్రాణకోటి భారాన్ని మోసేది మన భోగోళం.మనల్ని అమ్మలా కాపాడే ధరిత్రి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా పర్వాలేదు కానీ కనీసం హాని కలిగించకుండా ఉంటే చాలు. పర్యావరణం, వాతావరణంతో పాటు జీవన శైలిలోనూ చోటు చేసుకింతున్న పలు మార్పుల వలన,విచక్షణ రహితంగా వనరుల వినియోగం వలన, భూగోళం భవిషత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రపంచవ్యాప్తంగా 175 పైగా దేశాలు ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు అంటే సమస్య ఎంత తీవ్రమైనదో అర్థమవుతుంది. ఈ సందర్భంగా ప్రత్యేక కథనం.**

ఈ విశ్వంలోనే ఏకైక జీవ గ్రహం భూమి . అది తనచుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టు కూడా తిరుగుతుండేది. భూమి మీద ఉండే మనుషులకు నాగరికత, టెక్నాలజీ అంటూ, ఫ్యాషన్లు, విపరీత పోకడలు, , అణుయుద్ధాలు, అంతర్యుద్ధాలు అన్నీ కలిపి అందరూ కలగలసి భూమి మీద ఉన్న ప్రకృతి సౌందర్యాన్ని, సహజవనరులను కొల్లగొట్టి, అడవుల్లో ప్రశాంతంగా జీవిస్తున్న జంతువులను కూడా అంతం చేసి, కొండలని పిండి చేసి భూమిని, అక్కడి ఓనాటి సశ్యశ్యామలాన్ని, ప్రకృతిని, నీరుని, గాలిని, నిప్పును, మట్టిని, ఆకాశంలోని వనరులని కలుషితం చేసి భూమిని అంతం చేశారు. ప్రస్తుతం మనిషి చేస్తున్న ఆకృత్యాలు ఇలాగే కొనసాగితే ఈ భోగోళం పై నివసిస్తున్న యావత ప్రాణకోటి మనగుడ ప్రశ్నార్థకమే..ప్రకృతిని విచ్చల విడిగా సర్వ నాశనం చేస్తే ప్రకృతి ప్రకోపం చెందక తప్పదు. ప్రస్తుతం ప్రపంచం అంతా క్షణ క్షణం పోరాడు తున్న కరోనా మహామ్మారి లాంటి ప్రాణాంతక వైరస్ లు ఇంకా ఎన్నో ఉత్పన్నమయ్యే రోజులు ఎంతో దూరంలో లేవు.

### మన భవిష్యత్ మనచేతిలోనే..

ఈ విశాల విశ్వంలో మానవజాతిలాంటి జీవులు కలిగి వున్న ఒకే ఒక గ్రహం భూగోళం. దీనిపై జీవుల ఆవిర్భావం దాదాపు 350 కోట్ల ఏళ్ల క్రితం జరిగింది. ధరిత్రి ఇప్పటిస్థితికి చేరడానికి దాదాపు 460 కోట్ల సంవత్సరాల కాలం పట్టింది. విశ్వంలో మనలాంటి జీవాలు గల ఇతర గ్రహం మరేదైనా ఉందా అనే దిశలో పరిశోధనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. కానీ, ఇంతవరకూ ఆధారాలు దొరకలేదు. ఇప్పటి ధరిత్రిని అస్థిరపరిచే ఎన్నో చర్యలు కొనసాగుతున్నాయి. ధరిత్రిలో ని అన్ని జీవాలను పలుమార్లు పూర్తిగా నాశనం చేయగల అణుబాంబులు అమెరికా, రష్యా వంటి పలుదేశాల దగ్గరున్నాయి. వీటిని సమకూర్చుకోడానికి మరికొన్ని దేశాలు తీవ్ర కృషి చేస్తున్నాయి.అమెరికా, దాని మిత్రదేశాలు తాము శత్రువులుగా భావించిన ఇతర దేశాలపై ఈ బాంబుల్ని ఉపయోగించడానికి వెనుకాడబోమని బెదిరిస్తున్నాయి కూడా. ప్రకృతివనరులను కొల్లగొట్టేందుకు ఏవో సాకుల తో యుద్ధాలు, ఆక్రమణలు, అక్రమాలు జరుగుతున్నాయి. పర్యావరణానికి ఇవి కలిగిస్తున్న హాని అసలు అధ్యయనానికే నోచుకోవడం లేదు. ఇది చాలదన్నట్లు మానవుడు తన అవసరాలకూ, విలాసాల కోసం, స్వార్థం కోసం వినియోగిస్తున్న ఎన్నో సాంకేతికాలు వాతావరణాన్ని తద్వారా భూతాపాన్ని/గ్లోబల వార్మింగ్ ను అస్థిరపరిచేవిగా ఉన్నాయి. ఇదే జరిగితే మరే ఇతర గ్రహానికో పోయి, మనల్ని మనం రక్షించుకునే స్థితి కూడా లేదు. ఇతర గ్రహాల్లో కనీసం మామూలు జీవాలుండగల వన్న ఆధారాలూ లభించడం లేదు. అందువల్ల, మన పృథ్విని మనకోసం, మన వారి కోసం,రేపటి తరాలకోసం, సుస్థిరంగా కొనసాగేలా కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ భూగోళం పై జీవిస్తున్న ప్రతి మానవుని పై ఉంది.

ధరిత్రి దినోత్సవం ఇలా ప్రారంభ మయింది...

ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 22న భూగోళ/ధరిత్రి సంరక్షణ దినోత్సవం గా జరుపుకుంటున్నారు. భూమి, పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించడమే దీని ముఖ్యోద్దేశం. మొదట ఐ.రా.స 1969, మార్చిలో జాన్‌మెక్కల్‌తో ప్రారంభించింది. ఆ తర్వాత అమెరికా రాజకీయవేత్త గేలార్డ్ నెల్సన్ ప్రారంభించారు. 1962లో సెనెటర్ నెల్సన్‌కి వచ్చిన ఆలోచనకు ప్రతిరూపమే ఈ ధరిత్రీ దినోత్సవం. తన చుట్టూ ఉన్న వాతావ రణం కలుషితమవడం గమనించి అందరికీ ధరిత్రి సంరక్షణ పట్ల అవగాహన కలిగించేందు కు నెల్సన్ ఒక నిర్ణయం తీసుకున్నా రు. అనుకున్నదే తడవు గా ప్రెసిడెంట్ కెన్నెడిని కలసి తన ఆలోచనను వివరించా రు, దీని ప్రకారం ప్రెసిడెంట్ కెన్నెడి అందరికీ ధరిత్రి సంర క్షణ పట్ల అవగా హన కలిగించేందుకు దేశమంతటా పర్య టించాల్సి ఉంటుంది. ఈ ఆలోచన నచ్చి కెన్నెడి పర్యటిం చేందు కు ఒప్పుకున్నారు.

కాని ప్రెసిడెంట్ కెన్నెడి పర్యటన సఫలీకృతం కాలేదు. 1969లో సెనెట ర్ నెల్సన్‌కి మరొక ఆలోచన వచ్చింది. మన వాతావరణంలో జరిగే మార్పులనూ వివరిస్తూ మనం ఎంత జాగ్రత్తగా ఉండాలో మన వంతు ఏమి చెయ్యాలో అందరికీ తెలియ చెప్పడానికి ఒక రోజంటూ ఉంటే బాగుంటుందని అనుకున్నారు. వెంటనే తన ఆలోచనకు రూపకల్పన చేస్తూ తన మిత్రులకు మరియు ఒక వార్తాపత్రిక ద్వారా ప్రజలకూ ఈ ధరిత్రీ దినోత్సవం గూర్చి వివరించారు. 1970 ఏప్రిల్ 22న మొదటి ధరిత్రీ దినోత్స వం జరిగింది. ఆరోజు ఆ దేశంలోని ప్రజలంతా ధరిత్రిని రక్షించుకునేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రమాణాలు చేసారు. ఇలా తొలుత అమెరికాలో ప్రారంభమైన ఈ ఉత్సవం ఆ తర్వాత ప్రపంచవ్యాపితమైంది. ప్రజలలో మరింత అవగాహన కలిగించేందుకు 'ఎర్త్ డే నెట్‌వర్క్' ఏర్పడింది. ధరిత్రిని రక్షించుకునేందుకు ఏం చేయాలి..? కాలుష్యకోరల్లో చిక్కుకుని అల్లాడుతున్న భూగోళాన్ని ఎలా సంరక్షించుకోవాలి...? తదితర విషయాలను ఈ నెట్‌వెర్క్ ప్రపంచం ముందుంచింది. దీంతో ప్రపంచంలో ధరిత్రి సంరక్షణ పట్ల అవగాహన మాత్రం కలిగింది. ఆ తర్వాత 1970 ఏప్రిల్ 22న అమెరికా తమ దేశంలో మొదటిసారి జరుపుకుంది. ఇక అప్పటి నుండి ఆ తేదీ ఖరారైంది.

### భూగోళం తోనే .మనం క్షేమం..

నేల తల్లి బాగుంటేనే... ఆ తల్లి బిడ్డలమైన మనం బాగుం టాం. అటువంటి తల్లి ఆరోగ్యాన్నే హరించే పనులు మనం చేస్తుంటే? ఇంకేముంది...భవిష్యత్తు అంధకారమే! ఈ హె చ్చరికనే ధరిత్రి దినోత్సవం (ఏప్రిల్ 22) మరోసారి గుర్తు చేస్తోంది. అనాలోచిత మానవ చర్యల వల్ల కలుగుతు న్న ప్రకృతి విధ్వంసాన్ని నిలువరించాలన్న బృహత్తర లక్ష్యంతో ధరిత్రి దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రకృతి నియమా లకు విరుద్ధంగా మనిషి చేస్తున్న పనుల వల్ల భూగోళం అమితంగా వేడెక్కిపోతోంది. శిలాజ ఇంధనాలను విచ్చలవి డిగా వాడడం వల్ల వాయుకాలుష్యంపెచ్చుమీరు తోంది. పట్టణాలు, నగరాల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో పర్యావరణ కాలుష్యం పెరిగిపోతోంది. వ్యవసాయంలో రసాయనాలు విచ్చలవిడిగా వాడుతూ పదికాలాల పాటు పదిలంగా చూసుకోవాల్సిన భూమిని నిస్సారంగా మార్చుతున్నాం.

రసాయనిక ఎరువులతో పెనుప్రమాదంగా మారింది.. వ్యవసాయం కోసం విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాలు భూమిని నిస్సారంగా, నిర్జీవంగా మార్చేస్తున్నాయి.. జీవం కోల్పోయిన నేలలో దిగుబడులూ నాసిగానే ఉంటాయి.. దీర్ఘకాలంలో దిగుబడులు మరీ తగ్గిపోయి ఆహార సంక్షోభాలకు దారితీసే ముప్పు పొంచి ఉందని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి ఆలివర్ డి షుట్టర్ గుర్తించారు.. పర్యావరణ అనుకూల వ్యవసాయ విధానాల వైపు మళ్లడం తప్ప మరో మార్గం లేదని నివేదించారు.. వ్యవసాయంలో రసాయనాలు వాడే విధానాలను ప్రపంచవ్యాప్తం చేయడంలో కీలకపాత్ర వహించి ంది.. అమెరికా ధరిత్రి దినోత్సవం పేరిట పర్యావరణ పరిరక్షణ ఉద్యమం కూడా అమెరికాలోనే ప్రారంభం కావడం విశేషం.. 41 ఏళ్ల క్రితం ఏప్రిల్ 22న గేలార్డ్ నెల్సన్ నేతృత్వంలో కాలుష్యకారక విధానాలకు నిరసనగా జనం ఉవ్వెత్తున ఉద్యమించారు.. అప్పటి నుంచీ సుస్థిర అభివృద్ధి కోసం ధరిత్రి దినోత్సవం జరుపుకుంటున్నాం.

ప్రపంచవ్యాప్తంగా వంద కోట్ల పర్యావరణ అనుకూల చర్యలను చేపట్టాలన్నది ధరిత్రి దినోత్సవ నెట్‌వర్క్ లక్ష్యంగా ప్రకటించింది.

- గ్లోబల్ వార్మింగ్ ఇలా తగ్గించు కోవచ్చు...
- "మన భూమిని పునరుద్ధరించండి అనే థీమ్‌తో ఎర్త్ డే... గురించి ఐ.రా.స అవగాహన కలిగిస్తుంది.
- ఈ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా ధరిత్రీ పర్యావరణ పరిరక్షణకు మన వంతు కృషి చేయాలని నిర్ణయించుకిందాం..
- రోజువారీ అలవాట్లు, కార్యక్రమాల్లో కొన్నింటిని మార్పు చేసుఉందాం..
- బయటికెళ్ళేందుకు కారును కాకుండా నడిచి వెళ్ళడం లేదా బైక్ రైడింగ్‌ను వినియోగిద్దాం..
- పలుమార్లు కారులో ప్రయాణించకుండా ఇతరులతో కలిసి పనులు పంచుకుందాం..
- మాంసాహారానికి దూరంగా ఉంటూ తద్వారా కార్బన్ ఉద్గారాల ప్రభావాన్ని తగ్గిద్దాం..
- పర్యావరణ సానుకూల ఉత్పత్తులను ఉపయోగిద్దాం..
- చెత్తను ఎప్పటికప్పుడు తొలగిద్దాం..
- పునర్వినియోగానికి ఉపయోగపడే వాటర్ బాటిల్స్, బ్యాగ్‌లనే ఉపయోగిద్దాం..
- అవసరం లేనప్పుడు విద్యుత్ బల్బులను ఉపయోగించడం. మానుదాం..
- బిల్లులను తీసుకోవడం, కట్టడం ఆన్‌లైన్‌లోనే చేయడం అలవాటు చేసుకుందాం..
- స్థానిక మార్కెట్‌లోనే షాపింగ్ చేయండి, స్థానికంగా దొరికే ఆహారాన్నే వినియోగించండి..
- సాధ్యమైనంత వరకూ రీసైక్లింగ్‌కు అవకాశం ఉండే వస్తువులనే ఉపయోగించండి..
- డిస్పోజబుల్ ప్యాకేజీలకు దూరంగా ఉండండి..

మన ఇంట్లో, చుట్టుపక్కల పరిసరాల్లో భూగోళ పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవడం ద్వారా మానవాళి పురోగమన చర్యలకు తోడ్పడండి.. ధరిత్రి పరిరక్షణకు స్ఫూర్తిని పెంచుకోండి..

### గ్రీన్‌హౌజ్ వాయువులే ప్రధాన శత్రువు

ప్రకృతి వనరులు, ఇంధనోత్పత్తి, వినియోగ నిర్ణయాల మీద పృథ్వి భవిష్యత్తు ప్రధానంగా ఆధారపడి ఉంటుంది. 2050 నాటికి ప్రపంచ జనాభా 900 కోట్లకు చేరనుందని అంచనా. వీరి అభివృద్ధి అవసరాలను తీర్చడానికి ఇప్పటికన్నా ప్రకృతి వనరులను ఎక్కువగా వినియోగించాల్సి వస్తుంది. ఇంధనాన్నీ అధికంగా ఉత్పత్తి చేయాల్సి వస్తుంది. ఇప్పటివరకూ జరిగిన అభివృద్ధితోనే గ్రీన్‌హౌస్ వాయువుల విడుదల పెరుగుతూ, భూగోళ వాతావరణం వేడెక్కుతోందిపృథ్వి సుస్థిరభవిష్యత్తు కోసం గ్రీన్‌హౌస్ వాయువుల విడుదలను పరిమితం చేస్తూ, భూగోళ వాతావరణ క్షీణతను అరికట్టేందుకు ఇంతవరకూ చేపట్టిన కార్యక్రమాలు ఆశించినమేర ఫలితాల్ని ఇవ్వలేదు. పెరుగుతున్న జనాభా అవసరాల్ని తీరుస్తూ, భూగోళ సుస్థిరతను ఎలా కాపాడుకోవాలి? అనేది నేడు మనముందున్న ప్రధాన సవాలు. దీనికోసం హరిత సాంకేతికాలను, అభివృద్ధిని సాధించాలని ఓ బృహత్ ప్రణాళికను ఐక్యరాజ్యసమితి 2011లో 'ప్రపంచ ఆర్థిక, సామాజిక సర్వే' నివేదిక రూప ముందుంచింది. సుస్థిర పర్యావరణాభివృద్ధికి దోహదపడేలా, పర్యావరణానికి ఇప్పటికే జరిగిన నష్టాన్ని పూడ్చేలా పునరుద్ధరణ కార్యక్రమాలను చేపడుతూ ఇప్పటి, భవిష్యత్తు అవసరాలను తీర్చాలని ఈ నివేదిక సూచిస్తుంది.

### మనం ఏం చేయాలి

- తరిగిపోయే వనరులకు బదులు, తరగని, పునర్వినియో గించుకోగల వనరుల ఆధారంగా జరిగే అభివృద్ధే సుస్థిరా భివృద్ధి.. ఇదే ధరిత్రికి సుస్థిర భవిష్యత్తును చేకూరుస్తుంది.
- ఆర్థికాభివృద్ధి, సామాజిక ప్రగతి, పర్యావరణ పరిరక్షణ హరితార్థికాభివృద్ధికి, సుస్థిర భవిష్యత్తుకు మూలాధారం.
- భూమి, నీరు వంటి మౌలిక వనరులను గరిష్ట సామర్థ్యంతో వినియోగించాలి.
- చౌకైన, సమర్థవంతమైన విద్యుత్. దూరదృష్టితో తరగని, పునర్వినియోగించు కోగల వనరుల వినియో గాన్ని ప్రోత్సహించేలా ధరలను నిర్ణయించాలి.
- గ్రీన్‌హౌస్ వాయువుల విడుదలను కనీసస్థాయికి తగ్గించగల సాంకేతికాల వినియోగం చేయాలి.
- అడువుల సంరక్షణ, పునర్ పెంపకం, సుస్థిర యాజమాన్య పద్ధతులు, జీవవైవిధ్య సంరక్షణ.
- సమర్థవంతమైన ప్రజారవాణా వ్యవస్థ ఏర్పాటు, వ్యక్తిగత రవాణాను నిరుత్సాహపరిచే విధానం.
- భాగస్వామ్యంగల గ్రామీణ ఇంధనం, సాగునీటి యాజమాన్యం, గ్రామీణాభివృద్ధి.

### ధరిత్రీ వారం...

భూగోళంపై మన ప్రభావాన్ని తెలియజేయడం, అవగా హన కల్పించడమే లక్ష్యంగా ధరిత్రీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. భూమితో మానవాళికి ఉన్న సంబంధాన్ని తెలియజేస్తూ పలు కార్యక్రమాలు, ప్రచా రంతో 'ధరిత్రీ ' దినోత్స వ వేడుకలు, పర్యావరణ అవగాహనా కార్యక్రమాల ద్వా రా పర్యావరణం మెరుగుదలకు కృషి చేయాలి. వ్యక్తి నుంచి అంతర్జాతీయ కార్పొరేషన్ల వరకూ అందరూ పర్యావరణ విద్య, పర్యావరణ విధానాలు, ప్రచారంపై దృష్టి సారించాలి..మనం.స్వచ్ఛమైన గాలి..నీరు పొందాలి. అనుకుంటునట్లే మన బిడ్డలు..భావితరాలు బాగుండాలి అనే మానవీయ కోణంలో ఆలోచించి..ఈ భూగోళంపై నివసిస్తున్న ప్రతి మానవుదు పర్యావరణ మిత్రలుగా మారినప్పుడే భూగోళం.. ఆరోగ్యంగా భాసిల్లుతుంది. ఈ రోజునుండైనా మనమారుదాం..తోటి వారిని మారుద్దాం.. భూగోలాన్ని పునరుద్ధరణ చేద్దాం...గ్రీన్ హౌస్ వాయువులైన కార్బన్ డయాక్సైడ్.. నితిన్ మీథేన్..నీటి ఆవిరి తో క్లోరోఫ్లోరో కార్బన్స్ హైడ్రో ఫ్లోరో కార్బన్స్,విడుదలను నియంత్రించే పర్యావరణ మిత్ర అలవాట్లను మానవులందరూ అలవర్చుకోవాలి.




ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

# సృజనాత్మక ఆర్థికవ్యవస్థలో మనస్థానమెక్కడ?

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సతతం పరిణామం చెందుతోంది. గతంలో వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు ఆర్థిక వృద్ధికి పునాదులుగా ఉండగా, తర్వాత సేవలు, సమాచార సాంకేతికత ఆధిపత్యం సాధించాయి. ఇరవై ఒకటవ శతాబ్దంలో సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ ఒక శక్తివంతమైన రంగంగా ఉద్భవిస్తోంది. మానవ మేధస్సు, కల్పనాశక్తి, ప్రతిభ నుండి ఉత్పన్నమయ్యే ఈ వ్యవస్థ ఆర్థిక విలువను సృష్టిస్తూ, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధికి దోహదపడుతోంది.

సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ – విస్తృతి:

సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ అనేది సృజనాత్మక ఆస్తులు, మేధో సంపత్తి ఆధారంగా ఆర్థిక వృద్ధిని సాధించే రంగం. ఇది ఆదాయ ఉత్పత్తి, ఉద్యోగ సృష్టి, ఎగుమతి ఆదాయాలను పెంచడమే కాక, సామాజిక సమ్మిళితత్వం, సాంస్కృతిక వైవిధ్యం, మానవ అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. సాంకేతికత, మేధో సంపత్తి హక్కులు, పర్యాటక లక్ష్యాలతో అనుసంధానమై, ఈ వ్యవస్థ జ్ఞాన ఆధారిత కార్యకలాపాల సముదాయంగా పనిచేస్తుంది.



**ఈ రంగం విభిన్న రంగాలను ఏకీకృతం చేస్తుంది:**

సాంస్కృతిక వారసత్వం: హస్తకళలు, చిత్రలేఖనం, శిల్పకళ, సంగ్రహాలయాలు, చారిత్రక స్థలాలు.

**ప్రదర్శన కళలు:** సంగీతం, నృత్యం, నాటకం, ఒపేరా.

**మీడియా, ప్రచురణలు:** పుస్తకాలు, వార్తాపత్రికలు, రేడియో, టెలివిజన్.

**చలనచిత్రాలు,వీడియో:** యానిమేషన్, డాక్యుమెంటరీలు, డిజిటల్ కంటెంట్.

**డిజైన్, ఆర్కిటెక్చర్:** ఫ్యాషన్, గ్రాఫిక్ డిజైన్, ఇంటీరియర్ డిజైన్.

**డిజిటల్ రంగం:** కంప్యూటర్ గేమ్స్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, డిజిటల్ మార్కెటింగ్.

డిజిటల్ విప్లవం, అంతర్జాలం ఈ ఉత్పత్తులు, సేవలు ప్రపంచ వ్యాప్తంగా వేగంగా చేరడానికి మార్గం సుగమం చేశాయి, సృజనాత్మకతను ఆర్థిక శక్తిగా మార్చాయి.

**ప్రపంచవ్యాప్తంగా సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ**

యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ (యుఎన్‌సీటీఏడీ) 2024 నివేదిక ప్రకారం, 2022లో సృజనాత్మక సేవల వాణిజ్యం డాలర్లు1.4 ట్రిలియన్లకు చేరింది, ఇది 2017 నుండి 29% వృద్ధిని సూచిస్తుంది. సృజనాత్మక వస్తువుల ఎగుమతులు 19% పెరిగి డాలర్లు713 బిలియన్లకు చేరాయి. మొత్తంగా, ఈ రంగం వార్షికంగా డాలర్లు2 ట్రిలియన్లకు పైగా ఆదాయాన్ని ఉత్పత్తి చేస్తూ, 50 మిలియన్ల ఉద్యోగాలకు మద్దతిస్తోంది. సాఫ్ట్‌వేర్ సేవలు (41.3%), పరిశోధన, అభివృద్ధి (30.7%), ప్రకటనలు (15.5%) ఈ రంగానికి ప్రధాన సహకారులు. కోవిడ్–19 తర్వాత డిజిటలైజేషన్ వేగవంతం కావడంతో ఈ రంగం గణనీయంగా బలపడింది, అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నాయి.

భారతదేశం అపారమైన సాంస్కృతిక వారసత్వం, వైవిధ్యమైన కళారూపాలు, నైపుణ్యం కలిగిన హస్తకళాకారులు, ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభాతో సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ప్రస్తుతం ఈ రంగం %వి%30 బిలియన్ల విలువతో దేశ జీడీపీకి 2.5% తోడ్పడుతూ, 8% శ్రామిక శక్తికి ఉపాధి కల్పిస్తోంది. ఇన్ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ రంగం ఒక్కటే 3,375 కోట్ల రూపాయల విలువైంది, రెండు లక్షలకు పైగా కంటెంట్ సృష్టికర్తలు ప్రపంచ వేదికపై భారతదేశ ఉనికిని చాటుతున్నారు. గౌహతి, కొచ్చి, ఇండోర్ వంటి నగరాలు సృజనాత్మక కేంద్రాలుగా ఎదుగుతూ వికేంద్రీకృత సృజనాత్మక విప్లవానికి ఊతమిస్తున్నాయి. ఈ రంగం పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల కళాకారులు, హస్తకళాకారులకు ఉపాధి అవకాశాలను అందిస్తోంది. ముఖ్యంగా యువత, మహిళలకు ఇది విశేషమైన అవకాశాలను కల్పిస్తూ, పర్యాటకం వంటి అనుబంధ రంగాలను ప్రోత్సహిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ సృజనాత్మక ఉత్పత్తులకు గణనీయమైన డిమాండ్ ఉంది, సరైన విధానాలతో ఎగుమతులు గణనీయంగా పెరగవచ్చు.

**సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది:**

**అసంఘటిత రంగం:** చిన్న తరహా కళాకారులు, హస్తకళాకారులు మార్కెటింగ్, ఆర్థిక మద్దతు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**విధాన లోపం:** ఏకీకృత జాతీయ విధానం లేకపోవడం ఈ రంగ అభివృద్ధికి అడ్డంకిగా ఉంది.

**పెట్టుబడి కొరత:** బ్యాంకులు సృజనాత్మక ప్రాజెక్టులకు రుణాలు ఇవ్వడానికి వెనుకాడుతున్నాయి.

**మేధో సంపత్తి ఉల్లంఘనలు:** కాపీరైట్, పేటెంట్ ఉల్లంఘనలు సృజనకారుల ఆదాయాన్ని దెబ్బతీస్తున్నాయి.

మౌలిక సదుపాయాల కొరత: సాంకేతికత, డిజిటల్ నైపుణ్యాలు దేశవ్యాప్తంగా అందుబాటులో లేవు.

**మార్కెట్ అనుసంధానం:** స్థానిక, అంతర్జాతీయ మార్కెట్‌లకు అనుసంధానంలో లోపాలు ఉన్నాయి.

**డేటా కొరత:** ఈ రంగంపై సమగ్ర గణాంకాలు లేకపోవడం విధాన రూపకల్పనకు ఆటంకం కలిగిస్తోంది.

**సవాళ్లను అధిగమించడానికి పరిష్కారాలు**

**జాతీయ విధానం:** సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను కీలక రంగంగా గుర్తించి, సమగ్ర విధానాన్ని రూపొందించాలి, వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయం పెంపొందించాలి.

**ఆర్థిక మద్దతు:** ప్రత్యేక నిధులు, సులభ రుణాలు, వెంచర్ క్యాపిటల్, ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులను ఆకర్షించాలి.

**మేధో సంపత్తి రక్షణ:** కఠిన చట్టాలు రూపొందించి, సమర్థవంతంగా అమలు చేయాలి. సృజనకారులకు హక్కులపై అవగాహన కల్పించాలి.

**మౌలిక సదుపాయాలు:** సృజనాత్మక కేంద్రాలు, ఇంక్యుబేటర్లు, డిజిటల్ ల్యాబ్‌లు, ప్రదర్శన వేదికలను ఏర్పాటు చేయాలి.

**నైపుణ్య శిక్షణ:** డిజిటల్ కంటెంట్ క్రియేషన్, గ్రాఫిక్ డిజైన్, యానిమేషన్, గేమింగ్‌లో శిక్షణ కోర్సులు అందించాలిబీ పాఠశాల స్థాయి నుండి సృజనాత్మకతను ప్రోత్సహించాలి.

**మార్కెట్ అనుసంధానం:** ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లను స్థాపించాలిబీ అంతర్జాతీయ ప్రదర్శనలలో పాల్గొనడాన్ని సులభతరం చేయాలి.

**డేటా సేకరణ:** ఈ రంగంపై సమగ్ర, కచ్చితమైన గణాంకాలను సేకరించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

**భవిష్యత్తు అవకాశాలు**

డిజిటలైజేషన్, కృత్రిమ మేధస్సు, వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ వంటి సాంకేతికతలు సృజనాత్మక ప్రక్రియలను, పంపిణీని సమూలంగా మార్చనున్నాయి. ఇవి నూతన అవకాశాలను సృష్టిస్తాయి, భారతదేశం ఈ రంగంలో ప్రపంచ నాయకత్వాన్ని సాధించగల సామర్థ్యం కలిగి ఉంది.

**'వికసిత్ భారత్'కు చోదక శక్తి**

సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ కేవలం కళలు, సంస్కృతికి పరిమితం కాదు. ఇది ఆర్థికాభివృద్ధి, లక్షలాది మందికి ఉపాధి, దేశ గౌరవాన్ని పెంచే శక్తిమంతమైన సాధనం. భారతదేశ సాంస్కృతిక శక్తి, యువత నైపుణ్యాలను సద్వినియోగం చేసుకుంటే, ఈ రంగం సామాజిక సమ్మిళితత్వం, ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహిస్తూ 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాకారం చేయగలదు.



జనక మోహన
రావు దుంగ
ఫోన్: 8247045230

# ఆర్థికాభివృద్ధిలో మోడీ ప్రభుత్వ వైఫల్యం

2014లో నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) "అచ్చే దిన్" నినాదంతో అధికారంలోకి వచ్చింది. ఆర్థిక సంస్కరణలు, ఉపాధి కల్పన, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా భారత ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేస్తామని వాగ్దానం చేసింది. అయితే, గత 11 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వ ఆర్థిక విధానాలు అనేక వైఫల్యాలను ఎదుర్కొన్నాయని విమర్శకులు ఆరోపిస్తున్నారు. ఈ సంపాదకీయం ఆర్థికాభివృద్ధిలో మోడీ ప్రభుత్వం ఎదుర్కొన్న సవాళ్లు, వైఫల్యాలను పరిశీలిస్తుంది.

**నోట్ల రద్దు (డీమోనిటైజేషన్):** 2016లో 86% నోట్లను రద్దు చేస్తూ మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థకు తీవ్ర దెబ్బతీసింది. నల్లధనం, ఉగ్రవాద నిధులను అరికట్టడం లక్ష్యంగా చెప్పిన ఈ చర్య, చిన్న, మధ్య తరగతి వ్యాపారాలను దెబ్బతీసింది. సుమారు 25 లక్షల ఉద్యోగాలు కోల్పోయినట్లు అంచనా. GDP వృద్ధి రేటు 2016–17లో 8% నుండి 6.1%కి పడిపోయింది. ఈ నిర్ణయం తీసుకునే ముందు తగిన ప్రణాళిక లేకపోవడం, అమలులో లోపాలు ఆర్థిక అస్థిరతకు దారితీశాయి.

**వస్తు సేవల పన్ను అమలు:** GSTను "సంస్కరణల సంస్కరణ"గా ప్రచారం చేసినప్పటికీ, దాని హడావిడి అమలు చిన్న, మధ్య తరగతి వ్యాపారాలకు భారమైంది. సంక్లిష్టమైన పన్ను నిర్మాణం, తరచుగా మారే నిబంధనలు వ్యాపారులను ఇబ్బందులకు గురిచేశాయి. MSME రంగం, దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక భాగం, తీవ్ర నష్టాలను చవిచూసింది. GST రాష్ట్రాల ఆదాయాన్ని కూడా పరిమితం చేసి, కేంద్రంపై ఆధారపడేలా చేసింది.

మోడీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని వాగ్దానం చేసింది. అయితే, 2017–18లో నిరుద్యోగ రేటు 6.1%కి చేరింది, ఇది 45 ఏళ్లలో అత్యధికం. కోవిడ్–19 సంక్షోభం తర్వాత, 2021 నుండి 25 మిలియన్లకు పైగా ఉద్యోగాలు కోల్పోయాయి. ప్రైవేట్ పెట్టుబడులు 16 ఏళ్ల కనిష్ఠ స్థాయికి పడిపోయాయి, ఇది ఉపాధి కల్పనను మరింత దిగజార్చింది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని మోడీ వాగ్దానం చేసినప్పటికీ, వ్యవసాయ రంగం వృద్ధి రేటు కేవలం 2.4%గా నమోదైంది, ఇది UPA పాలనలో 4.2%తో పోలిస్తే చాలా తక్కువ. MSP (కనీస మద్దతు ధర) స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయడంలో విఫలమైంది. రైతు ఆత్మహత్యలు పెరిగాయి, దేశవ్యాప్తంగా నిరసనలు ఊపందుకున్నాయి.

ఆర్థిక అసమానతలు:మోడీ పాలనలో ఆర్థిక అసమానతలు గణనీయంగా పెరిగాయి. 2014–2022 మధ్య GDP వ్యక్తిగత ఆదాయం 40% పెరిగినప్పటికీ, ఈ వృద్ధి అసమానంగా ఉంది. 75 మిలియన్ల మంది భారతీయులు కోవిడ్ సంక్షోభం తర్వాత మళ్లీ పేదరికంలోకి జారిపోయారు. ధనిక వర్గాలు మరింత సంపన్నమైనప్పటికీ, మధ్యతరగతి, పేద వర్గాలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

ఎగుమతుల స్తబ్ధత:"మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమం ద్వారా తయారీ రంగాన్ని 25% GDPకి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, ఇది 15% వద్ద స్తబ్ధంగా ఉంది. గత దశాబ్దంలో ఎగుమతులు $300 బిలియన్ల వద్ద నిలిచిపోయాయి. బంగ్లాదేశ్ వంటి చిన్న దేశాలు ఎగుమతులలో భారత్‌ను మించిపోయాయి. మోడీ ప్రభుత్వం కొన్ని రంగాల్లో విజయాలు సాధించింది. GST, దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థను ఏకీకృతం చేసింది, పన్ను ఆదాయం 12% పెరిగింది. ఆధార్, UPI వంటి డిజిటల్ చెల్లింపు వ్యవస్థలు ఆర్థిక సేవలను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చాయి. జన్ ధన్ యోజన ద్వారా మిలియన్ల మంది బ్యాంకింగ్ వ్యవస్థలో చేరారు. అయితే, ఈ విజయాలు ఆర్థిక సంక్షోభం, ఉపాధి లేకపోవడం వంటి సమస్యలను పరిష్కరించడంలో తగినంత ప్రభావం చూపలేదు.

మోడీ ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలలో ఆతురుతనం, అసంపూర్ణ ప్రణాళికలతో వైఫల్యాలను ఎదుర్కొంది. భవిష్యత్తులో ఆర్థికాభివృద్ధిని సాధించాలంటే కింది చర్యలు అవసరం:

**ఉపాధి కల్పనకు ప్రాధాన్యత:** తయారీ, సేవా రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించడం.

**వ్యవసాయ సంస్కరణలు:** MSP, రైతు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం.

**డేటా పారదర్శకత:** ఉపాధి, పేదరిక డేటాను క్రమం తప్పకుండా ప్రచురించడం.

MSME రంగ బలోపేతం: చిన్న వ్యాపారాలకు సులభ రుణాలు, పన్ను సడలింపులు అందించడం.

మోడీ ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలలో కొన్ని సానుకూల చర్యలు తీసుకున్నప్పటికీ, నోట్ల రద్దు, GST అమలు లోపాలు, ఉపాధి సంక్షోభం, వ్యవసాయ రంగ నిర్లక్ష్యం వంటి వైఫల్యాలు ఆర్థికాభివృద్ధిని దెబ్బతీశాయి. సమగ్ర ప్రణాళిక, పారదర్శకత, ప్రజా సంక్షేమంపై దృష్టి సారించడం ద్వారా మాత్రమే భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయగలం. "అచ్చే దిన్" వాగ్దానం నెరవేరాలంటే, ప్రభుత్వం తన లోపాలను సరిదిద్దుకుని, సమతుల ఆర్థిక వృద్ధికి కృషి చేయాలి.

# నీటి ఎద్దడి నివారణకు నిధుల మంజూరు

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు
- రాజీవ్ యువ వికాస్ ఉపాధి హామీ పనులపై సమీక్ష
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, మే 1 (జనం సాక్షి) :** గ్రామాల్లో నీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం త్రాగు నీరు, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ పనులు, రాజీవ్ యువ వికాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, పింఛన్లు తదితర సమస్యలపై ఎంపీడీఓ, ఎంపీఓ, ఎపిఓ లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్తగా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా స్థానిక వనరులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నీటి సరఫరాకు సంబంధించి బోర్లు, పైపు లైన్ల మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన పేద కుంటుబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ద్వారా వచ్చిన జాబితాలను ప్రభుత్వ మార్గదర్శకాలకు అణుగుణంగా జాబితాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో లక్ష్యాలకు అనుగుణంగా రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏవైనా బ్యాంకర్ల సమస్య తలెత్తినట్లయితే అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), డీఆర్డిఓ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారం చేసుకోవాలని ఎంపిడీఓలకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరమ్మత్తుల పనులను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆరోగ్య ఉప కేంద్రాల్లో నీటి సరఫరా, విద్యుత్ పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భూగర్భ జలాల పెంపొందించేందుకు ఉపాధి హామీ పథకం కింద చెక్ డ్యాములు, ఫామ్ పాండ్స్ , ఇంకుడు గుంతల నిర్మాణాలకు కార్యాచరణతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా శక్తి పెట్రోల్ బంకుల ఏర్పాటుకు స్థలాలను నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామపంచాయతీలు, అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలల్లో మరమ్మతు పనులు చేపట్టాలని అదేవిధంగా త్రాగునీరు, టాయిలెట్ల సదుపాయానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, డీఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, హౌసింగ్ ఇఇ కృష్ణయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇడి బాబు మోజెస్, డిబిసిడబ్ల్యూఓ ఉపేందర్, డిఎండబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, ఇంచార్జీ డిఎస్సీడీఓ సత్తార్, డిఎంహెచ్ఓ వెంకటరవణ, పంచాయతీ రాజ్ ఇఇలు ఉమేష్ , సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా కులగణనకు కేంద్రం ఆమోదం తెలపడం హర్షణీయం

- ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదములు
- తలకొండపల్లి బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్



**తలకొండపల్లి, మే 1 (జనంసాక్షి) :** దేశవ్యాప్తంగా కులగణనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం, జనాభా లెక్కల తో పాటే బీసీ కులగణన చేపట్టాలని నిర్ణయించడం హర్షనీయమని తలకొండపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్ అన్నారు. గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..దేశ ప్రజలు ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న కుల గణన, జనాభా లెక్కలు చేయడానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోడీ.కి బీసీల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నిర్ణయం ఎవరు వ్యతిరేకిచ్చిన అణగారిన వర్గాలకు అన్యాయం చేసిన వారవుతారని, స్వాతంత్రం వచ్చి 70 ఏళ్ళు అయినా కనీస గుర్తింపు లేని జాతులు ఏవైనా ఉన్నాయి అంటే అది కేవలం బీసీలు మాత్రమేనని గుజ్జరి రాఘవేందర్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టే జన గణనలో కులగనన చేపడతామని క్యాబినెట్ భేటీలో ఆమోదం తెలపడం, కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ సంచల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. కులాల జనాభా లెక్కించి జనాభా ప్రాతిపదికన సంక్షేమ పథకాలు అందించాలని విపక్ష పార్టీలు కొంతకాలంగా కోరుతున్నాయని, వాటిని పరిగణలోకి తీసుకొని కేంద్రం తొందర్లోనే కులగరణ చేపట్టాలని కోరారు. ఈ నిర్ణయం వెనుక కూడా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య కృషి మరువలేనిదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం యాదవ్, ఏరువ రాజలింగం, సోషల్ మీడియా ఇంచార్జ్ కుమార్ యాదవ్, స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ అంజయ్య సేవలు ఎనలేనివి

- ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు, మే 1 (జనంసాక్షి) :** నియోజకవర్గంలోని యాలాల్ తహసీల్దార్‌గా సుదీర్ఘకాలం సేవలందించిన అంజయ్య పదవీవిరమణ సందర్భంగా స్థానికంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బుయ్యని శ్రీనివాస్ రెడ్డి హాజరై, అంజయ్యపై ప్రశంసల వర్షం కురిపించారు. పదవిలో న్యాయంగా, నిజాయతీగా, కట్టుబాటుగా పనిచేసిన ఆయన సేవలు ఎనలేని వారని తెలిపారు. అంజయ్య విధి నిష్ఠ యువతకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు భారీగా హాజరయ్యారు. అంజయ్య కు శాలువా కప్పి, పుష్పమాలలతో ఘనంగా సన్మానించారు. ఆయనతో కలిసి పనిచేసిన సహోద్యోగులు మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. కార్యక్రమం ముగింపులో ప్రతి ఒక్కరూ ఆయన సేవలను స్మరించుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి

- రాచకొండ సిపి సుధీర్ బాబు



**మల్కాజిగిరి, మే 1 (జనంసాక్షి) :** రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో మల్కాజిగిరి జోన్ లోని నేరేడ్ మెట్ సీపీ కార్యాలయంలో మెగా హెల్త్ క్యాంప్ ను విజయవంతంగా నిర్వహించారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా వైద్య సేవలను అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల దృష్టి సారించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ ఆరోగ్య శిబిరంలో మామోగ్రఫీ, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు నోటి క్యాన్సర్ స్క్రీనింగ్తో పాటు ఎక్స్రే మరియు అల్ట్రాసౌండ్ స్కానింగ్ తో సహా వివిధ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు అందించారు. దీనికి అదనంగా, సోలిస్ ఐ కేర్ హాస్పిటల్స్ డిజిటల్ ఉచిత కంటి పరీక్ష అందించగా, సౌజన్య దంత సంరక్షణ ఆసుపత్రులు దంత సంరక్షణకు అవసరమైన పరికరాలు మరియు మౌలిక సదుపాయాలను అందించాయి. డాక్టర్ కె.కల్పన రఘునాథ్ క్యాన్సర్‌ని ముందుగానే గుర్తించడం, దాని నివారణ చికిత్సా, జీవనశైలి మార్పులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీలు పద్మజ, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, ఉమెన్ సేఫ్టీ డిసిపి ఉషా విశ్వనాథ్, డిసిపి అడ్మిన్ ఇందిర, డిసిపి సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, ఉమెన్ ఫోరం జాయింట్ సెక్రటరీ రాధిక నాథ్, ఆర్కేఎస్సీ చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికులకు పాదరక్షలు అందజేసిన అఫ్జల్‌ఖాన్



**శామీర్‌పేట్, మే 1 (జనం సాక్షి) :** గురువారం సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్, నాయకులు వంగ వెంకట్ రెడ్డి, పి నర్సింహా రెడ్డి , మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్ లు మేడే వేడుకల సందర్భంగా తూంకుంట మున్సిపాలిటీ శామీర్ పేట్ పాలక వర్గం పారిశుద్ధ్య కార్మికులకు పాద రక్షలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు.. మేడే వేడుకల సందర్భంగా సమస్త కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ కార్మికుల సేవ అమోఘమైనది అభివర్ణించారు. నేడు ఎంతో మంది సుఖంగా, ఆరోగ్యంతో ఉన్నారంటే దానికి కారణం పారిశుద్ధ్య కార్మికులె అని, వారి మంచి గురించి ఆలోచించడం మన కనీస ధర్మమని అఫ్జల్ ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అఫ్జల్ ఖాన్ తో పాటు నాయకులు వంగ వెంకట్ రెడ్డి, పి నర్సింహా రెడ్డి, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్ మరియు పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయండి



**హయత్‌నగర్, మే 1 (జనం సాక్షి) :** వనస్థలిపురం శాఖా గ్రంథాలయం భవన నిర్మాణ శంకుస్థాపన చేశారు. దీనికి కృషి చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, పార్లమెంటు సభ్యులు రాజేందర్, శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, వివిధ సంఘాల, సమూహాల నాయకులకు తెలంగాణ అధ్యయన వేదిక సమన్వయకర్త కట్ట భగవంత రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు చైర్మన్ రియాజ్, జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర జిల్లా శాఖ గ్రంథాలయ కార్యదర్శుల కృషి విశేషమైనదని వారు పేర్కొన్నారు. సుదీర్ఘ పోరాట ఫలితంగా గ్రంథాలయ నిర్మాణ స్వప్నం సఫలీకృతం కావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. విశ్వ వీక్షణ గవాక్షాలుగా ఉండే గ్రంథాలయాలు సమాజ పురోగతికి, మానవీయ విలువల పరిమళాలు వెదజల్లడానికి సాధనాలుగా ఉంటాయని వారు అన్నారు. భవన నిర్మాణాన్ని నిర్ణీత గడువులో పూర్తిచేసి ఆధునిక హంగులతో పాఠకులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అధ్యయన వేదిక సభ్యులు బాలచందర్, అనసూయ, జగన్మోహన్ రావు, ప్రేమలత, కేశవరావు, గోవర్ధన్, యుగంధర్ రెడ్డి బీజేయం రెడ్డి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తా..



**మల్కాజిగిరి, మే 1 (జనంసాక్షి) :** కార్మికుల హక్కుల కోసం తమవంతు పోరాటం చేస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి, కార్మికులు, నాయకులతో కలిసి బిఆర్ టియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, ఆశ, అంగన్వాడి, ఆర్పి లు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారని కాంట్రాక్టు కార్మికులకు వేతనాల్లో జిఎస్టి పేరుతో జీతాలు తగ్గిస్తున్నారని మండిపడ్డారు. వాటర్ వర్కులలో పని చేసే ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి వేతనాల్లో వ్యత్యాసం చూపిస్తున్నారని, కార్మికుల హక్కుల సాధనకై పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ పార్లమెంటు ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ చైర్మన్ గజ్జల నగేష్, బిఆర్ టియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభు ప్రభాకర్, రవి చారి, సురేష్ ,సంతోష్, సిరాజుద్దీన్, కార్మిక సంఘాల సభ్యులు బిఆర్ఎస్ నాయకులు అమినుద్దీన్ , డోలి రమేష్ శివకుమార్, భాగ్యనందు సుమన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, మే 1 (జనం సాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్, మైసమ్మ నగర్, తదితర ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంజయ్య నగర్ లోని రోడ్ నెంబర్ 8 ,9 ,10 లలో సిసి రోడ్డు పనులను ప్రారంభించాలని కార్పొరేటర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటారన్నారు. తాను కార్పొరేటర్ గా ఎన్నికైన నాటి నుండి డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య నగర్ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి ఒక వరం



**జవహర్‌నగర్, మే 1 (జనంసాక్షి) :** పేద ప్రజలకు వైద్య సేవలందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరంలా మారిందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వైద్య అవసరాలు తీరడానికి ఈ నిధి ఎంతో ఉపయోగ కరంగా నిలుస్తోందని ఆయన అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని జంగిలి రవి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 60,000/- చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు యాదవ్, నాయకం భాస్కర్, కె. యాదగిరి, బుజ్జి, వినీత్, అజిత్ తదితరులు పాల్గొన్నారు. పేదల కష్టాలు తెలిసి వారికి ప్రభుత్వ సహాయం అందించడానికి కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని వారు తెలిపారు. మరిన్ని పేద ప్రజలకు ఈ నిధి ద్వారా మేలు కలగాలన్నది తమ ఆకాంక్ష అని శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు.

# పండించిన ప్రతి గింజను కొంటాం

- రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట్, మే 1 (జనం సాక్షి) :** రైతులు కష్టపడి పండించిన ప్రతి గింజలు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యానికి గిట్టుబాటు ధరను అందించాలనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు .రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. సన్న రకం బియ్యానికి 2320 మద్దతు ధరను ఇవ్వడంతో పాటు ఐదు వందల రూపాయల బోనస్ అందజేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా నాణ్యమైన సన్నబియ్యాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు సరైన సౌకర్యాలను కల్పించాలని సహకార సంఘం సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గంద్ర జగదీశ్వర్ గౌడ్ , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ అంజనేయులు, నాయకులు లంకాల సురేష్ రెడ్డి, పట్లూరి మహేశ్వర్ , వై. గిరి యాదవ్, తైద పర్వతాలు, కోడూరు రాములు, రావుల పెంటయ్య, రమేష్, బండెల రాజేందర్ రెడ్డి, తుమ్మల గోపాల్, ఇబ్రహీం , భాస్కర్, కొట్టం నరేందర్ రెడ్డి , రంగు శంకర్, కడ్తాల శ్రీధర్ , కొత్తపేట ఉస్మాన్ , మల్లేష్ యాదవ్ , నరసింహారెడ్డి, కృష్ణ యాదవ్, సురేష్, అల్లే గణేష్ , అంజయ్య గౌడ్ , బాలరాజ్, జంగయ్య, సాయిలు, కృష్ణ, రాజు, సహకార సంఘం సీఈవో అనిల్ , సిబ్బంది శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- కుల గణన దేశానికే ఆదర్శం
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ వీరేష్



**కేశంపేట్, మే 1 (జనం సాక్షి) :** రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ అన్నారు. జనాభా లెక్కల సేకరణతో పాటు దేశవ్యాప్తంగా కుల గణన సర్వేను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేష్ మాట్లాడుతూ... భారత్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులగణన సర్వేను చేపడతామని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా కులగణన సర్వేను చేపట్టడం జరిగిందని తెలిపారు. తెలంగాణ కులగణన సర్వే దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. కుల గణన సర్వే కు కేంద్రం ఆమోదం తెలపడం కాంగ్రెస్ పార్టీ విజయమే అని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, పట్లూరి మహేశ్వర్, లంకాల సురేష్ రెడ్డి, రావుల పెంటయ్య, తైద పర్వతాలు, కోడూరు రాములు, రమేష్, బండెల రాజేందర్ రెడ్డి, అనసూయమ్మ, కృష్ణయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, నరసింహారెడ్డి, రంగు శంకర్, కడ్తాల శ్రీధర్, కొత్తపేట ఉస్మాన్ , గ్యార సురేష్ , బాలరాజ్, రాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన రాచాల యుగేందర్ గౌడ్



**రేవల్లి, మే 1 (జనంసాక్షి) :** దాదాపుగా 15, 20 రోజుల నుంచి వడ్ల కొనుగోలు చేసి లారీలో ఎత్తుకపోక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు. రాజకీయ నాయకులు ఎన్నికల ముందు రైతే రాజనీ అంటారు కానీ ఈ రాజ్యంలో రైతుల గోస ఎవరికి ఈ పట్టడం లేదని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పుడు ప్రభుత్వం ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని నాయకులు చెబుతుంటారు. కానీ రైతులు ఇంత ఎర్రటి ఎండలో కష్టపడి ధాన్యాన్ని కేంద్రాలకు తెచ్చి పెడితే ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం వలన వడ్లు తేమశాతం తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలలో కనీస వసతులు లేవని అన్నారు. మండల అధికారులు రైతుల కష్టాలు పట్టడం లేదన్నారు రైతులు పంట పండించడానికి ఎన్ని కష్టాలు పడుతున్నారో అమ్ముకోవడానికి కూడా అన్ని కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయంలో వడ్లు కొనుగోలు చేయకపోవడం జిల్లా సివిల్ సప్లై అధికారి నిర్లక్ష్యమే కారణమని అన్నారు. గతంలో సన్న రకం వడ్లను ఇతర జిల్లాల మిల్లర్లకు సరఫరా చేశారని అన్నారు ఒక లక్ష యాభై వేల టన్నుల వడ్లు వస్తే కేవలం 30 వేల టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని అన్నారు. జిల్లా అధికారి మన జిల్లా రైతులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. జిల్లాలో బాయిల్డ్ రైస్ మిల్లులు ఉన్న దొడ్డు రకం వడ్లు కేటాయించడం లేదని అన్నారు మిల్లర్లకు, అధికారులకు మధ్యన రైతులు నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని రైతులకు తగు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అధికారులు ఇలాగే రైతులపై నిర్లక్ష్యం వహిస్తే సోమవారం నుండి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు పాండు రంగా యాదవ్ ఆధ్వర్యంలో ధర్నాలు నిరసనలు చేపట్టి కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు పాండురంగ యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోటూరి రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు రేనట్ల మల్లేష్, ఆర్.టి.ఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, పెద్దమందడి మండల అధ్యక్షులు రమేష్ సాగర్, స్థానిక రైతులు రాములు, సత్యం గౌడ్, గురువయ్య, లక్ష్మీ, రాములమ్మ, పాల్గొన్నారు.

# కులగణన చారిత్రాత్మక నిర్ణయం

- ఎమ్మెల్సీ అంజి రెడ్డి



**సదాశివపేట, మే 1 (జనం సాక్షి) :** ప్రధాని మోదీ నాయకత్వంలో రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ లో కులగణన చేపట్టాలని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకాని బీజేపీ అంజి రెడ్డి పేర్కొన్నారు.గురువారం సదాశివపేట మండలం నిజాంపురం గ్రామంలో మండల అధ్యక్షుడు కర్ణం ఆదిత్య ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజి రెడ్డి పాల్గొని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, స్థానిక నాయకులతో కలిసి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతుందని అన్నారు. ఈ కుల గణన సామాజిక న్యాయం దిశగా ముందడుగు అని, వెనుకబడిన వర్గాలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, మండల అధ్యక్షుడు కర్ణం ఆదిత్య, సీనియర్ నాయకులు సారా కృష్ణ, అంబదాస్,నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బంగారం పట్టివేత

- 3.5 కిలోల బంగారం స్వాధీనం
- ప్రయాణికునితోపాటు సిబ్బందికి జ్యుడిషనల్ కస్టడీ



**శంషాబాద్, మే 1 (జనంసాక్షి) :** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారుల తనిఖీలు నిర్వహించారు. దుబాయ్ నుండి మస్కట్ మీదగా శంషాబాద్ వచ్చిన ప్రయాణికుని వద్ద నుండి 3.5 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు ఎయిర్పోర్ట్ సిబ్బందితో కలిసి బంగారాన్ని అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్టు డైరెక్టర్ రెవెన్యూ ఇంటలిజెన్స్ అధికారులు తెలిపారు. దుబాయ్ నుండి మస్కట్ మీదగా శంషాబాద్ వచ్చిన భారత ప్రయాణికుని ఇంటర్నేషనల్ ప్యాసింజర్ గేటు ఏరో బ్రిడ్జ్ దగ్గర అడ్డుకున్నారు. గ్రౌండ్స్ హ్యాండ్లింగ్ సిబ్బందితో కలిసి బంగారాన్ని అక్రమ రవాణా చేస్తున్నట్టు గుర్తించిన అధికారులు. 30 బంగారు కడ్డీలు ఒక్కొక్కటి పది తులాలు ఉంటుంది. 3500 గ్రాముల బంగారాన్ని ఇంటెలిజెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు 3,45,79300. ఉంటుందని అంచనా, కస్టమ్స్ చట్టం1962 నిబంధనల ప్రకారం ప్రయాణికుని తో పాటు ఇద్దరు సిబ్బందిని జ్యుడిషనల్ కస్టడికిపంపినట్లు అధికారులు తెలిపారు.

# నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, మే 1 (జనం సాక్షి) :** ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.గురువారం పట్టణ శివారులో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నర్సింగ్ కళాశాల,హాస్టల్ భవనాలను పరిశీలించారు. జిం 1 భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి,నీటి సరఫరా,తరగతి గదులు,ల్యాబ్‌లు, హాస్టల్ గదులు, ఇతర విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను స్వయంగా పరిశీలించి, అసంపూర్తిగా ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కళాశాల వసతులకు అనుగుణంగా,జి ప్లస్ వన్ నిర్మాణం పూర్తి చేయాలని, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. గ్రౌండ్ ఫ్లోర్,మొదటి అంతస్తులో,ఫ్లోరింగ్, ప్లాస్టరింగ్, పెయింటింగ్ విద్యుత్,తదితర సదుపాయాలు సంబంధించిన పనులను తక్షణమే పూర్తి చేసి, అవసరమైన సౌకర్యాలను విద్యార్థుల అందుబాటులోకి త్వరితగతిన తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ప్రాజెక్ట్ మ్యాప్ ద్వారా ప్రాజెక్ట్ వివరాలను కలెక్టర్ పరిశీలించారు. పనులు అన్ని నిర్దేశిత ప్రమాణాల ప్రకారం, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతమ్మ, టి. జి ఎం ఎస్ ఐడిసిడిఈ శ్రీనివాసులు,ఎ.ఈ రహీముద్దీన్, కళాశాల సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి ఆశాజ్యోతి

- జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్



**జవహర్‌నగర్, మే 1 (జనంసాక్షి) :** పేద ప్రజలకు వైద్య సేవలందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరంలా మారిందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వైద్య అవసరాలు తీరడానికి ఈ నిధి ఎంతో ఉపయోగ కరంగా నిలుస్తోందని ఆయన అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని జంగిలి రవి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 60,000/- చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు యాదవ్, నాయకం భాస్కర్, కె. యాదగిరి, బుజ్జి, వినీత్, అజిత్ తదితరులు పాల్గొన్నారు. పేదల కష్టాలు తెలిసి వారికి ప్రభుత్వ సహాయం అందించడానికి కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని వారు తెలిపారు.మరిన్ని పేద ప్రజలకు ఈ నిధి ద్వారా మేలు కలగాలన్నది తమ ఆకాంక్ష అని శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి కొత్త చట్టం



**దోమ, ఏప్రిల్ 29 (జనం సాక్షి) :** దోమ మండల కేంద్రంలోని మంగళవారం రైతు వేదికలో జరిగిన భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా భూ సమస్యలను పరిష్కరించేందుకు కొత్త చట్టం ఎంతో దోహదపడుతుందని మాట్లాడారు. కొత్త చట్టం ద్వారా రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, ఆర్ఓఆర్ మార్పులు, చేర్పులు, సాదాబైనామా లాంటి సేవలు సులభతరంగా అవుతాయన్నారు.3 నెలల్లో రెవెన్యూ యంత్రాంగం ప్రతీ సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తుందన్నారు. కొత్త చట్టాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పురుషోత్తం, ఎంపిపీఓ గ్యామా, డిప్యూటీ తహశీల్దార్ నర్సిములు, ఆర్ఐలు రామచంద్రరావు,సూదర్శన్, మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు, ఎంఈఓ వెంకట్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి, పిఏసీఎస్ డైరెక్టర్లు జాకటి వెంకటయ్య, పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, శాంతుకుమార్, బద్రి, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ బంగ్ల యాదయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అనుసుజ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి,అంతిరెడ్డి, మొగులయ్య గౌడ్, చెన్నయ్య, బొంపల్లి తాండ వెంకట్, శివకుమార్ రెడ్డి, సంజీవ్ కుమార్, బందెయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష ఏదైనా శ్రీచైతన్య విజయం



**మొయినాబాద్, మే 1 (జనం సాక్షి) :** నిన్నటి పదవ తరగతి ఫలితాల్లో మొయినాబాద్ శ్రీ చైతన్య విద్యార్థులు తనదైన శైలిలో ప్రతిభను చాటారు కె.మీనాక్షి 600 కి గాను 581 తో అత్యధిక మార్కులతో మొయినాబాద్ పట్టణంలోనే అగ్రస్థానంలో నిలిచారు. ఏం.చరణ్ తేజ 579, డి. రాఘవి 576, ఇపిసిత 571, రిత్విక్ రెడ్డి-572, కిషోర్ రెడ్డి 569, నేత్ర-560, స్నేహ-555, సలోమి -551, సహస్ర-546, వర్ధిని -549, ఉదయ వర్షిత్ 538,-అశ్విత్-544, జైస్విని-540, శవ్య దర్శిని-538, నిహారిక -537, హాసిని-536,సృజన,536,సిందూర-533, హర్షిత-526, సమూలే యశ్వంత్-523, సాహిల్-527, ఐరఫ్ బేగం-518, వైశాలి-518, పద్మజావాణి -517, రుచిత -510, భవాని-510, సాయిసుమేధ్ -510, జస్వంత్ -504,చరిత-503, అవినాష్ -503, మానస్ -501, ఇలా 32 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులతో ఉత్తీర్ణత సాధించారని వెంకట్ తెలిపారు. ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులను యాజమాన్యం అభినందించారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులని మరియు వారి తల్లిదండ్రులని ఏజీఎం వెంకట్ సత్కరించారు.

# హయత్‌నగర్ ఆర్టీసీ బస్ డిపో ముందు మేడే ఉత్సవాలు



**హయత్ నగర్, మే 1 (జనం సాక్షి) :** హయత్ నగర్ ఆర్టీసీ బస్ డిపో ముందు ఎస్ డబ్ల్యూ ఎఫ్ (సిఐటియు) కార్యాలయాన్ని పిఎన్ మూర్తి ప్రారంభించగా, యూనియన్ జండా ను డిపో కార్యదర్శిలు జైనరసింహ, బి.అచ్చాల్‌లు ఆవిష్కరించారు. కార్యాలయం లో జరిగిన మేడే సభకు పిఎస్ నారాయణ అధ్యక్షత వహించగా, సిఐటియు రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎం రవీందర్ రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యాలయము మన ఆర్టీసీ కార్మిక వర్గానికి, ఇతర కార్మిక వర్గానికి వెన్నుదన్నుగా ఉండి వారి హక్కుల కొరకు, వారి సమస్యలపై నిరంతరం పోరాడే కేంద్రంగా పనిచేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్థసారథి, రాములు, బిజీ ఏం రెడ్డి, జె నరసింహ, ఎన్ఆర్ స్వామి, బి జె ఎం రెడ్డి, నాయిని శ్రీనివాస్, సిహెచ్ కృష్ణయ్య, కృష్ణారెడ్డి, నరహరి, గంగుల శ్రీనివాస్ రెడ్డి, మూర్తి, పి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

# చికాగో అమరవీరుల స్ఫూర్తితో పోరాటం సాగించాలి



**గద్వాల్ రూరల్, మే 1 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో 139వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కొత్త బస్టాండ్ ముందు,లారీహమాలి సంఘం అడ్డ నల్లకుంట,బండ్ల కార్మిక సంఘం లింగంభావి,బైక్ రిక్షా కార్మిక సంఘం పాత బస్టాండ్,ట్రాన్స్పోర్ట్ హమాలీ సంఘం పాత బస్టాండ్,ఆటో కార్మికులు అడ్డ ఫైర్ ఆఫీస్ ముందు మేడే ను పురస్కరించుకొని ఎర్రజెండను ఎగరవేసి చికాగో కార్మికుల త్యాగాలను స్మృతులను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడాతూ కార్మికుల చట్టాలపై పోరాటాలపై భవిషత్తు అంశాలు తదితర విషయాలు ప్రస్తావించారు.కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఉపయోగపడే 44, కార్మిక చట్టాలను 4 కోడ్స్ గా కుదించడం వలన లక్షలాది మంది కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని, ఇదంతా కార్పొరేట్ యాజమన్యాలకు కార్మకుల కష్టాన్ని దోసిపెట్టడం కోసమే అని కార్మిక వర్గం కనీస వేతనాల కోసం,అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీ కొత్త బస్టాండ్ ముందు డ్రైవర్ సతీష్ బాబు,ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రెటరీ కొంకల వెంకట్ రాములు గౌడ్, నాయకులు, ముఖ్య కార్మిక నాయకులు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి, ఆఫీస్ సూపర్డెంట్,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

- అదనపు కలెక్టర్ నగేష్



**నర్సాపూర్, మే 1 (జనం సాక్షి) :** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. గురువారం మెదక్ జిల్లాలోని నర్సాపూర్ మండలంలోని కాగజ్ మద్దూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతాన్ని, సంబంధిత కొనుగోళ్ల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కేంద్రాల్లో కల్పించిన మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం రైతులతో మాట్లాడి ధాన్యానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తేమ శాతం రాగానే, కాంటాలు త్వరగా పూర్తిచేసి, వేగవంతంగా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఎక్కువ రోజుల వరకు కేంద్రాల్లోనే నిల్వ చేయకూడదని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోళ్ల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, ఓపీఎంఎస్ లో వెంటవెంటనే వివరాలను నమోదు చేయాలని సూచించారు. అలాగే తూకంలో ఎటువంటి తేడాలు రాకుండా సరైన విధంగా నిర్వహించాలన్నారు. కేంద్రాల్లో గన్ని సంచులు, తాడిపత్రిలను అందుబాటులో ఉంచాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా అవసరమైన హమాలీలను సమకూర్చుకోవాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల వద్దనే ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలని, తేమ శాతం, మట్టి గడ్డలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు పెద్దపీట

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, మే 1 (జనం సాక్షి) :** జిల్లాలో మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని మిని సమావేశమందిరంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... జిల్లాలో మహిళా సాధికారత లో భాగంగా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా డ్రోన్లు , మహిళా పెట్రోల్ బంకులు, కమర్షియల్ కాంప్లెక్స్లు, ఇటుకల తయారీ, విద్యార్థులకు ఏకరూప దుస్తుల కుట్టు లాంటి కార్యక్రమాలు జిల్లాలో మహిళలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. మహిళా సంఘాల మహిళలు వారి ఉత్పత్తులైన లక్క బొమ్మలు, జూట్ బ్యాగులు తయారుచేసి సంగారెడ్డిజిల్లా పేరు మీద మంజీరా మహిళా శక్తి అనే స్టాల్ ను శి ల్పారామంలో ఏర్పాటు చేసి ,వాటిని విక్రయించి జిల్లాకు దేశవ్యాప్తంగా గుర్తింపు తేవాలన్నారు. న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల్లో ఉన్న మహిళలందరూ తప్పనిసరిగా 100 శాతం అక్షరాస్యత కలిగి ఉండాలన్నారు. డ్రోన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు 80శాంతం సబ్సిడీ కింద డ్రోన్లు అందించలన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహిళా పెట్రోల్ బంకుల్ని ఈ నెలలో ప్రారంభించుకోవాలన్నారు. క్యాబ్ డ్రైవర్‌గా శిక్షణ పొంది, లైసెన్స్ తీసుకున్నా మహిళలకు జిల్లాలో ఉన్న ప్రైవేటు కంపెనీలలో డ్రైవర్లుగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. టూ వీలర్, 4 వీలర్ లాంటి వాహనాలను నడిపించే ఆసక్తి ఉన్నవారినీ హైదరాబాదులో ఉన్న శిక్షణ కేంద్రంలో శిక్షణ కల్పించి, ఆర్థిక సహాయం అందించి, ఉపాధి కల్పించాలన్నారు. మహిళా సాధికారతలో భాగంగా మహిళల్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, పిడిడిఆర్‌డిఏ జ్యోతి, పిడి మెప్మా గీత, సంబంధితశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిస్తాం

## సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్ వద్ద మేడే వేడుకల్లో జాన్ వెస్లీ



**హైదరాబాద్, మే 01 (జనంసాక్షి)**

మేడే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జనగణనతోపాటు కులగణనను చేపడతామంటూ ప్రకటించిందనీ, దానికి నిర్దిష్ట కాలపరిమితిని విధించాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో మేడే వేడుకలను నిర్వహించారు. అరుణపతాకాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆవిష్కరించారు. 'మేడే వర్ధిల్లాలి, ఎర్రజెండా వర్ధిల్లాలి, వర్ధిల్లాలి కార్మికవర్గ పోరాటాలు, ప్రపంచ కార్మికులారా ఏకంకండి'అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఎనిమిది గంటల పనివిధానం కోసం కార్మికులు పోరాడితే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 12 గంటల పనివిధానాన్ని అమలు చేస్తున్నదని విమర్శించారు. కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్నదని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేసే హక్కు లేకుండా లేబర్ కోడ్‌లను తెస్తున్నదని అన్నారు. పెట్టుబడిదారులు దోపిడీ చేసేందుకు అనుకూలంగా చట్టాలను తెస్తున్నదని విమర్శించారు. రైతాంగం కనీస మద్దతు ధర కోసం ఉద్యమిస్తే భూమి నుంచి వారిని దూరం చేసి కార్పొరేట్లకు అప్పగించే కుట్ర చేస్తున్నదని చెప్పారు. రైతులు అప్పులపాల్కై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక లక్షకుపైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీల ఉపాధి హామీ పనికి రూ.2.50 లక్షల కోట్లు కావాలని అడిగితే రూ.86 వేల కోట్లు మాత్రమే బడ్జెట్‌లో కేంద్రం కేటాయించిందని విమర్శించారు. ఉపాధి హామీ పనులను కల్పించే బాధ్యత నుంచి కేంద్రం తప్పుకుంటున్నదని అన్నారు. శ్రామికులు, రైతులు, వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా పాలన సాగిస్తున్నదని చెప్పారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నదని విమర్శించారు. ఒక శాతం సంపన్నుల వద్ద 40 శాతం సంపద పోగయ్యిందన్నారు. 50 శాతం ప్రజల వద్ద మూడు శాతం సంపద ఉందని వివరించారు. ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పనిచేసే హక్కు లేదనీ, ఉపాధి అవకాశాలు తగ్గాయని అన్నారు. నిరుద్యోగ సమస్య తీవ్రమవుతున్నదని చెప్పారు. ధరలు పెరుగుతున్నాయని వివరించారు. రేషన్ కార్డు మీద 14 రకాల సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వాలు దాన్ని పట్టించుకోవడం లేదన్నారు. పేదలకు నిలువ నీడ లేదని చెప్పారు. గుడిసెలు వేసుకుంటామంటే తొలగిస్తున్నారని అన్నారు. ఇంటి స్థలాలను కేటాయించి ఇండ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యావైద్యం వ్యాపారంగా మారాయని విమర్శించారు. పెట్టుబడిదారులు, ధనికులు దోపిడీ చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వరంగంలోనే అందరికీ ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం పోరాడాల్సిన అవసరముందన్నారు. స్త్రీ, పురుష అసమానతలు, సామాజిక అసమానతలు, ఆర్థిక అసమానతలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేయాలని జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సోషలిస్టు వ్యవస్థకు అనుకూలంగా పోరాటాలు చేయాలనీ, అదే నిజమైన ప్రత్యామ్నాయమని అన్నారు. సోషలిస్టు వ్యవస్థ కోసం శ్రామికులంతా ఐక్యంగా పోరాడాలన్నారు. అప్పుడే సమస్యలన్నీ పరిష్కారమవుతాయని చెప్పారు. ఈనెల 20న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు మద్దతు ప్రకటించారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామాలు, బస్తీల్లో సమ్మెకు మద్దతుగా కార్యక్రమాలను చేపడతామని అన్నారు. ఈనెల ఎనిమిదో తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా సభలు, సమావేశాలు, ప్రదర్శనలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మేడే స్ఫూర్తితో శ్రామికవర్గ పోరాటాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. కర్రెగుట్ట అటవీ ప్రాంతంలోని ఖనిజ సంపదను, వనరులను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే ఆపరేషన్ కగార్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టిందని విమర్శించారు. మావోయి స్టులతో శాంతి చర్చలను జరపాలనీ, ఆపరేషన్ కగార్‌ను ఆపాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం అవినీతికి సంబంధించి అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక వివరాలను అఖిలపక్షం ముందుంచాలని సూచించారు. ఆరు గ్యారంటీల అమలుకు చర్యలు తీసుకుంటున్నామంటూ సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారనీ, ఆచరణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఇతర పథకాలేవీ సంపూర్ణంగా అమలు కావడం లేదన్నారు. మిగతా గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**కార్మికుల హక్కులపై బీజేపీ దాడి : అరుణజ్యోతి**

కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణజ్యోతి విమర్శించారు. కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్‌లుగా తెస్తున్నదని అన్నారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులను కల్పించకుండా పనిదినాలను తగ్గించిందన్నారు. కార్మికులకు ఎనిమిది గంటల పనివిధానం అమలు చేయకుండా 12 గంటలు, 14 గంటలు పనిచేసేలా నిర్ణయాలు చేస్తున్న దని ఆందోళన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు. హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్, బండారు రవికుమార్, సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి, బి చంద్రారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు పి ఆశయ్య, ఆర్ వెంకట్రాములు, జె బాబురావు, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# చెరువు పనుల్లో ఆటంకాలెదురైనా ముందుకెళ్లాలి

## తమ్మిడికుంటను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

## అభివృద్ధి పనులను వివరించిన హైడ్రా అధికారులు

**హైదరాబాద్, మే 01 (జనంసాక్షి)**

చెరువుల అభివృద్ధిలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా పనులు ఆగకుండా చూడాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హైడ్రా అధికారులకు సూచించారు. చెరువుల అభివృద్ధికి తమ నుంచి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. చెరువు పునరుద్ధరణ, అభివృద్ధి పనుల్లో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. హైడ్రా ఇంజినీర్లు మోహన్, నాగరాజు, ఇన్‌స్పెక్టర్ మల్లేష్‌తో పాటు డీపీఆర్‌లు రూపొందించిన విమోస్ టెక్నోక్రాట్స్ కన్సల్టెంట్ యూనస్ తదితరులు గురువారం ఎమ్మెల్యేను కలిసి తమ్మిడికుంట అభివృద్ధి పనులను వివరించారు. చెరువులో పూడిక తీత నుంచి ఇన్‌లెట్, ఔట్‌లెట్ల ఏర్పాటు, బండ్ నిర్మాణం గురించి ఎమ్మెల్యేకు తెలిపారు. హైడ్రా అధికారులతో కలిసి తమ్మిడికుంట అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మురుగు నీరు కలవకుండా.. చూడాలని.. వర్షాకాలంలో చెరువు నిండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. చెరువు పరిసరాలను ఆహ్లాదకరంగా మార్చాలన్నారు.

# స్టాండింగ్ కమిటీ పాలసీ నిర్ణయాల కమిటీ

## జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి

## 9 అంశాలకు, రెండు టేబుల్ ఐటమ్ లకు ఆమోదం



**హైదరాబాద్, మే 01 (జనంసాక్షి)**

నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం 2వ స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది. జీహెచ్‌ఎంసీలో వివిధ రహదారుల విస్తరణకు కార్పొరేషన్ ద్వారా సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం తెలిపింది. కమిటీ సమావేశంలో 9 అంశాలు, 2 టేబుల్ ఐటమ్ లకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... స్టాండింగ్ కమిటీ పాలసీ నిర్ణయాల కమిటీ అన్నారు. జీహెచ్‌ఎంసీ ఆదాయ వనరుల పెంపుపై దృష్టి సారించాలన్నారు. అడిషనల్, జోనల్ కమిషనర్లు ఆయా విభాగాలకు సంబంధించిన టెండర్లు తదితర నిర్ణయ లన్నింటిని స్టాండింగ్ కమిటీలో ఆమోదం పొందిన తర్వాతే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆమోదం లేకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకోరాదని సూచించారు. బల్దియాకు ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికంగా నిధులు ఇచ్చినందుకు స్టాండింగ్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో జీహెచ్‌ఎంసీ కమీషనర్ ఆర్.వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మిన్హాజుద్దీన్, అబ్దుల్ వాహెబ్, పర్వీన్ సుల్తానా, డా.ఆయేషా హుమే రా, మహమ్మద్ సలీం, బాతా జబీన్, మహాలక్ష్మి రామన్ గౌడ్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, సి.ఎన్.రెడ్డి, ఎం.డి బాబా ఫసియుద్దీన్, వి.జగదీశ్వర్ గౌడ్, బూరుగడ్డ పుష్ప పాల్గొన్నారు. అడిషనల్ కమిషనర్లు వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, వేణుగోపాల్, పంకజ, గీతా రాధిక, రఘు ప్రసాద్, చంద్రకాంత్ రెడ్డి, యాదగిరి రావు, సుభద్ర దేవి, అలివేలు మంగతా యారు, నళిని పద్మావతి, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, హేమంత్ బోర్కడే, రవికిరణ్, వెంకన్న, సిసిపి శ్రీనివాస్, సి.ఇ లు రత్నాకర్, భాస్కర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ కోటేశ్వరరావు, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, తదితరులు పాల్గొన్నారు.

# కులగణనకు రోల్ మోడల్ తెలంగాణ

## తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

**హైదరాబాద్, మే 1 (జనంసాక్షి)**

జనాభా లెక్కలతో పాటు కులగణన చేపడతామని కేంద్ర క్యాబినెట్ లో నిర్ణయం తీసుకోవడం భారత లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విజయం అని, దేశకుల గణనకు తెలంగాణ రోల్ మోడల్ గా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. గురువారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆచరిస్తుంటే ,కేంద్ర ప్రభుత్వం దాన్ని అనుసరిస్తుందని కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీకి ఆ క్రెడిట్ దక్కుతుందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేసి తీరుతామని చెప్పిన మాటకు కట్టుబడి ఉన్న నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. భారత్ జోడో పాదయాత్ర ద్వారా కన్యా కుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ కులగణన ఎందుకు చేయాలి? అనే దానిపై ప్రజలోకి విస్తృతంగా తీసుకువెళ్లారని అన్నారు.రాహుల్ గాంధీ స్ఫూర్తితోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని కర్ణాటకలో సైతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి సిద్ద రామయ్య నేతృత్వంలో కులగణన చేసి చూపించిందని అన్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యా ప్తంగా కుల గణన చెయ్యాలనే నిర్ణయించడం అభినందనీయమని అన్నారు.రాహుల్ గాంధీ ఎత్తుకున్న కులగణన అంశం ప్రజల్లోకి వెళ్లడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి కులగణన చేస్తామని ప్రకటించిందని, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో కులగణనకు వ్యతిరేకంగా మాట్లాడిన ప్రధానమంత్రి మోడీ ఇప్పుడు కులగణనపై నిర్ణయం తీసుకున్నారు అంటే అది రాహుల్ గాంధీ విజయంగా భావిస్తున్నామని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ దశాబ్ద కాలంగా కుల గణన రిజర్వేషన్ల అమలును విస్మరించిందని కాంగ్రెస్ అగ్రనేతల డిమాండ్ తో ఈ నిర్ణయం తీసుకోవడం రాహుల్ గాంధీ ఆలోచనకు అద్దం పడుతుందని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన లోపభూయిష్టంగా ఉందనికేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని , రాబోయే రోజుల్లో దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి,రాహుల్ గాంధీకి అండగా ఉంటారని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు.



# ప్రాంగణ నియామకాల్లో 22 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు



**ఖమ్మం (జనంసాక్షి)**

ప్రముఖ కంపెనీ ఎక్స్ ప్రెస్ఆర్ సొల్యూష్యన్స్ కు తమ కళాశాలకు చెందిన 22 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. వివిధ విభాగాలకు చెందిన చివరి సంవత్సర విద్యార్థులకు నిర్వహించిన ఎంపికలలో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి ఉద్యోగాలు సాధించగలిగారని తెలిపారు. విద్యార్థులు విలువలతో కలిగిన క్రమశిక్షణతో పని చేయాలని దిశానిర్దేశం చేసారు. హైదరాబాద్ సైబర్ టవర్స్ కేంద్రంగ నడపబడుతున్న ఎక్స్లెస్ఆర్ సొల్యూషన్స్కు ఫుల్ స్టాక్ డెవలపర్ మరియు క్వాలిటీ అస్యూరెన్స్కు సంబంధించిన ఉద్యోగాలను బుధవారం నిర్వహించామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి. ధాత్రి తెలిపారు. రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్ ద్వారా ఎంపికలు నిర్వహించగా ఈ.సి.ఈ., సి.ఎస్.ఈ. కు చెందిన 22 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రెండు నెలల పాటు శిక్షణను అందిస్తారని, తదనంతరం వార్షిక ఆధాయంగా 3 నుండి 6 లక్షల వరకు అందుకుంటారని తెలిపారు. జావా, పైథాన్ వంటి డిమాండ్ ఉన్న కోర్సులతో పాటు సాఫ్ట్వేర్ టెస్టింగ్కు అంతర్జాతీయంగ ఆధరణ ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డా.జి. రాజ్ కుమార్ తెలిపారు. సాఫ్ట్వేర్ క్వాలిటీ టెస్టింగ్లో సెలీనియంకు మంచి ఆదరణ ఉందని ఎంపికైన విద్యార్థులు ప్రావీణ్యం సాధించడం ద్వారా మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు. సి.ఎస్.ఈ. నుండి 17 మంది ఫుల్ స్టాక్ డెవలపర్ గా, ఈ.సి.ఈ నుండి 5 మంది విద్యార్థులు క్వాలిటీ అస్యూరెన్స్ సెలీనియం టెస్టర్గా ఎంపికవడం హర్షణీయం అని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ఎల్ఆర్ సొల్యూషన్స్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఆర్. అవినాష్, హెచ్.ఆర్ శిల్ప తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.

# రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## విధుల పట్ల నిర్లక్షం వహించిన రఘునాధపాలెం ఏపియంపై చర్యలకు ఆదేశం

**ఖమ్మం/రఘునాధపాలెం, (జనంసాక్షి)**





రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలని, తాలు లేకుండా, తేమ శాతం 17 కి రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా ధాన్యం వెంటనే మిల్లులకి తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

గురువారం జిల్లా కలెక్టర్, రఘునాధపాలెం మండలంలో పర్యటించారు. పాపటపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి గ్రామ సమైక్య ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వహణ రిజిష్టర్లు, రైతులు తెచ్చిన ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు. రైతులతో కలెక్టర్ ఏ రకం ధాన్యం తీసుకువచ్చారని అడిగగా, అర్ఎన్ 1504 తెలంగాణ సోనా రకం వడ్లు తీసుకువచ్చామని రైతులు సమాధానమిస్తూ, పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తేమశాతం తక్కువ వచ్చినా తూకం వేయట్లేదని, తాలు పేరున 6 నుంచి 8 శాతం కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణం చూస్తే, ఎప్పుడు ఆకాల వర్షం వచ్చి, చేతికి వచ్చిన పంట నష్టపోతామని కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు పై పలుమార్లు మిల్లర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, నాణ్యమైన ధాన్యం తేమ శాతం 17 రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి లారీల ద్వారా ధాన్యం సేకరించాలని స్పష్టంగా తెలిపినట్లు, తాలు పేరుతో తరుగు తీస్తే సహించమని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో, వివరాలు ఉంచాలని, ధాన్యం శుభ్రపరిచే జల్లెడ ఉండాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన విధులో నిర్లక్ష్యం చేసిన రఘునాధపాలెం ఏపిఎం పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిఆర్డివో సన్యాసయ్యకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అకాల వర్షాల వల్ల నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు.తేమ రాగానే ధాన్యం కాంటా వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా, సాఫీగా కొనుగోలు ప్రక్రియ కొనసాగేందుకు, నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని, నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట మండల వ్యవసాయ అధికారి శివకుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు దుంపటి నగేష్. మహ్మద్ ఖాజాబీ సంబంధిత అధికారులు తదితరులు వున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయండి

## రాఘవ పట్నం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలిన.

## మంత్రి దనసరి అనసూయ సీతక్క.

**ములుగు ప్రతినిధి,మే 01(జనంసాక్షి).**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం గోవిందరావు పేట మండలం రాఘవ పట్నం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసిక్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న పొన్నం రవీందర్, ధనసరి లింగయ్య, కృష్ణ వేణి, కోరం రామ్ మోహన్ లతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలనీ అన్నారు. రెండవ దఫా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింద న్నారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే నాలుగేళ్ల గూడు లేని ప్రతి పేదోడికి ఇల్లు నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేయబడతాయని తెలిపారు.అనంతరం మంత్రి సీతక్క బోర్ వేల్ ను ప్రారంభించినారు.

# మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటాలు

- శ్రమ దోపిడీని ఎర్ర జెండా సహించబోదు
- సిపిఐ ఆధ్వర్యంలో ప్రదర్శన, బహిరంగ సభ



**ఖమ్మం రూరల్, మే 1 (జనం సాక్షి) :** మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. ఎర్రజెండా నేతృత్వాన మాత్రమే హక్కుల సాధన జరిగిందని భవిష్యత్తులో సైతం ఎర్ర జెండానే ప్రజలకు అండ, దిక్సూచి అని ఆయన తెలిపారు. కామంచికల్లో మేడేను పురస్కరించుకుని సిపిఐ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన -నిర్వహించారు. కామంచికల్ గ్రామం ఎర్రబారింది. సమీప గ్రామాల నుంచి వచ్చిన సిపిఐ, ఏఐటియుసి కార్యకర్తలు ఎర్ర చొక్కాలు ధరించి భారీ ప్రదర్శన నిర్వహించారు. కామంచికల్ చుట్టు పక్కల గ్రామాల్లో అరుణ పతాకాలను ఆవిష్కరించి మేడే -ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కామంచికల్లో జరిగిన మేడే సభలో హేమంతరావు మాట్లాడుతూ హక్కుల కోసం, ప్రజా -సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నేతృత్వాన ఏఐటియుసి ఆధ్వర్యంలో బహుముఖ పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనేక పోరాటాల ఫలితంగా ప్రజలకు ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు హక్కుల సాధన జరిగిందని హేమంతరావు తెలిపారు. తొలుత గూడూరు పాడు నుండి ద్విచక్ర వాహన ర్యాలీ మొదలై పిట్టల వారి గూడెం, గుండాల తండా, తనగంపాడు, తీర్థాల మీదుగా కామంచికల్లు చేరుకుంది. కలింగి మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, జిల్లా నాయకులు పుచ్చకాయల కమలాకర్, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఉసికల రవి, సీతారాములు, బొప్పి గాంధీ, షాహీన్, నర్సింహారావు, వేములపల్లి రాధాకృష్ణ, నువ్వుల మోహన్రావు, మీరా, దాసరి అశోక్, సురేష్, శారద, బొప్పి నాగేశ్వరరావు, గుండ్ర భరత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మే 12న ప్రపంచ సుందరీమణుల రాక కోసం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు



**నాగార్జునసాగర్, మే 1 (జనంసాక్షి) :** మే 10 నుంచి 31 వరకు హైదరాబాదులో జరిగే అంతర్జాతీయ సుందరీమణుల పోటీలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో వాటికి సంబంధించి ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారని ఇన్స్పెక్టర్ జనరల్ వి సత్యనారాయణ తెలిపారు. అందులో భాగంగా ఆయన మంగళవారం నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ తో కలిసి బుద్ధవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 12న సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు మూడు గంటలపాటు బుద్ధపూర్ణిమకు సంబంధించి జరిగే కార్యక్రమంలో ఆసియా లోని 30 బౌద్ధ దేశాలకు చెందిన సుందరిమణులు 30 నుంచి 40 మంది ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి బుద్ధవనానికి రావడం జరుగుతుందని. ముందు వారు విజయ్ విహార్ కు చేరుకొని అక్కడ నుండి బుద్ధవనం చేరుకుంటారని అక్కడ మహా స్తూపం వద్ద ధ్యానం చేసిన తర్వాత బుద్ధ మంక్స్‌తో కలిసి స్పిరిచువల్ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని తర్వాత జాతకవనం వద్ద చివరి కార్యక్రమంగా డిన్నర్, ఆడియో విజువల్స్ తో కార్యక్రమం ముగుస్తుందని అన్నారు. ఇది గ్లోబల్ ఈవెంట్ కావడంతోపోలీసు శాఖ బృహత్తర బాధ్యతలు తమపై వేసుకుని కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. హైదరాబాదు నుంచి నాగార్జునసాగర్ కు 153 కిలోమీటర్ల దూరం ఉందని వారు హైదరాబాదులో బయలుదేరిన దగ్గర నుంచి నాగార్జునసాగర్ చేరుకుని మళ్లీ తిరిగి హైదరాబాద్ బయలుదేరే వరకు ఎటువంటి అవాంతరాలు అవాంఛనీయ సంఘటనలు, జరగకుండా 1200 నుంచి 1500 మంది పోలీసులతో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, దేవరకొండ ఏసీపి మౌనిక మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజులు పూర్తి కట్టుదిట్టమైన రూట్ బందోబస్తును వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి బయట వ్యక్తులకు ఎటువంటి ప్రవేశం లేదని గుర్తింపు పొందిన అధికారులకు మాత్రమే అనుమతి ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ శ్రీను నాయక్, ఎస్సై సంపత్ గౌడ్ ఆర్ ఐ దండు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## వైద్యులు ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలి

- ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ నారాయణ అమిత్



**మిర్యాలగూడ, మే 1 (జనం సాక్షి) :** వైద్యులు రోగులకు మెరుగైన సేవలందించేందుకు వారికి అందుబాటులో ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం ఆకస్మిక తనిఖీ చేసిన చేసిన సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆసుపత్రిలోని డాక్టర్ల అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎనిమిది మంది డాక్టర్లు ముందస్తు సమాచారం లేకుండా విధులకు రాకుండా ఆబ్సెంట్ కావడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన డాక్టర్ల పై జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి వారికి అందుతున్న సేవలు, మౌలిక వసతుల పై ఆరా తీశారు. ఆసుపత్రికి సంబంధించిన పలు అంశాలపై సబ్ కలెక్టర్ చర్చించారు.

# లేబర్ కోడ్‌లు రద్దు అయ్యేంతవరకు పోరాడాలి



**పటాన్‌చెరు, మే 1 (జనంసాక్షి) :** కార్మికుల హక్కుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వంపై కార్మికులు తిరగబడాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా గురువారం నాడు పటాన్చెరువులోని స్థానిక శ్రామిక భవన్ వద్ద జెండాను ఆవిష్కరించిన అనంతరం ర్యాలీగా బస్టాండ్ వద్దకు చేరుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పైన కార్మికుల తిరగబడాలని ఆయన పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం పైన తిరగబడితేనే కార్మిక లోకానికి భవిష్యత్తు అని ఆయన అన్నారు లేకపోతే కార్మికులకు హక్కులు రక్షణ చట్టాలు ఉండవని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య సిఐటియు నాయకులు పాండురంగారెడ్డి, వాజిద్ అలీ, మల్లేశం, శాంత కుమార్, నాగ ప్రసాద్, అనంతరావు,వెంకటేష్, రామకృష్ణ,జయరాం,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పోస్టులపై నిరంతర పరిశీలన

- దేవరకొండ ఏఎస్పీ పి.మౌనిక



**దేవరకొండ, మే 1 (జనం సాక్షి) :** సోషల్ మీడియాలో అసభ్యకర, అనైతిక, విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని దేవరకొండ ఏఎస్పీ పి.మౌనిక ఐపిఎస్ హెచ్చరించారు. గురువారం వారు జనం సాక్షితో మాట్లాడుతూ సోషల్ మీడియా పోస్టులపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. యువత సోషల్ మీడియాను ఉపయోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ తదితర సామజిక మాధ్యమాల్లో ఇతరులను కించపరిచేలా, వ్యక్తిగత దూషణకు దిగడం, వార్నింగ్ ఇవ్వడం, అంతర్గత విషయాల గురించి అనవసర పోస్టులు పెట్టిన, రెచ్చగొట్టే ఆరోపణలు చేసిన,అవమానకర పోస్టులు పెట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి చర్యలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సామాజిక మాధ్య మాల్లో అసభ్య పోస్టులు పెట్టేలా ప్రోత్సహించడం, సహకరించడం, కుట్ర చేయడం వంటివి కూడా చట్టరీత్యా నేరమని తెలిపారు. సోషల్ మీడియాలో రాజకీయ దుర్మార్గం,దుర్భాషలు,మతవర్గ పరమైన మెసేజ్లు నిషేధమని తెలిపారు. గ్రూప్‌లో అడ్మిన్లు కూడా జాగ్రత్త వహించాలని సూచించారు. యువత అనవరమైన చిక్కుల్లో పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.

## శ్రమ శక్తి అవార్డు అందుకున్న గోనె రామారావు




**బూర్గంపహాడ్, మే 1 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ రవీంద్రభారతిలో శ్రమశక్తి అవార్డులను గోనె రామారావుకి ప్రధానం చేసింది. అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక ఐ టీ సి పేపర్ పరిశ్రమ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు గోనె రామారావుకి రాష్ట్ర కార్మిక శాఖలేబర్ డైరెక్టర్, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్, ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ కమిషనర్ దానా కిషోర్ (ఐఏఎస్) చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం నాకు సంతోషంగా ఉందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో తాను ముందు ఉంటానని, నా సేవలను కార్మికులే అంకితం చేస్తానని వివరించారు. నన్ను గుర్తించి ఈ అవార్డు ప్రధానం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక ప్రసాద్. సలహా మండలి సభ్యులు ఐ ఎన్ టీ యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, సీనియర్ కార్మిక నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి, గొనె దారుగా, కార్మిక నాయకులు షేక్ అబ్దుల్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత పోరాటాలతోనే అన్ని సాధ్యం

- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి, మే 1 (జనంసాక్షి) :** ఐక్యత, పోరాటాలతోనే అన్ని సాధ్యమవుతాయని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. గురువారం మే డే సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆటో యూనియన్, మున్సిపల్ కార్మికులతో పాటు పలు చోట్ల కార్మికులు ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్మిక జెండాలను ఆవిష్కరించారు. అంతకు ముందు బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘాలు బీఆర్టీయు, నాయకులు వై. వెంకటేశ్వర్లు, వెంపటి గురూజీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ఐక్యతో ఎన్నో హక్కులను సాధించుకున్నామని అన్నారు. ఏ రంగంలో పనిచేసే కార్మికులు ఆ రంగంలో ఐక్యతను పెంచుకోవాలని అన్నారు. హక్కుల సాధనలో సూర్యాపేట కార్మికుల ఐక్యత ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఇదే ఐక్యతతో కూడిన స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు.

# కార్మికులు తమ హక్కులను వినియోగించుకోవాలి



**రామన్నపేట, మే 1 (జనంసాక్షి) :** మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా చట్టాలపై సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్స్ సివిల్ జడ్జ్, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ బి.సబితా, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి ఎస్. శిరీషలు పాల్గొని మాట్లాడుతూ శ్రమయే సమాజానికి మూలమని కార్మికులకు సరైన సౌకర్యాలు అందించే విధంగా యాజమాన్యం చూడాలని, కార్మికులు 1886లో పోరాడి సాధించుకున్న హక్కులను వినియోగించుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, సీనియర్ న్యాయవాది ఉయ్యాల హనుమంతు గౌడ్, ఉపాధ్యక్షులు యాదయ్య, లీగలైడ్ కౌన్సిల్ మామిడి వెంకటరెడ్డి, బి.అశోక్ కుమార్, బి.డేవిడ్, దినేష్ కుమార్, ఎన్.స్వామి, దంతూరి సత్తయ్య, రమేష్, గద్దం నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.సోములు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండలం జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం, కోర్టు పోలీసు సిబ్బంది, భవన నిర్మాణ గ్రామపంచాయతీ, ఇతర కార్మికులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపిన నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ, మే 1 (జనం సాక్షి) :** మేడే స్ఫూర్తితో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలుచేసిన పారిశ్రామిక విధానమే యావత్ ప్రపంచానికి దిక్సూచిగా మారిందని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక, కర్షకలోకానికి ఆయన మే డే శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యంలో పట్టణంలో హనుమాన్‌పేట ఫ్లయి ఓవర్ బ్రిడ్జి సమీపంలోని రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ అసోసియేషన్, మినీ డీసీఎం డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ వద్ద నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో భాస్కర్ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, జొన్నలగడ్డ రంగా రెడ్డి, ఎండీ మగ్దూమ్ పాషా, ఇలియాస్ ఖాన్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,పిసికే ప్రసాద్, కార్మిక విభాగం నాయకులు దుండిగల అంజయ్య, అయిల వెంకన్న, మాలవత్ రవీందర్ నాయక్,జానకి రెడ్డి, గురకులాల అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు వా0కుడోతు సురేష్ నాయక్, ధనమ్మ,ఉమా, నాంపల్లి యేసు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా పనిచేయాలి

- సిపిఎం జిల్లా అధ్యక్షులు జగదీష్



**శేరిలింగంపల్లి, మే 1 (జనం సాక్షి) :** కార్మికులు, శ్రామికులు లేని సమాజ మనుగడ అసాధ్యమని, సంపద సృష్టికర్తలైన శ్రమజీవుల హక్కుల పరిరక్షణను ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కొనసాగించాల్సిన అవసరం ఉందని సిపిఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జగదీష్ పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గ చందానగర్ సబ్‌స్టేషన్ వద్ద స్థానిక కార్మికులు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సిపిఎం జిల్లా నాయకులు చల్లా శోభన్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేడే పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, తప్పనిసరిగా పని వేళలను ఎనిమిది గంటల వరకే నిర్వహించేలా ప్రభుత్వాలు, లేబర్ కమిషనర్ కార్యాలయాలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగర కృష్ణ, నాయకులు రమేష్ రెడ్డి, ఆంజనేయులు, క్రాంతి కిరణ్, నాగమణి, సువర్ణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కౌన్సిలర్లకు మతిభ్రమించింది



**సిద్దిపేట బ్యూరో, మే 1 (జనం సాక్షి) :** సిద్దిపేట కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్లు మండిపడ్డారు. గురువారం రాత్రి సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కౌన్సిలర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల్లో అభివృద్ధి జరిగిందన్నారు. సిద్దిపేట అభివృద్ధిని చూసేందుకు దేశం నలుమూలల నుంచి వివిధ రాష్ట్రాల అధికారులు ఇక్కడ అభివృద్ధి చూసి ప్రశంసించారని గుర్తు చేశారు. మున్సిపల్ లో అవినీతి జరిగిందని కాంగ్రెస్‌అనడంహాస్యాస్పదమన్నారు. అవినీతి జరిగినట్టు నిరూపిస్తే మా పార్టీ చైర్మన్ పదవి తప్పుకోవడానికైనా సిద్ధమన్నారు. మున్సిపల్ కు నిధులు మంజూరు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికైనా కాంగ్రెస్ కౌన్సిలర్లు మీ ప్రభుత్వంపై పోరాటం చేసి, నిధులు తెచ్చే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల పట్టణంలోని ఏడో వార్డులో స్థానిక కాంగ్రెస్ కౌన్సిలర్ తో కలిసి చైర్మన్, వైస్ చేర్మన్లుఅభివృద్ధిపనులనుప్రారంభించారన్నారని అన్నారు. నిన్న మున్సిపల్ కార్యాలయంలో 5గంటలకు జరిగిన రివ్యూ మీటింగ్ కు మాత్రమే మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారన్నారు. సర్వసభ్య సమావేశం మున్సిపల్ ఎజెండాతో మధ్యాహ్నం 2 గంటల నుంచి నాలుగు గంటలకు పూర్తయిందని చెప్పారు. మున్సిపల్ ఎజెండాఅంశాలుప్రజాఅవసరాలను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సిద్ధం చేశామన్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మెప్మా అధికారులు తప్పులు చేస్తే ఉన్నతాధికారులు తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు కాంగ్రెస్ కౌన్సిలర్లు మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలను ఎప్పుడు అగౌరవ పరచరని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, కెమ్మసారం ప్రవీణ్, కలకుంట్ల మల్లికార్జున్, మోయిజ్, నాగరాజు రెడ్డి సాయి కుమార్, తాడూరి సాయి ఈశ్వర్, బ్రహ్మం, వినోద్ గౌడ్, నాగరాజు, రాజులు పాల్గొన్నారు.

# సమస్త ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి



**కొండమల్లేపల్లి, మే 1 (జనంసాక్షి) :** కొండమల్లేపల్లి మండలంలోని కొర్ర తండా గ్రామంలో గురువారం బంజారా సోదరులు నిర్వహించిన శ్రీశ్రీశ్రీ హింగ్లా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని శ్రీ శ్రీ శ్రీ హింగ్లా భవాని అమ్మవారిని ప్రార్థించడం జరిగిందన్నారు. ప్రజాప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి నిరుపేదలకు అండగా నిలుస్తాం అన్నారు. మా ప్రజాప్రభుత్వ ప్రయత్నానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించడం జరిగిందని తెలిపారు. వారివెంట మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల కాసర్ల వెంకటేశ్వర్లు, నేరేడుగొమ్ము మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని కృష్ణయ్య, మాజీ ఎంపిపిలులు గోవింద్ యాదవ్, బిక్కు నాయక్, సీనియర్ నాయకులు తిప్పర్తి రుక్మా రెడ్డి, మాజీ సర్పంచులు కొర్ర లచ్చిరామ్ నాయక్, రవి నాయక్, ప్రజా ప్రతినిధులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎస్ యూఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## పన్ను చెల్లింపుదార్లకు అలర్ట్..

**జనంసాక్షి:**మీరు పన్ను చెల్లిస్తుంటారా? షేర్లు అమ్మితే లాభాలు వచ్చాయా? అయితే, మీకో గుడ్ న్యూస్! రూ.1.25 లక్షల లోపు లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్‌టీసీజీ..షేర్లు, వంటివి విక్రయించగా వచ్చిన లాభం) ఉన్న వారు ఇకపై ఐటీఆర్-1 (సహజ్) లేదా ఐటీఆర్-4 (సుగమ్) ద్వారా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నులు దాఖలు చేయొచ్చని సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీటీబీటీ) తాజాగా వెల్లడించింది.ఇప్పటివరకూ ఎల్‌టీజీసీ ఎంత స్వల్పంగా ఉన్నా పన్నుచెల్లింపుదార్లు సంక్లిష్టమైన ఐటీఆర్-2 ద్వారా రిటర్నులు దాఖలు చేయాల్సి వచ్చేది. దీంతో, చిన్న మదుపర్లు, జీతాలు పొందే ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు.ఇక వార్షిక ఆదాయం 50 లక్షల లోపు ఉన్నవారికి మాత్రమే ఈ మినహాయింపు వర్తిస్తుందని సీటీబీటీ పేర్కొంది. సెక్షన్ 112ఏ పరిధిలోని ఎల్‌టీసీజీ అంటే.. ఈక్విటీ షేర్లు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్, బిజినెస్ ట్రస్ట్ యూనిట్స్, ఇతరత్రా విక్రయాలపై వచ్చిన లాభాలకే ఇది వర్తిస్తుందని వెల్లడించింది.సీటీబీటీ ప్రకటన ప్రకారం, ఎల్‌టీసీజీ రూ.1.25 లక్షల కంటే ఎక్కువ ఉంటే ఎప్పటిలాగే ఐటీఆర్-2 లేదా ఐటీఆర్ -3 రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. స్వల్పకాలిక క్యాపిటల్ గెయిన్స్, స్థిరాస్థుల అమ్మకం ద్వారా లాభాలు, గతేదాడి నష్టాలను క్యారీ ఫార్వర్డ్ చేసిన సందర్భాల్లోనూ యథాప్రకారం మునుపటి పద్ధతిలోనే ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది.



# టెస్లాకు కొత్త సీఈఓవో!

ఎలాన్‌మస్క్‌ను టెస్లా సీఈఓ బాధ్యతల నుంచి తప్పించాలని కంపెనీ బోర్డు భావిస్తోంది.కొత్త వ్యక్తి నియామకం కోసం ఇప్పటికే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. సంబంధిత వ్యక్తులు ఈ విషయాన్ని వెల్లడించినట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ తన కథనంలో పేర్కొంది.రాజకీయాల్లో అధిక జోక్యంతో వ్యాపారాలను పట్టించుకోవడం లేదని, ఫలితంగా టెస్లా విక్రయాలుగణనీయంగా తగ్గాయి.ఈనేపథ్యంలో మస్క్‌ను తప్పించి వేరొకరికి ఆ బాధ్యతలు అప్పగించాలని బోర్డు సభ్యులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. కథనాన్ని ఎలాన్ మస్క్ 'ఎక్స్' వేదికగా ఖండించారు. ఆ వార్తలను కొట్టిపారేశారు

- వార్తలను కొట్టిపారేసిన మస్క్
- ఇకపై తన వ్యాపారాలకు ఎక్కువ సమయం కేటాయిస్తామని వెల్లడి

ట్రంప్ ప్రభుత్వంలో కీలకంగా మారిన ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్‌ను టెస్లా సీఈఓ బాధ్యతల నుంచి తప్పించాలని కంపెనీ బోర్డు భావిస్తోంది.కొత్త వ్యక్తి నియామకం కోసం ఇప్పటికే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. సంబంధిత వ్యక్తులు ఈ విషయాన్ని వెల్లడించినట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ తన కథనంలో పేర్కొంది.ఎలక్ట్రిక్ వాహనాలు, అంతరిక్షం, సాంకేతిక రంగాల్లో దిగ్గజ వ్యాపారవేత్తగా ఎదిగిన ఎలాన్ మస్క్ ట్రంప్ ప్రభుత్వంలో సంస్కరణల కోసం ఏర్పాటుచేసిన 'డోజ్' సారథిగా పని చేస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం కోసం శ్రమించిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు కీలక పదవి దక్కింది. అయితే ట్రంప్ పరిపాలనలో మస్క్ అధిక ప్రమేయం ఉందనే వాదనలతో పెద్దఎత్తున విమర్శలు ఎదుర్కొన్నారు. ఫెడరల్ ఉద్యోగులను తొలగిస్తూ ట్రంప్ చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నారని, ఇందులో మస్క్ కీలక పాత్ర పోషించారని విమర్శలు వచ్చాయి. రాజకీయాల్లో అధిక జోక్యంతో ఈ కుబేరుడు తన వ్యాపారాలను పట్టించుకోవడం లేదని పెట్టుబడి దారులపై ఆందోళనలు ఎక్కువయ్యాయి. ఫలితంగా టెస్లా విక్రయాలు గణనీయంగా తగ్గాయి. ఈనేపథ్యంలో మస్క్‌ను తప్పించి వేరొకరికి ఆ బాధ్యతలు అప్పగించాలని బోర్డు సభ్యులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.టెస్లా ప్రస్తుత సంవత్సరం మొదటి త్రైమాసిక ఫలితాల్లో పెద్దఎత్తున నష్టాల్ని మూటగట్టుకుంది. లాభంలో 71 శాతం క్షీణత నమోదు చేసుకుంది. టెస్లా ఆదాయవ్యవహారాలపై నిర్వహించిన సమావేశంలో కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది. ట్రంప్ పరిపాలనకు తాను కేటాయించే సమయాన్ని గణనీయంగా తగ్గించుకుంటానని, తన కంపెనీలు నడిపేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తానని మస్క్ తెలిపినట్లు సమాచారం. టెస్లా సంస్థకు వేరొక సీఈఓను నియమించాలని బోర్డు భావిస్తోందని, అందుకు ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన కథనాన్ని ఎలాన్ మస్క్ 'ఎక్స్' వేదికగా ఖండించారు. ఆ వార్తలను కొట్టిపారేశారు. తప్పుడు కథనాలు ప్రచురిస్తూ.. పత్రిక విలువల ఉల్లంఘనలకు పాల్పడుతోందని సోషల్‌మీడియా వేదికగా మండిపడ్డారు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 4.30 | ₹ 4.27 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్

| ₹ 87,750 | ₹ 95,730 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 1,07,000

## భారీగా తగ్గిన బంగారం ధరలు..

**ఒక్క రోజులోనే తులం రూ. 2,300 తగ్గింపు**



**హైదరాబాద్‌జనంసాక్షి:** బంగారం ధరలు గురువారం భారీగా తగ్గాయి ఒక్క రోజులోనే తులం బంగారం రూ. 2,300 తగ్గింది. మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం రూ. 95,700 ఉండగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 87,750గా ఉంది. ఇక కిలో వెండి దర రూ. 99,900 పలుకుతోంది. బంగారం ధరలు ఒక దశలో భారీగా పెరిగి ఒక లక్ష రూపాయలకు దగ్గరలో చేరుకుంది. అక్కడ నుంచి తగ్గుముఖం పట్టింది. బంగారం ధరలు తగ్గడానికి ప్రధానంగా అంతర్జాతీయంగా ఉన్నటువంటి పరిస్థితులు కారణంగా చెప్పవచ్చు. దీనికి తోడు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసినటువంటి ప్రకటన కారణంగా స్టాక్ మార్కెట్స్ పాజిటివ్‌గా స్పందిస్తున్నాయి.చైనాతో వాణిజ్య చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని ఇటీవల డోనాల్డ్ ట్రంప్ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. అలాగే ఇతర దేశాలతో కూడా సంప్రదింపులు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కారణంగా బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులు ఇలాగే కొనసాగినట్లయితే బంగారం ధరలు భారీగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. డాలర్ విలువ పెరిగే కొద్దీ బంగారం ధర భారీగా తగ్గుతుందని కూడా సూచన చేస్తున్నారు.

**కొనుగోళ్లలో అదే జోరు...**

కాగా అక్షయ తృతీయ రోజున పసిడికి డిమాండ్ తగ్గలేదు. బుధవారం (ఏప్రిల్ 30) బంగారం కొనుగోళ్లు భారీగానే జరిగాయి. అక్షయ తృతీయ రోజున బంగారం కొనుగోలు చేస్తే మంచి జరుగుతుందని భావిస్తారు. అందుకే మార్కెట్లో అధిక ధరలు ఉన్నప్పటికీ కొనుగోళ్లు ఏ మాత్రం తగ్గలేదు. గత ఏడాది కాలంలో బంగారం ధరలు వేగంగా పెరుగుతూ ప్రస్తుతం తులం బంగారం రూ.లక్షకు చేరువలో ఉంది. అయినప్పటికీ, ఈ అక్షయ తృతీయ నాడు బంగారం, వెండి కొనుగోళ్లు చురుగ్గానే సాగాయని ఆభరణాల వర్తకులు చెబుతున్నారు. విక్రయాల పరిమాణం మాత్రం గత ఏడాదిలాగే 20 టన్నుల స్థాయిలో ఉండవచ్చని అసోసియేషన్ చైర్మన్ రాజేశ్ రోక్డే అన్నారు.బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) హాల్ మార్కులను ఇస్తుంది. 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో రాగి, వెండి, జింక్ వంటి 9% ఇతర లోహాలను కలిపి ఆభరణాలు తయారు చేస్తారు. 22 క్యారెట్ల బంగారం 0.916 స్వచ్ఛతను కలిగి ఉండాలి (22/24 = 0.916). 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది.

## కోరమాండల్‌లో లాభాల పంట



**న్యూఢిల్లీ:** కోరమాండల్ ఇంటర్నేషనల్ ఈ ఏడాది మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికానికి రూ. 578.46 కోట్ల నికర లాభం నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన రూ.163.92 కోట్లతో పోలిస్తే ఇది మూడింతల కంటే ఎక్కువ.ఇదే సమయంలో కంపెనీ స్థూల ఆదాయం 28.72 శాతం పెరిగి రూ.6,114.34 కోట్లకు చేరింది. ఆర్థిక సంవత్సరం మొత్తానికి చూసినా కంపెనీ రూ.2,054.71 కోట్ల నికర లాభం ఆర్జించింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 25.23 శాతం ఎక్కువ. అధిక అమ్మకాలు, మెరుగైన నిర్వహణా సామర్థ్యం, వ్యూహాత్మక నిర్ణయాలతో గత ఆర్థిక సంవత్సరం మంచి పనితీరు సాధ్యమైందని కంపెనీ ఎండీ, సీఈఓ ఎస్ శంకర సుబ్రమణియన్ చెప్పారు.కాకినాడ ప్లాంట్ విస్తరణ: కాకినాడలోని ప్లాంట్‌ను కోరమాండల్ ఇంటర్నేషనల్ విస్తరిస్తోంది. ఇక్కడ కొత్తగా ఫాస్ఫారిక్ యాసిడ్, సల్ఫ్యూరిక్ యాసిడ్ యూనిట్లు ఏర్పాటు చేస్తోంది. ఈ యూనిట్లు వచ్చే ఏడాదికల్లా ఉత్పత్తి ప్రారంభిస్తాయని సుబ్రమణియన్ చెప్పారు.

## సరికొత్త జపాన్ బైక్ అదుర్స్

- కవాసకి వెర్సిస్ 2025 లాంచ్
- ధర రూ.7.93 లక్షలు


**జనంసాక్షి:**జపాన్‌కు చెందిన ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ కవాసకి, భారత మార్కెట్‌లోకి వెర్సిస్ 650 (2025 మోడల్) అడ్వెంచర్ టూరింగ్ బైక్‌ను రూ.7.93 లక్షల ఎక్స్‌షోరూమ్ ధరతో విడుదల చేసింది.ఓబీడీ-2బి ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఈ మోడల్‌ను తీసుకొచ్చిన సంస్థ, 2024 మోడల్‌తో పోలిస్తే దీని ధరను రూ.16వేలు పెంచింది. కొత్త రంగులు తప్ప డిజైన్‌లో పెద్దగా మార్పులు చేయలేదు. ఈ మోటార్ సైకిల్ 649 సీసీ లిక్విడ్ కూల్డ్ ప్యారల్ ట్విన్ ఇంజిన్‌తో వస్తోంది. ఇది 8500 ఆర్‌పీఎం వద్ద 66 హెచ్‌పీ పవర్‌ను, 7000 ఆర్‌పీఎం వద్ద 61 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.6-స్పీడ్ గేర్ బాక్స్ ఉంది. ఈ మోటార్ సైకిల్ బరువు 218 కేజీలు. ముందువైపు 300 ఎంఎం డిస్క్, వెనకవైపు 250 ఎంఎం డిస్క్ బ్రేక్ ఉన్నాయి. దీని ఫ్యూయల్ ట్యాంక్ కెపాసిటీ 21 లీటర్లు. మార్కెట్‌లో ప్రస్తుతం ట్రయంఫ్ టైగర్ స్పోర్ట్ 660కి గట్టి పోటీనిస్తుంది. అయితే, ట్రయంఫ్ టైగర్ స్పోర్ట్ ధర రూ.9.45 లక్షలుగా ఉంది.



## మరో 18 నెలల్లో..

### ఇక మా కోడింగ్ పనంతా కృత్రిమ మేధదే..!

### జుకర్‌బర్గ్ ఆసక్తికర వ్యాఖ్యలు



కృత్రిమ మేధ టెక్ ప్రపంచంలో సంచలనాలు సృష్టిస్తోంది. దీని వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. సర్వం ఏఐమయమౌవుతుందన్న వాదనల నేపథ్యంలో ఈ సాంకేతికతపై మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మరో 18 నెలల్లో తమ కంపెనీకి చెందిన కోడింగ్ కృత్రిమ మేధనే చేస్తుందన్నారు.తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న జుకర్‌బర్గ్ మెటాలో కృత్రిమ మేధ పాత్ర గురించి మాట్లాడారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పటికే ఓ బృందంలో సభ్యుడిగా విధులు నిర్వహిస్తోందన్నారు. త్వరలోనే టాప్ కోడర్ల కంటే ఏఐ మెరుగ్గా పనిచేస్తుందంటూ వ్యాఖ్యానించారు. మీరు ఏదైనా లక్ష్యాన్ని ఇస్తే.. ఏఐ ఆ పనిని సమర్థవంతంగా నిర్వహిస్తుందన్నారు. బగ్‌లను కనుగొంటూ, అధిక- నాణ్యత కోడ్‌ను స్వతంత్రంగా రాయగలదని జుకర్‌బర్గ్ భావించారు. రానున్న 12-18 నెలల్లో తమ కంపెనీకి చెందిన లామా ప్రాజెక్ట్‌కు సంబంధించి చాలావరకు కోడింగ్‌ను ఏఐయే పూర్తిచేస్తుందని జుకర్‌బర్గ్ అభిప్రాయపడ్డారు.ప్రముఖ టెక్ దిగ్గజాలు ఏఐపై ఇదే అభిప్రాయాల్ని వ్యక్తంచేస్తూ వచ్చారు. తాజాగా మెటా లామా ఏఐ డెవలపర్ కార్యక్రమంలో పాల్గొన్న మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల తమ కంపెనీకి సంబంధించి 20 నుంచి 30 శాతం కోడ్‌ను కృత్రిమ మేధతోనే సృష్టిస్తున్నట్లు తెలిపారు. నాణ్యత కోసం ఏఐ ఆధారిత టూల్స్‌పై ఆధారపడటం పెరుగుతోందన్నారు. గూగుల్ తన సాఫ్ట్‌వేర్ కోడ్‌ను రూపొందించడానికి కృత్రిమ మేధపై ఎక్కువగా ఆధారపడుతోందని కంపెనీ సీఈఓ సుందర్ పిచాయ్ ఇప్పటికే వెల్లడించారు. జనరేట్ చేసిన కోడ్‌ను ఇంజినీర్లు రివ్యూ చేస్తున్నప్పటికీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం పెరిగిందన్నారు.

## సుంకాలపై చర్చిద్దాం రండి


పేర్కొంది. సంప్రదింపుల కోసం అమెరికానే ఆత్రుతతో ఎదురు చూస్తోందని వెల్లడించింది. ట్రంప్ కార్యవర్గం తీవ్ర ఒత్తిడిలో ఉందని చెప్పింది. ఈ విషయంపై చైనా విదేశాంగశాఖ నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు.మరోవైపు చైనానే టారిఫ్‌లపై చర్చల కోసం తీవ్ర స్థాయిలో యత్నిస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే చెబుతున్నారు. బుధవారం కూడా ఆయన మాట్లాడుతూ డీల్ కదుర్చుకోవడానికి బలమైన అవకాశాలున్నాయని చెప్పారు. "చర్చల్లో మా నిబంధనలకు లోబడే ఒప్పందం చేసుకోనున్నాం. అదే మంచిది" అని ఆయన న్యూస్‌నేషన్ టౌన్ హాల్ కార్యక్రమంలో వెల్లడించారు.దాదాపు వారం రోజుల క్రితం ట్రంప్ ఇటువంటి ప్రకటనే చేయగా.. చైనా బహిరంగానే ఖండించింది. నాడు బీజింగ్ ప్రతినిధి గువో జియాకున్ మాట్లాడుతూ "ఇరు దేశాల మధ్య సంప్రదింపులు ఏమీ జరగడంలేదు. వాణిజ్య ఒప్పందం కుదరలేదు" అని చెప్పారు. అయితే ఈ అంశంపై భవిష్యత్తులో చర్చలకు సిద్ధమే అని చెప్పడం విశేషం.

## మెజారిటీకి మూడు అడుగుల దూరంలో

# నిలిచిన లిబరల్ పార్టీ

**కెనడా ఎన్నికల్లో సంకీర్ణమే • చిన్న పార్టీల మద్దతుతోనే ప్రధానిగా కార్నీ**


**టొరంటో:** కెనడా పార్లమెంటు ఎన్నికల్లో అధికార లిబరల్ పార్టీ.. మెజారిటీకి 3 అడుగుల దూరంలోనే ఆగిపోయింది. సాధారణ మెజారిటీకి కావాల్సిన 172 సీట్లను సాధించడంలో ఆ పార్టీ విఫలమైంది. దీంతో చిన్న పార్టీల మద్దతుతో ప్రధానిగా మార్క్ కార్నీ కొనసాగనున్నారు. అయితే ఆ మద్దతు న్యూ డెమొక్రటిక్ పార్టీ ఇస్తుందా.. క్యూబెకోయిస్ పార్టీ ఇస్తుందా అనేది తేలాల్సి ఉంది. మంగళవారం సాయంత్రం కెనడా ఎన్నికల సంఘం తుది ఫలితాలను వెల్లడించింది. 343 సీట్లున్న పార్లమెంటులో లిబరల్ పార్టీకి 169 సీట్లు దక్కాయి. కన్జర్వేటివ్ పార్టీ 144 సీట్లలో గెలిచింది. క్యూబెకోయిస్ పార్టీకి 22, న్యూ డెమొక్రటిక్ పార్టీకి 7, గ్రీన్ పార్టీకి 1 సీటు



దక్కాయి. ఈ ఎన్నికల్లో 68.5శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 1993 తర్వాత అత్యధిక పోలింగ్ ఇదే కావడం విశేషం.కెనడా ప్రధానిగా కొనసాగనున్న కార్నీ ముందు సవాళ్లెన్నో ఉన్నాయి. అమెరికాతో వాణిజ్య యుద్ధం ఇందులో మొదటిది. కెనడా ఎగుమతుల్లో 75శాతం అమెరికాకే వెళ్తాయి. ట్రంప్ విధించిన సుంకాలతోపాటు తమ దేశంలోని పరిశ్రమలను అమెరికాకు ఆయన తరలించుకుపోతే కెనడా ఆర్థిక వ్యవస్థ దారుణంగా దెబ్బతినే అవకాశముంది. ఇప్పటికే పెరిగిన జీవన వ్యయాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇది ఆశనిపాతమే. ప్రతీకార సుంకాల ద్వారా వసూలు చేసే ప్రతి డాలరూ.. దానివల్ల ప్రభావితమయ్యే కెనడా కార్మికులకే వెళ్తుందని ఇప్పటికే కార్నీ ప్రకటించారు. మధ్య తరగతిపై పన్నుల భారం తగ్గిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ముందునుంచే పాగా..

**పహల్గాంలో కొన్నిరోజుల ముందు నుంచే నాలుగు చోట్ల రెక్కీలు..!**



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు కొన్ని రోజుల ముందునుంచే పాగా వేసి.. పక్కా ప్రణాళికతో దాడి చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఏప్రిల్ 22 ఘటన అనంతరం దర్యాప్తు బృందాలు టెర్రరిస్టులకు క్షేత్ర స్థాయిలో సహకరించిన ఓవర్ గ్రౌండ్ వర్కర్స్‌ను పెద్ద సంఖ్యలో అరెస్టు చేశాయి. వీరిలో ఒకరు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. దర్యాప్తు బృందంలో భాగమైన సీనియర్ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు.ఉగ్రవాదులు ఏప్రిల్ 15వ తేదీనే పహల్గాంకు చేరుకొన్నారు. ఆ తరవాత వారు నాలుగుచోట్ల రెక్కీలు నిర్వహించారు. వీటిలో బైసరన్ వ్యాలీ, అరు వ్యాలీ, స్థానిక అమ్యూస్‌మెంట్ పార్క్, బేతాబ్ వ్యాలీ ఉన్నాయి. వీటిల్లో చాలాచోట్ల భద్రతా ఏర్పాట్లు ఉండటంతో వారు దాడులు చేయడానికి వెనుకంజ వేశారు. ఈ ఉగ్రవాదులకు క్షేత్రస్థాయిలో దాదాపు 20 మంది సహకరించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) గుర్తించింది. వీరిలో చాలామందిని ఇప్పటికే అరెస్టు చేసింది. మిగిలిన వారు నిఘా నీడలో ఉన్నారు.మహారాష్ట్రలోని జాల్నాకు చెందిన పర్యాటకుడు ఆదర్శ్ రౌత్ ఇటీవల కశ్మీర్ పర్యటనకు వెళ్లగా.. తాను పహల్గాం దాడికి ముందురోజు అక్కడే ఒక అనుమానిత వ్యక్తితో మాట్లాడినట్లు వెల్లడించారు. ఎన్‌ఐఏ విడుదల చేసిన ఉగ్రవాదుల ఊహాచిత్రాలను చూశాక తన అనుమానం మరింత బలపడినట్లు తెలిపారు. ఇలాంటి అనుభవాన్ని పుణేలో స్థిరపడిన మలయాళ సామాజిక వేత్త కూడా వెల్లడించారు. తాము బేతాబ్ వ్యాలీలో తీసిన వీడియోలో ఇద్దరు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్లు రికార్డైందని వెల్లడించారు. ఉగ్రవాదులకు సాయం చేసిన క్షేత్రస్థాయిలోని సానుభూతిపరులే అత్యంత కీలక పాత్రను పోషించినట్లు నిఘా సంస్థలు చెబుతున్నాయి. వీరే వారికి అవసరమైన సమాచారం, ప్రయాణ ఏర్పాట్లు చేసినట్లు గుర్తించారు. ఉగ్రదాడికి ముందు ఈ ప్రాంతంలో రెండు శాటిలైట్ ఫోన్లు వాడిన సంకేతాలను దర్యాప్తు బృందాలు గుర్తించాయి. మొత్తం 2,500 మందిని ఈ దాడికి సంబంధించి ప్రశ్నించాయి. వీరిలో 186 మంది ఇప్పటికీ దర్యాప్తు బృందాల కస్టడీలో ఉన్నారు. ఉగ్రదాడి దర్యాప్తును పర్యవేక్షించడానికి ఎన్‌ఐఏ చీఫ్ సదానంద దాటే పహల్గాం చేరుకొన్నారు. ఆయనతోపాటు పలువురు ఐజీలు, డీఐజీలు కూడా ఉన్నారు. బైసరన్ లోయకు వెళ్లి అక్కడి పరిస్థితులను కూడా స్వయంగా చూడనున్నారు. పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులు ఇంకా దక్షిణ కశ్మీర్‌లోనే ఉన్నట్లు జాతీయ దర్యాప్తు సంస్థ వర్గాలు చెబుతున్నాయి. ఆ ప్రదేశంలో వారితోపాటు మరికొందరు ఉగ్రవాదులు కూడా ఉండొచ్చని పేర్కొన్నాయి.

### భారత్-పాక్ సరిహద్దులో ఉగ్రకుట్ర భగ్నం

భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉగ్ర కుట్ర భగ్నమైంది. అమృత్‌సర్ సమీపంలో బీఎస్‌ఎఫ్, పంజాబ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో భారీగా ఆయుధాలు పట్టుబడ్డాయి.వాటిలో తుపాకులు, గ్రనేడ్లు ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో సరిహద్దులో ఇలా ఆయుధాలు పట్టుబడటం కలకలం రేపుతోంది బీఎస్‌ఎఫ్ ఇంటిలిజెన్స్ వింగ్ సమాచారం మేరకు ఏప్రిల్ 30 సాయంత్రం ఈ ఆపరేషన్ నిర్వహించారు. దానిలోభాగంగా ఆయుధాలను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగించారు. దీనిపై తదుపరి దర్యాప్తు నిర్వహించనున్నారు. బీఎస్‌ఎఫ్, పంజాబ్ పోలీసులు అత్యంత వేగవంతంగా, సమన్వయంతో వ్యవహరించడంతో ఈ ఉగ్ర కుట్ర భగ్నమైంది.

## జాతీయం అంతర్జాతీయం

## పెరిగిన ఏటీఎమ్ విత్‌డ్రా చార్జీలు



**జనంసాక్షి:**ఏటీఎమ్ సేవలకు సంబంధించి నేటి నుంచి కొత్త చార్జీలు అమల్లోకి వచ్చాయి. అదనపు ఏటీఎమ్ ట్రాన్సాక్షన్లకు ఒక లావాదేవీకి రూ.23 చొప్పున చార్జీని బ్యాంకులు వసూలు చేయొచ్చని రిజర్వ్ బ్యాంక్ ఇటీవల వెల్లడించింది.గతంలో అదనపు ట్రాన్సాక్షన్ చార్జీ రూ.21గా ఉండగా ప్రస్తుతం దీన్ని బ్యాంకులు రూ.23కు పెంచేందుకు ఆర్‌బీఐ అనుమతించింది. నేటి నుంచే ఈ చార్జీలు అమల్లోకి వచ్చాయి. "ఉచిత ట్రాన్సాక్షన్లకు మించి జరిపే ప్రతి ఏటీఎమ్ ట్రాన్సాక్షన్లకు కస్టమర్లు రూ.23 చెల్లించాల్సి ఉంటుంది. మే 1 నుంచి ఈ కొత్త చార్జీలు అమల్లోకి వస్తాయి" అని ఆర్‌బీఐ ఓ ప్రకటనలో తెలిపింది. ఆర్‌బీఐ ప్రకటన ప్రకారం ఈ కొత్త నిబంధనలు.. రీజినల్ రూరల్ బ్యాంక్స్, కోఆపరేటివ్ బ్యాంకులు, అధీకృత ఏటీఎమ్ ఆపరేటర్లు, కార్డు పేమెంట్ నెట్వర్క్, వైట్ లేబుల్ ఏటీఎమ్‌లతో పాటు అన్ని కమర్షియల్ బ్యాంకులకు వర్తిస్తాయి. తాజా నిబంధనల ప్రకారం, ప్రతి కస్టమర్‌కు తమ సొంత బ్యాంకు ఏటీఎమ్‌ల్లో నెలకు ఐదు నగదు, నగదేతర లావాదేవీలు ఉంటాయి. మెట్రో నగరాల్లోని వారికి ఇతర బ్యాంకుల్లో మరో మూడు ఉచిత ట్రాన్సాక్షన్లు ఉంటాయి. నాన్ మెట్రో నగరాల్లో సొంత బ్యాంకు ఎటీఎమ్‌లో ఐదు ఉచిత ట్రాన్సాక్షన్లు, ఇతర బ్యాంకుల్లో మరో ఐదు ఉచిత ట్రాన్సాక్షన్లు ఉంటాయి.ఈ పరిమితి దాటితే బ్యాంకులు కస్టమర్ల నుంచి ప్రతి ట్రాన్సాక్షన్‌కు రూ.23 చార్జీని వసూలు చేస్తాయి. ఇది ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్లతో (నగదు డిపాజిట్, విత్‌డ్రాల్) పాటు నాన్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్‌లకు (బ్యాంకు బ్యాలెన్స్ చెకింగ్, ఏటీఎమ్ పిన్ మార్పు వంటివి) వర్తిస్తుంది. ఇక క్యాష్ రీసైక్లర్ మెషీన్లకు సంబంధించి నగదు డిపాజిట చేసే లావాదేవీలకు ఈ నిబంధనలు వర్తించవుఇక ఏటీఎమ్ ఇంటర్‌ఛేంజ్ ఫీజును ఏటీఎమ్ నెట్వర్క్ నిర్ణయిస్తుందని ఆర్‌బీఐ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్లకు ఇంటర్‌ఛేంజ్ ఫీ రూ.19గా, నాన్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్‌లకు రూ.7గా ఉంది. తమ కస్టమర్లు మరో బ్యాంకు ఏటీఎమ్‌లను వినియోగించినందుకు బ్యాంకులు ఈ చార్జీని చెలిస్తుంటాయి.

## శత్రుదుర్భేద్యంగా హాఫీజ్ సయీద్ నివాసం

**డ్రోన్లతో నిఘా.. 4కి.మీల మేర సీసీటీవీలు**

**పహల్గాం దాడితో ఉగ్ర గురువుకు నాలుగింతల భద్రత**

**ఇస్లామాబాద్(జనంసాక్షి):**జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి వెనక లష్కరే తోయిబా కుట్ర ఉందనే అనుమానాలు మరింత బలపడుతున్నాయి. ఈ దాడి తర్వాత నుంచి లష్కరే చీఫ్, మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది హాఫీజ్ సయీద్‌కు పాక్ ప్రభుత్వం అమాంతం భద్రత పెంచడమే ఇందుక్కారణం..!గతంతో పోలిస్తే అతడి భద్రతను నాలుగింతలు పెంచినట్లు తెలుస్తోంది. ఈమేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. లాహోర్‌లోని అత్యంత రద్దీగా ఉండే నివాస సముదాయాల నడుమ హాఫీజ్ సయీద్ నివసిస్తున్నట్లు ఇటీవల కథనాలు వెలువడిన సంగతి తెలిసిందే. అతడి ఇంటి చుట్టూ పాక్ ఆర్మీ, ఐఎస్ఐ, లష్కరే ముఠా నిరంతరం పహారా కాస్తున్నట్లు తాజా సమాచారం. దీంతోపాటు కాంపౌండ్ చుట్టూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా డ్రోన్లతో నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. ఇక, హాఫీజ్ ఇంటికి నలువైపులా 4 కిలోమీటర్ల పరిధిలో అత్యాధునిక సీసీటీవీ కెమెరాలను అమర్చా రట..!లష్కరే చీఫ్ ఇంటి సమీపంలోకి సామాన్య పౌరులెవరినీ అనుమతించడం లేదని సదరు కథనాలు పేర్కొన్నాయి. ఈ ప్రాంతంలో ఆర్మీకి చెందినవి కాకుండా.. ఇతర డ్రోన్లపై నిషేధం విధించినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడింది 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్‌ఎఫ్)' ముష్కరులే అయినా.. దీనికి కర్త, కర్మ, క్రియ మాత్రం హాఫీజ్ సయీదేనని భారత నిఘా వర్గాలు ఇప్పటికే అనుమానిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అతడిని లక్ష్యంగా చేసుకొని దాడులు జరగొచ్చన్న అంచనాలతో లష్కరే చీఫ్‌కు పాక్ భద్రత పెంచడం గమనార్హం.గతంలో అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ పాక్‌లో అబోట్టాబాద్‌లోని ఓ రహస్య ప్రాంతంలో తలదాచుకున్నాడు. అది జనావాసాలకు దూరంగా ఉండటంతో అమెరికా దాడులు చేసేందుకు సులువైంది.

# డంపు యార్డ్ తరలింపు కోసం అలకాపురి కాలనీవాసుల నిరసన ర్యాలీ

**కరీంనగర్ బ్యూరో, మే 01 (జనంసాక్షి) :**



డంపు యార్డ్ ను వెంటనే తరలించాలని డిమాండ్ కరీంనగర్ పట్టణం కోతి రాంపూర్ లోని అలకాపురి కాలనీ వాసులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఇట్టి ర్యాలీ ఎన్టీఆర్ విగ్రహం నుండి కోతిరాంపూర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ... ఆటో నగర్ లో ఉన్న డంప్ యార్డ్ మా ప్రాంతానికి శాపంగా మారిందన్నారు. డంపు యార్డులో ప్లాస్టిక్, రబ్బర్ అంటించడం వలన రోజు వెలుబడే విష వాయువులతో చుట్టుపక్కన ఉన్న పది కాలనీల్లో చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీ మహిళలు శ్వాసకోశఇబ్బందులతో, చర్మ వ్యాధులతో నిరంతరం బాధ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాంపూర్ ప్రజల జీవనానికి సమస్యగా మారిన డంప్ యార్డ్ ను తక్షణం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ నుండి తరలించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే. రేసైక్లింగ్ మెషిన్స్ ద్వారా పునరుత్పత్తి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మా బాధలను అర్థం చేసుకొని వెంటనే డంప్ యార్డ్ తొలగింపు కోసం తగిన చర్యలు చేపట్టాలని కోరారు. డంపు యార్డ్ తో తాము పడుతున్న ఇబ్బందులను, సమస్యలను , బాధలను పట్టించుకోకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో అల్కాపురి కాలనీ ప్రజల తో పాటు పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జూలపల్లిలో వైభవంగా బీరప్ప ఉత్సవాలు



**తొమ్మిది రోజుల పాటు కొనసాగిన వేడుకలు**

**నేటితో జూలపల్లిలో ముగిసిన బీరప్ప పండుగ**

**మంథని, (జనంసాక్షి)**



పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో గత తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న బీరప్ప ఉత్సవ వేడుకలు గురువారం ఎట్టి ముల్లల కార్యక్రమంతో ముగిసింది. ఈ తొమ్మిది రోజుల పాటు ప్రతి రోజు ఓ సరికొత్త కార్యక్రమంతో ఈ బీరప్ప పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా గొల్ల కురుమలు బీర్ల పూజారులతో నిర్వహించడం జరిగింది. గత నెల 23 న స్థానిక బీరప్ప ఆలయంలో పాలు, నెయ్యి కార్యక్రమంతో ప్రారంభించినారు. అదే రోజు ఆ గ్రామంలోని అన్ని దేవాలయాల్లో దేవతా మూర్తులకు జలాభిషేకం నిర్వహించారు. ఆ తదుపరి పోచమ్మ బోనాలు, శివ లింగాలు గొల్ల కురుమలు దాయటం, వాటిని బీర్ల పూజారులు వెలికితీసే కార్యక్రమంలో భాగంగా బీర్ల పూజారులు డోలు వాయిద్యాల నడుమ వీరగోలలతో కటార్ (కత్తి) లతో చేసిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదే రోజు ఈ వేడుకల్లో గంగ బోనం, ఎదురు బోనాలాతో గొల్ల కురుమల జన సందోహం మధ్య ఈ వేడుక మరింత ఆకర్షనీయంగా సాగింది. అనంతరం గొల్ల కురుమ ఆడపడుచులు సుంకు బియ్యం కార్యక్రమం తో పాటు బీర్ల పూజారులు పలు వేషాదారణాలతో బీరప్ప కథ నిర్వహించారు. అలాగే గొల్ల కురుమల ఇండ్లలో పోసిన బీరప్ప బోనాల నడుమ గొర్రెపిల్లను బీర్ల పూజారుల విన్యాసాల మధ్య గావు పట్టే కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. బీరప్ప గుడి వద్ద గల గొర్ల మంద వద్ద గొర్రె పిల్ల గావు కార్యక్రమం, నాగేల్లి బోనాలు, నాగేల్లి పట్నాలు, బీరప్ప వేషంతో పాటు అక్క మహంకాళి, భార్య కామారతి వేషాధారణాల్లో బీర్ల పూజారులకు బీరప్ప గుడి వద్ద ఒడి గొల్ల కురుమల ఆడపడుచులు ఒడి బియ్యం నింపే కార్యక్రమంతో పాటు బీరప్ప కథ వీక్షించేందుకు వందల సంఖ్యలో గొల్ల కురుమల కులబాంధావులతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చివరి గట్టంగా బీరప్ప ఆలయం వద్ద బీర్ల పూజారుల వివిధ వేషాధారణాల మధ్య ఎట్టి ముల్లల కార్యక్రమంతో బీరప్ప ఉత్సవ వేడుక ముగిసింది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంత్రి భూమి పూజ

**నిరుపేదల గృహ నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయం.**

**ఇందిరమ్మ ఇండ్లు లో అవినీతి ఉండదు. మంత్రి శ్రీధర్ బాబు**

**కాటారం మే 1 (జనం సాక్షి ):**



ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మిస్తామని ఆనాడు హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీ మేరకు దశలవారీగా స్థలాలున్న అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తునట్లు రాష్ట్ర, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం కాటారం మండలం, ధన్వాడ గ్రామంలో బొడిగె భాగ్య, చేకుర్తి పావని, ఆత్కూరి దుర్గ మరియు తాటి పల్లవి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శంకుస్థాపన, పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంథని నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు మొదటి విడతలో 1733 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలను ఎంపిక చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ కార్యక్రమాన్ని మొదలు పెట్టి దిగ్విజయంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. నిరుపేదలు ఇల్లు కట్టుకోవాలని కన్న కలలు గత 10 సంవత్సరాలలో నెరవేరలేదని అన్నారు. ఆనాటి ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం చేయలేదని, ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురు చూశారని, అలాంటి వారిని దృష్టిలో పెట్టుకొని ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఇంటి స్థలాలు ఉండి ఇండ్లు లేని వారిని ఎంపిక చేశామని మంత్రి వివరించారు. ఇండ్ల నిర్మాణాలను సబ్ కలెక్టర్ నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. నిర్మాణంలో ఎప్పటికప్పుడు ఇండ్ల ప్రగతి ఫోటోలు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, తప్పుడు ఫోటోలు పోస్ట్ చేస్తే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఏఐ ద్వారా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని సూచించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం 400 నుండి 600 ఎస్ఎఫ్టి వరకు పరిమితి ఉందని, కొలతలు పెంచడానికి అవకాశం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కులగణన కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేసామని తెలిపారు. ఎన్ని విమర్శలు ఎన్ని అడ్డంకులు కల్పించిన ఆలోచన చేసిన విధంగా ప్రభుత్వం లెక్క చేయక, ఎలాంటి ఇబ్బంది జరగకుండా ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించి దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. సర్వేను అడ్డుకోవాలని చూసిన వాళ్ళు లబ్దిపొందాలని చూడటం అవివేకమని ఆయన స్పష్టం చేశారు. సర్వే కార్యక్రమం విజయవంతంగా ముగిసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశ వ్యాప్తంగా సర్వే చేయుటకు సహకారం అందిస్తామని తెలిపారుఈ సందర్భంగా గ్రామస్థులను ఎమ్మా పిల్లలను ఎక్కడ చదివిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను హైదరాబాద్, ఢిల్లీకి పంపిస్తానని తెలిపారు. బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే విధంగా పెద్ద ఎత్తున అవగహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణశాఖ పిడి లోకిలాల్,డిఆర్డిఓ నరేష్, డిపిఓ వీరభద్ర య్య, గృహ నిర్మాణ శాఖ ఏఈ రాయలింగు,తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు ఎంపీఓ వీరస్వామి పాల్గొన్నారు.

# ధాన్యం ఇంకెప్పుడు కొంటరు

## రోడ్డుపై బైఠాయించి రైతులు ఆందోళను

**రాయికల్ మే1 (జనం సాక్షి):**




వరి కోతలు ప్రారంభమై నెల రోజులైనా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదంటూ రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన రైతులు ఉప్పుమడుగు వద్ద గురువారం ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ......ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను కోసి ధాన్యాన్ని ధోబి ఘాట్ వద్ద కుప్పలు పోసి చాలా రోజులవుతున్న అధికారులు ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించలేదని మండి పడ్డారు. అకాల వర్షాలు పడి ధాన్యం తడుస్తే తీవ్రంగా నష్టపోతామని రైతులు వాపోయారు. వెంటనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి జిల్లా సహకార అధికారి సిహెచ్.మనోజ్ కుమార్, తహసీల్దార్ అబ్దుల్ ఖయ్యూం లు చేరుకొని రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపి ఆందోళనను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పుమడుగు ప్యాక్స్ చైర్మన్ దీటి రాజరెడ్డి,వైస్ చైర్మన్ దుంపల స్వామిరెడ్డి, రైతులు దిండిగాల రామస్వామి,మాద రాజేశం, ముక్కెర నరేష్,మల్లీక్ అహ్మద్,వెంకటేష్, మహిపాల్,గంగాధర్, ఇస్మాయిల్,పల్లి మల్లయ్య, రాయమల్లు,భూమయ్య ముత్యాలు,అంజయ్య, నర్సయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి పాత్రికేయ రంగం

**మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని, (జనంసాక్షి) :**



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి గా పాత్రికేయ రంగం ఎంతో విలువలతో కూడుకున్నదని మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని డివిజన్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులతో పాటు 50 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభమైన మీడియా విలువలతో కూడుకున్నదని అన్నారు. పాత్రికేయులు తమ వార్తలు సేకరణలో ఎంతో శ్రమిస్తారని అన్నారు. ఎలాంటి వివక్షలకు తావు లేకుండా పాత్రికేయులంతా కలిసిమెలిసి పనిచేయాలని కోరారు. గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్లస్థలాలు అందజేశామని గుర్తు చేశారు. పాత్రికేయులకు సంక్షేమ పథకాల అమలు కోసం తప్పకుండా కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాతో సత్కరించి మేమెంటో అందజేయడం జరిగింది. అదేవిధంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోతుకూరి శ్రీనివాసు కు పూలదండ వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జలమండలికి ఉత్తమ యాజమాన్య అవార్డు



**హైదరాబాద్, మే 01 (జనంసాక్షి)**

జలమండలికి అవార్డుల పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే వరల్డ్ వాటర్ అవార్డు, ఉత్తమ ఎస్టీపీ లాంటి వాటిని గెలుచుకోగా.. తాజాగా మరొక అవార్డును తన ఖాతాలో వేసుకుంది. తమ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తీసుకుంటున్న చర్యలు, మంచి పారిశ్రామిక సంబంధాలకు గానూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ యాజమాన్య పురస్కారాన్ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రకటించింది. ఈ అవార్డును జలమండలి ఎండీ అశోక్ రెడ్డి రవీంద్ర భారతిలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా గురువారం అందుకున్నారు. ప్రభుత్వ విభాగాల్లో జలమండలికి మాత్రమే ఈ అవార్డు దక్కడం విశేషం.

**కార్మికుల భద్రతకు పెద్దపీట**

బోర్డు పరిధిలో పనిచేసే కార్మికుల భద్రతకు జల మండలి పెద్దపీట వేస్తోంది. పని ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చూస్తోంది. విధులు నిర్వర్తించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు అన్ని డివిజన్లలో భద్రతా వారోత్సవాలు ఏటా నిర్వహిస్తోంది.

పారిశుద్ధ్య పనుల్లో ఎస్వోపీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) గైడ్ లైన్స్ అమలుపై, భద్రతా పరికరాల పనితీరు, వాటిని ఉపయోగించే విధానం, మురుగు నీటి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు విధి నిర్వహణలో ఏదైనా ప్రమాదం సంభవించినపుడు చేసే ప్రథమ చికిత్స వంటి అంశాలపై కార్మికులు, సిబ్బందికి అవగాహన కల్పిస్తారు. అంతేకాకుండా కార్మికుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులను సైతం జారీ చేసి ఆర్నెళ్లకోసారి ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తుంది.

ఈ అవార్డు ప్రదాన కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఉన్నతాధికారులు, ఉగ్యోగులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనల వెల్లువ

**హైదరాబాద్, మే 01 (జనంసాక్షి)**



దేశంలో కులగణన చేయాలని కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో గురువారం పలువురు ప్రముఖులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అభినందించారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సలహాదారు కె. కేశవరావు, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మధు యాష్కీ, ఎంపీలు, కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. అదే విధంగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘాల నాయకులు ముఖ్యమంత్రిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులగణన విషయంలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు. కొంతమంది కావాలని చేస్తున్న విమర్శలలో నిజం లేదన్నారు. రాజకీయ లబ్ధి కోసం కులగణన పై చేస్తున్న విమర్శలను ప్రజలు పట్టించుకోరని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని సరైన సమయంలో ప్రజా ప్రభుత్వం పై విమర్శలు చేసే వారికి తగిన బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు.

# వరి ధాన్యం తూకంలో తేడాలు వస్తే చర్యలు తప్పవు

**దస్తూరాబాద్- మే 01 (జనంసాక్షి)**




వరి ధాన్యం తూకంలో తేడాలు వస్తే చర్యలు తప్పవని డిసిఎస్ఓ కోమల్ రెడ్డి హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ అధికారులకు, ఐకెపి సిబ్బంది ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తప్పనిసరిగా 41.5 కిలోల ధాన్యాన్ని మాత్రమే తూకం వేయాలన్నారు. తూకంలో తేడాలు వస్తే ఆ కొనుగోలు కేంద్రాల నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గత మూడు రోజుల క్రితం రైతులను రైస్ మిల్ యజమానులు వేధిస్తున్నారంటూ చేసిన ఆరోపణలు నిరార్ధారమైనవని అన్నారు. రైతులను అయోమయానికి గురిచేసే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు వాతావరణ సమాచారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సర్వరాజ్ నవాజ్, డిప్యూటీ తహసిల్దార్ యాదవ్ రావ్, ఆర్ ఐ లు రచన, ఆర్తి, వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి, ఏపీఎం గంగన్న, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలి



**ముత్తారం మే 01(జనంసాక్షి)**



కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు .గురువారం రోజున ముత్తారం మండలం కేషన్ పల్లి గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నార ు..అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం అయన మాట్లాడుతూ ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యం ఎంత.. మిల్లులు, తరలించింది ఎంత.. ఇంకా కేంద్రాల్లోనే తరలింపునకు సిద్ధంగా ఉన్న ధాన్యం ఎంత అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడకుండా రవాణా కాంట్రాక్టర్లు ఎప్పటికప్పుడు లారీలు పంపించాలని, అలసత్వం ప్రదర్శిస్తే అనుమతి రద్దుచేసి ఇతరులకు ఇవ్వాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వేణు ఆదేశించారు

.మండలంలోని కేంద్రాల్లో ధాన్యం తరలింపునకు సిద్ధంగా ఉన్న వరి ధాన్యాని వెనువెంటనే మిల్లులకు పంపించే విధముగా చర్యలు చేపట్టాలని

సూచించారు. ప్రతి కేంద్రంలో రైతులకు కనీస మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఎస్ వో, డి ఎం, ఎంఆర్వో మధుసూదన్ రెడ్డి,డిటి షఫీ తోపాటు తదితరులు ఉన్నారు

# 200 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిపై కన్ను

- కొత్తపల్లిలో అక్రమ భూ సర్వే
- నేతలు, అధికారులు కుమ్మక్కైనట్టు తీవ్ర ఆరోపణలు
- వెంటనే నిలిపివేయాలని ప్రజల డిమాండ్



**కరీంనగర్, మే 01, (జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి (హవేలీ) గ్రామంలోని సర్వే నంబర్ 272/4లో అక్రమ భూ సర్వే జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సర్వేను తక్షణం నిలిపివేయాలని స్థానిక భూమి యజమాని రాగి వజ్రమ్మ (80) డిమాండ్ చేశారు. ఆరోగ్య సమస్యలతో బెడ్‌రిడ్డెన్‌గా ఉన్న వజ్రమ్మ, తన మనవడు రాగి ఆదిత్య (32) తన తరపున ఈ విషయాన్ని పరిష్కరించేందుకు అనుమతించాలని కోరారు.
కరీంనగర్ టౌన్ నివాసియైన రాగి వజ్రమ్మ, తన భర్త దివంగత రాగి లింగమూర్తి 1978 అక్టోబర్ 18న మహ్మద్ నజీర్ హుస్సేన్ నుండి సర్వే నంబర్ 272/2లో 5 ఎకరాల భూమిని కొనుగోలు చేశారని తెలిపారు (డాక్యుమెంట్ నంబర్ 6409/1978). లింగమూర్తి 2010లో మరణించిన తర్వాత, ఈ భూమి వజ్రమ్మ పేరిటకు బదిలీ అయింది. ఈ భూమి మాజీ సైనికుల కోటా (జంగ్ సిపాయ్) కింద నజీర్ హుస్సేన్‌కు కేటాయించబడినదని, స్పష్టమైన సరిహద్దులు, టిప్పన్‌తో ఉన్నట్లు వజ్రమ్మ వెల్లడించారు.

**అక్రమ సర్వే ఆరోపణలు**
సర్వే నంబర్ 272 మొత్తం ప్రభుత్వ భూమిగా ఉందని, ఇందులో 5 ఎకరాలు మాత్రమే నజీర్ హుస్సేన్‌కు కేటాయించబడ్డాయని వజ్రమ్మ తెలిపారు. అయితే, కొందరు రియల్టర్లు, సర్వే మరియు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై, సర్వే నంబర్ 272/4లో టిప్పన్, సెత్వార్ లేకుండా అక్రమ సర్వే చేస్తున్నట్లు ఆరోపించారు. వజ్రమ్మ ఆరోపణల ప్రకారం, రియల్టర్లు సర్వే నంబర్ 272/14లో ప్లాట్లు తయారు చేసి, వాటిని 272/4లో ఉన్నట్లు చూపించి కొనుగోలుదారులను మోసం చేశారు. అయితే, 272/14 అనే సర్వే నంబర్ రెవెన్యూ రికార్డులలో లేనట్లు, జంగపల్లి మల్లయ్యకు జారీ చేసిన భూ కేటాయింపు డాక్యుమెంట్ (G.O.Ms.No. 818, 1991) నకిలీదని ఆమె ఆరోపించారు. 2024 జూన్ 13న సర్వే ఇన్‌స్పెక్టర్ జంగపల్లి మల్లయ్యకు ఇచ్చిన పంచనామా నివేదికలో 272/14ని 272/4లో చూపినట్లు, ఇతర పట్టాదారులకు నోటీసు ఇవ్వకుండా సర్వే జరిగినట్లు వజ్రమ్మ తెలిపారు.

**కోట్లలో విలువైన స్థలాలు**
సర్వే నంబర్ 272 మొత్తం 15.26 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉంది, దీని మార్కెట్ విలువ సుమారు 200 కోట్ల రూపాయలు. వజ్రమ్మ భూమి (272/2) సరిహద్దులు: తూర్పు – PWD రోడ్డు, పశ్చిమం – సర్వే నంబర్ 434, ఉత్తరం – 272/1, దక్షిణం – 272/4. 272/14 అనేది వజ్రమ్మ భూమికి సంబంధం లేనిదని, దీనిని అక్రమంగా వారి భూమిపై చూపించే ప్రయత్నం జరుగుతున్నట్లు ఆమె ఆరోపించారు.

**సర్వేతో నష్టం**
రాగి వజ్రమ్మ, సర్వే నంబర్ 272/4లో అక్రమ సర్వేను వెంటనే ఆపాలని కరీంనగర్ జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులను కోరారు. ఈ సర్వే వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని, సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. తన వృద్ధాప్యం, ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని, రాగి ఆదిత్యను తన తరపున ప్రాతినిధ్యం వహించేందుకు అనుమతించాలని కోరారు.

**ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్**
సర్వే నంబర్ 272లో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలపై కరీంనగర్ జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన రెవెన్యూ, సర్వే విభాగాలలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించినట్లు సూచిస్తోంది. ప్రభుత్వం న్యాయపరమైన విచారణ జరిపి, బాధితులకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# ముంబయి ఇండియన్స్‌కు షాక్

### గాయం కారణంగా విఘ్నేష్ పుతుర్ జట్టుకు దూరం



025 ఐపీఎల్‌లో వరుస ప్రదర్శనతో దూసుకుపోతున్న ముంబయి ఇండియన్స్‌కు షాక్ తగిలింది. జట్టు యంగ్‌స్టర్ విఘ్నేష్ పుతుర్ గాయం కారణంగా దూరం అయ్యాడు. ఈ సీజన్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లోనే అదిరే ప్రదర్శనతో పుతుర్ అందరి దృష్టి తనవైపు తిప్పుకున్నాడు. అయితే గాయం కారణంగా పుతుర్ మిగతా మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. ఈ నేపథ్యంలో ముంబయి మేనేజ్‌మెంట్ పుతుర్‌కు రిప్లేస్‌మెంట్ ప్రకటించింది. పుతుర్ స్థానాన్ని 31ఏళ్ల స్పిన్నర్ రఘు శర్మ భర్తీ చేయనున్నాడు. ఈ విషయాన్ని ముంబయి అధికారికంగా ప్రకటించింది. రఘు బేస్‌ప్రైజ్ రూ.30 లక్షలకు ముంబయి జట్టుతో చేరాడు. పంజాబ్‌కు చెందిన రఘు శర్మ ఫస్ట్ క్లాస్‌లో మంచి గణాంకాలు నమోదు చేశాడు. 11 మ్యాచ్‌ల్లోనే 57 వికెట్లతో అదిరే ప్రదర్శన చేశాడు. కాగా, పుతుర్ చెన్నైతో మ్యాచ్‌లో రోహిత్ శర్మ స్థానంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా విఘ్నేశ్ వచ్చాడు. వచ్చి రాగానే జోరు మీదున్న రుతురాజ్ గైక్వాడ్ వికెట్‌ను పడగొట్టి ముంబయికి మంచి బ్రేక్ ఇచ్చాడు. ఈ లెఫ్ట్ ఆర్మ్ వ్రిస్ట్ స్పిన్నర్ అయిన విఘ్నేశ్ అద్భుతంగా బౌలింగ్ చేస్తూ శివమ్ దూబెను కూడా పెవిలియన్‌కు పంపించాడు. అనంతరం దీపిక్ హుడాను కూడా ఔట్ చేశాడు. మొత్తంగా నాలుగు ఓవర్లలో 3 వికెట్లు తీసి 32 పరుగులు సమర్పించాడు.

### 'హ్యాట్రిక్'తో చరిత్ర సృష్టించిన చాహల్

పంజాబ్ కింగ్స్ స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ అరుదైన ఘనత సాధించాడు. చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చాహల్ హ్యాట్రిక్ వికెట్లతో అదరగొట్టాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నైను చాహల్ తిప్పేశాడు. భారీ స్కోర్ దిశగా సాగుతున్న సీఎస్కేను వరుస వికెట్లతో దెబ్బకొట్టాడు. ఈ క్రమంలోనే చాహల్ హ్యాట్రిక్ సాధించాడు. 19వ ఓవర్ బౌలింగ్‌కు దిగిన చాహల్ చెన్నైను తీవ్రంగా దెబ్బకొట్టాడు. ఈ ఓవర్లో తొలి బంతికి సిక్స్ కొట్టి జోరుమీదున్న ధోనీని రెండో బాల్‌కు క్యాచౌట్ చేశాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన దీపక్ హుడా తాను ఎదుర్కొన్న తొలి బంతికి రెండు పరుగులు తీశాడు. ఇక ఓవర్‌లో నాలుగో బంతికి హుడాను చాహల్ పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత వరుసగా అన్షుల్ కంబోజ్‌ను క్లీన్ బౌల్డ్ చేసిన చాహల్, నూర్ అహ్మద్‌ను క్యాచౌట్‌గా ఔట్ చేసి హ్యాట్రిక్ నమోదు చేశాడు. ఈ క్రమంలోనే చెన్నైపై హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్‌గా చాహల్ రికార్డు సృష్టించాడు. కాగా, ఐపీఎల్ కెరీర్‌లో చాహల్‌కు ఇది రెండో హ్యాట్రిక్ కావడం విశేషం. ఇక మ్యాచ్ విషయానికొస్తే, టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు 19.2 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌటయ్యింది.

# డెవాల్డ్ బ్రెవిస్ గాలిలో విన్యాసాలు

**బంతిని గాల్లోకి ఎగురవేస్తూ కళ్లు చెదిరే క్యాచ్**



ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా బుధవారం జరిగిన చెన్నై వర్సెస్ పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌లో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. ఈ మ్యాచ్‌లో చెన్నై ప్లేయర్ డెవాల్డ్ బ్రెవిస్ అలియాస్ జూనియర్ ఏబీడీగా పిలిచే ఈ సౌతాఫ్రికా ప్లేయర్.. గాలిలో విన్యాసాలు చేస్తూ.. తన ఫీల్డింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఇక ఈ సీజన్‌లో ప్లేఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలంటే చెన్నై సూపర్ కింగ్స్ తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో డెవాల్డ్ బ్రెవిస్ అద్భుతం సృష్టించాడు. జట్టు వరుస ఓటములతో నిరాశలో ఫ్యాన్స్‌కు తన అద్భుత ప్రదర్శనతో ఉత్సాహాన్ని ఇచ్చాడు. శశాంక్ సింగ్ కొట్టిన బంతిని సిక్స్ పోనివ్వకుండా ఒడిసిపట్టుకున్నాడు. అతను పట్టి క్యాచ్‌ను చూస్తే.. వావ్ ఇది అబ్బుతం అనాల్సిందే. చెన్నై వేదికగా పంజాబ్ వర్సెస్ చెన్నై మధ్య జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసి 191 పరుగుల విజయలక్ష్యాన్ని పంజాబ్ ముందు ఉంచింది చెన్నై సూపర్ కింగ్స్.. ఇక 191 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి పంజాబ్ కింగ్స్ జట్టు బరిలోకి దిగింది. పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్ 18వ ఓవర్ కొనసాగుతోంది. ఈ వోవర్‌లో చెన్నై బౌలర్ జడేజా వేసిన బంతిని బ్యాటర్ సిక్సర్‌గా మలిచేందుకు భారీ షాట్ ఆడాడు. అయితే, బాల్ బౌండరీ వద్ద నిల్చున్న డెవాల్డ్ బ్రెవిస్ వద్దకు వచ్చింది. ఇక అతను గాలిలో విన్యాసాలు చేస్తూ.. ఆశ్చర్యకరమైన రీతిలో బాల్‌ను పట్టుకున్నాడు. పంజాబ్ బ్యాటర్ శశాంక్ సింగ్ కొట్టిన బంతి గాలిలోకి లేచి, బౌండరీ లైన్ దాటి వెళ్లడం కనిపించింది. బౌండరీ వద్ద నిలబడిన బ్రెవిస్ బంతిని గమనించాడు. దాన్ని సిక్స్ పోనివ్వకుండా ఒడిసిపట్టుకున్నారు. రెండుసార్లు బౌండరీ లైన్ దాటి మరీ బంతిని గాల్లోకి ఎగురవేస్తూ కళ్లు చెదిరే క్యాచ్ పట్టి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు. దీంతో సిక్స్ పోతుందనుకున్న బంతిని బ్రెవిస్ క్యాచ్ పట్టి ఔట్ చేయడంతో.. బ్యాటర్ షాకవుతూ పెవిలియన్ చేరాడు. బ్రెవిస్ తన అద్భుతమైన ఫీల్డింగ్‌తో కళ్లు చెదిరే క్యాచ్ పట్టి.. జట్టు వరుస ఓటములను చూసి నిరాశలో ఉన్న అభిమానుల్లో ఉత్సాహం నింపాడు. బ్రెవిస్ పట్టిన క్యాచ్ చూసి స్టేడియంలో ఉన్న చెన్నై ఫ్యాన్స్ మొత్తం కేకలు వేశారు. ఇక బ్రెవిస్ క్యాచ్ పట్టిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నారు. ఈ వీడియో చూసిన ఫ్యాన్స్ అందరూ.. కళ్లు చెదిరేలా ఉంది వర్మా అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ చెన్నై 4వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇక ఓటమితో చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసు నుంచి వైదొలిగినట్లైంది.

## సీఎస్కేలోకి ఉర్విల్ పటేల్?

### ధోనీ స్థానాన్ని ఉర్విల్‌తో భర్తీ చేయనున్న సీఎస్కే

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ మ్యాచ్ టాస్ సందర్భంగా వ్యాఖ్యాత డానీ మోరిసన్ ధోనీని ఉద్దేశించి కీలక ప్రశ్న అడిగాడు. టాస్ ఓడిన తర్వాత ధోనీతో మోరిసన్ మాట్లాడుతుండగా.. మ్యాచ్‌కు హాజరైన ప్రేక్షకులు గట్టిగా అరిచారు. దాంతో మోరిసన్.. వచ్చే సీజన్ కూడా ధోనీ ఆడాలని వారు కోరుకుంటున్నారని చెప్పాడు. దానికి ధోనీ బదులిస్తూ.. 'నేనసలు తర్వాతి మ్యాచ్‌లో ఆడుతానో లేదో తెలియట్లేదు'అని నవ్వుతూ చెప్పాడు. ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఐపీఎల్‌కు వీడ్కోలు పలికేందుకు ధోనీ సిద్ధమయ్యాడా? అనే చర్చ ఊపందుకుంది. ఈ సీజన్‌లో ధోనీ మోకాలి నొప్పితో బాధపడుతూనే జట్టులో కొనసాగుతున్నాడు. ప్లే ఆఫ్స్ రేసు నుంచి సీఎస్కే అధికారికంగా తప్పుకోవడంతో.. తుది జట్టు నుంచి ధోనీ తప్పుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ధోనీ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడి కోసం సీఎస్కే వేట మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. బరోడా ప్లేయర్ ఉర్విల్ పటేల్‌ను సీఎస్కే మేనేజ్‌మెంట్ ట్రయల్స్‌కు ఆహ్వానించినట్లు మాజీ క్రికెటర్ వసీం జాఫర్ తెలిపాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఉర్విల్ పటేల్ 28 బంతుల్లోనే సెంచరీ చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. గత సీజన్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ఎంపికైన అతనికి ఒక్క మ్యాచ్‌లో కూడా అవకాశం దక్కలేదు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఉర్విల్ పటేల్ అన్‌సోల్డ్‌గా నిలిచాడు.

## ఐపీఎల్‌లో ఆటగాళ్ల భర్తీలో పాకిస్థాన్ అడ్డంకులు

పంజాబ్ కింగ్స్ జట్టులో ఇద్దరు విదేశీ ఆటగాళ్లు గాయపడ్డారు. ఇప్పుడు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలోని జట్టు వారి స్థానంలో ఆటగాళ్లను కనుగొనలేకపోయింది. దీనికి కారణం పాకిస్థాన్ అని.. ఐపీఎల్‌లో ఆటగాళ్ల భర్తీలో పాకిస్థాన్ అడ్డంకులు సృష్టిస్తోందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నిజానికి పాకిస్థాన్ సూపర్ లీగ్ అంటే పీఎస్ఎల్ కారణంగా జట్లు విదేశీ ఆటగాళ్లకు ప్రత్యామ్నాయాలను కనుగొనలేకపోతున్నాయి. ఈ విషయాన్ని పంజాబ్ కింగ్స్ ప్రధాన కోచ్ రికీ పాంటింగ్ అంగీకరించారు. పంజాబ్ కింగ్స్ ఫాస్ట్ బౌలర్ లాకీ ఫెర్గూసన్ గాయం కారణంగా ఐపీఎల్ నుంచి వైదొలిగాడు. తాజాగా స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ కూడా గాయం కారణంగా ఐపీఎల్ సీజన్ నుంచి వైదొలిగాడు. విదేశీ ఆటగాళ్లందరూ ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో బిజీగా ఉండటంతో పంజాబ్ కింగ్స్ ఈ ఆటగాళ్లకు ప్రత్యామ్నాయాలను కనుగొనలేకపోతున్నారు. అందుకే పంజాబ్ కింగ్స్‌కు అవసరమైన ప్రత్యామ్నాయ ఆటగాళ్లు పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో బిజీగా ఉన్నారు.

# తడిచిన ధాన్యం.. అన్నదాత కళ్ళల్లో కన్నీళ్లు


- ముద్దగా మిగిలిన ధాన్యం...
- గాలి బీభత్సంతో రైతులు అతలాకుతలం.. ప్రా"ధాన్య"మేది?



**ములుగు ప్రతినిధి, మే 01(జనం సాక్షి) :**
ములుగు జిల్లా వ్యాప్తంగా ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం అమ్ముకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. జిల్లాలో కొడుతున్న వర్షాలకు మరియు వీదూరు గాలులకు రైతన్న లు ఆగమాగం అవుతున్నారంటే దీనికి తోడు కొంతమంది రైతులు ఇబ్బందులు పడలేక తక్కువ ధరకే దళారులకు అమ్ముకొని కొంత సొమ్ము చేసుకున్నారు. నల్లగుంట ప్రాంతాలలో ప్రభుత్వం మద్దతు ధరకు అమ్ము కుందామని వేచి చూసిన రైతుల కొనుగోలు కేంద్రాలలో పడిగాపులు కాయాల్సి వస్తుంది. వర్షాలు వల్ల రైతు కళ్ళల్లో కారం కొట్టినట్టు అవుతుంది. ఎకరం, రెండు ఎకరాలు సాగు చేసిన రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. మిల్లర్లు సైతం రాజకీయ పలుకుబడి ఉన్న బడా రైతులవి మాత్రం ఎటువంటి తరుగు లేకుండా దిగుమతి చేసుకుంటున్నారు. ఈ పరిస్థితులలో సన్న చిన్న కారు రైతులు కాస్తోకూస్తో ధాన్యం అమ్ముకున్న మిల్లర్ల చేతిలో తరుగు రూపంలో బలవుతున్నారు. అన్నదాతలు అడుగడుగున దోపిడీకి గురవుతున్న నోరు విడిచి మా సమస్య ఇది అనే ఏ ఒక్క అధికారికి విన్నవించుకునే పరిస్థితి లేకుండా ఉంది. క్షేత్రస్థాయిలో రైతు సమస్యలు కళ్ళకట్టినట్టు కనబడుతున్న ఏ ఒక్క అధికారి కూడా నోరు మెదపడం లేదు. ఎక్కువగా తాలు, తేమ ఉంది, అందుకే కింటా కి 10 కేజీలు తరుగు తీస్తున్నాం, ఇష్టమైతే ఇవ్వు లేకపోతే వెళ్ళిపో అని ఖరాఖండిగా చెబుతున్నారు. మిల్లర్ల ఆంక్షలు, తమ సమస్యలను ఉన్నత అధికారులకు చరవాణి ద్వారా తెలియపరచాలని ప్రయత్నించిన వారు అందుబాటులో లేని అలసత్వం, దళారుల దోపిడీ, అకాల వర్షాలు, ప్రభుత్వ ఉదాసీనత, వర్షాల ప్రభావంతో హమాలీల కొరత, వెరసి అన్నదాత నడ్డి విరుస్తున్నాయి అనే చెప్పాలి. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ పెద్దలు మాత్రం చోద్యం చూస్తూ ఉండిపోతున్నారు.

## గాలివాన నష్టంపై నివేదిక సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**కాటారం :** అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలు, ఇళ్లకు సంబంధించిన పూర్తి నివేదికలు సిద్ధం చేసి తక్షణమే అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించా రు. అకాల వర్షాలతో దెబ్బతిన్న ఇండ్లు, పంటలు వాతావరణ శాఖ యాప్ ద్వారా రైతులకు తక్షణ సమాచా రం అందచేయుట తదితర అంశాలపై రెవెన్యూ, డిఆర్డీఓ, పౌర సరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయ, సహకార శాఖల అధికారులతో గురువారం కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టేందుకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టార్ఫాలిన్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. డిఆర్డీఏ, సహకార శాఖల అధికారులు కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, మాయిచర్స్, టార్ఫాలిన్లు, గన్నీలు, వేయింగ్ యంత్రాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులకు తక్షణ సహాయ, సహకారాలు అవసరమని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ నుండి వచ్చే సూచనలు, సలహాలు యాప్ ద్వారా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేయాల ని, తద్వారా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పంటలు నష్టం వివరాలను వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, ఇండ్ల నష్టం అంచనాలను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిహారం కొరకు సిఫారసు చేసేందుకు నివేదికలుఅందచేయాలని ఆదేశించారు.
ప్రతి మండలంలో నష్టపోయిన కుటుంబాల వివరాలు, పంటల నష్టం వివరాలను సమగ్రంగా పంపించాలని సూచించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని శాఖల సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీఓ నరేష్, పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి వీరు నాయక్, ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు, పాక్స్ సీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# గాలివాన బీభత్సం

## జనం అతలాకుతలం.. ధ్వంసమైన మామిడి తోటలు

- లేచిపోయిన ఇంటి రేకులు
- నేలకొరిగిన విద్యుత్ స్థంభాలు
- విద్యుత్‌కు అంతరాయం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**
*జయశంకర్ జిల్లాలోని భూపాలపల్లి, గణపురం, మల్హర్ మండలాల్లో బుధవారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది.. రాత్రిపూట వచ్చిన గాలివానకు జనం అతలాకుతలం అయ్యారు.. మామిడి తోటలు ధ్వంసమయ్యాయి.. వరిపంటలు నేలకొరిగాయి.. కల్లాలు తడిసి ముద్దయ్యాయి.. విద్యుత్ స్తంభాలు, భారీ వృక్షాలు నేలకూలాయి.. విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది.. రాత్రిపూట వచ్చిన గాలివానతో తీవ్ర నష్టం వాటిల్లింది.. పొద్దంతా ఎండ మాడ్చేయగా, రాత్రి అయ్యేసరికి వాతావరణంలో మార్పులు జరిగి బలమైన గాలులతో వర్షం కురియడంతో ఇంటి పైకప్పులు లేచిపోయి ధ్వంసమయ్యాయి.*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రకృతి కన్నెర్రతో తీవ్రంగా నష్టం వాటిల్లింది. అనేక ఇండ్లు నెలమట్టం అయ్యాయి. బుధవారం రాత్రి వచ్చిన జోరు గాలివాన బీభత్సానికి జిల్లా కేంద్రంలోని మైసమ్మ గుడి వద్ద వున్న పల్లెరుచులు హోటల్ పూర్తిగా ధ్వంసం అయింది. హోటల్ పై కప్పు రేకులు పూర్తి ధ్వంసం కాగా హోటల్ లోని సామాగ్రి పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో హోటలే జీవనధారంగా జీవిస్తున్న ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. సుమారు రూ. లక్ష వరకు నష్టం వాటిల్లింది. చింతల రాజు మొరంచపల్లి గ్రామానికి చెందిన చింతల రాజు హోటల్ కూడా ధ్వంసం అయినట్లు బాధితుడు తెలిపాడు. గణపురం మండలం బుద్రకాయలగూడెం శివారులో రత్న బాబుకు రైతు కు చెందిన 7 ఎకరాల మామిడి తోట, 4 ఎకరాల వరి పొలం రాత్రి కురిసిన వడగళ్ళ వర్షానికి, గాలి దుమారానికి నష్టం వాటిల్లింది. 7 ఎకరాల మామిడి తోటలో 500 ల చెట్లకు ఉన్న మామిడి కాయలు మొత్తం రాలిపోయాయి. శుక్రవారం మామిడితోటలో కాయలు కొద్దామనుకునే సమయానికి అకాల వర్షానికి పూర్తిగా నేల పాలయ్యాయని బాధితుడు తెలిపాడు. మామిడి ఒక ఎకరానికి లక్ష యాభై వెయిల చొప్పున మొత్తం రూ. 7లక్షల, యాబై వేల నష్టం జరిగిందని, 4 ఎకరాల వరి పంట కూడా నేల మట్టం అయ్యిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అధికారులు స్పందించి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.
అదేవిధంగా భూపాలపల్లి, గణపురం, మల్హర్ మండలాల్లో వరిపంటలు నేలకొరిగి ధ్వంసమయ్యాయి. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. గాలివాన బీభత్సానికి విద్యుత్ స్థంభాలు విరిగిపోయి, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఆయా గ్రామాల్లో కరెంట్ లేక ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. మామిడికాయలు నేలరాలాయి. గాలివాన బీభత్సానికి జిల్లాలో తీవ్రంగా నష్టం వాటిల్లిందని, బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



### రాత్రింబవళ్లు విద్యుత్ అధికారుల తిప్పలు..

**వారి సేవలను అభినందించిన కలెక్టర్**
బుధవారం రాత్రి జిల్లాలో కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులకు విద్యుత్తు స్తంభాలు, నియంత్రికలు దెబ్బతిని విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా రాత్రివేళల్లో విద్యుత్తు పునరుద్ధరణ పనులు చేపట్టిన విద్యుత్తు అధికారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు. విద్యుత్ విభాగం సిబ్బంది అర్ధరాత్రి నుండే విరిగిన విద్యుత్తు స్తంభాలు, నియంత్రికలు, విద్యుత్ తీగలు సరిచేయడం వంటి చర్యలు చేపట్టి విద్యుత్ సరఫరాకు త్వరితగతిన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేపట్టిన చర్యల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అకాల వర్షాలు వస్తున్నాయని విద్యుత్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ స్తంభాలు, తడిసిన గోడలకు విద్యుత్ షాట్ సర్క్యూట్ జరిగే అవకాశాలున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదేని విద్యుత్ సమస్య వస్తే విద్యుత్తు అధికారులను సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

### కూలిన చెట్లను తొలగించిన అధికారులు..

భూపాలపల్లి పట్టణంలో గాలివాన బీభత్సానికి నేల కూలిన భారీ వృక్షాలను గురువారం అధికారులు పరిశీలించి, సిబ్బందిచే తొలగించారు. బుధవారం రాత్రి వచ్చిన భారీ ఈదురు గాలులు, భారీ వర్షాల కారణంగా పట్టణంలోని వివిధ కాలనీలలో ఇండ్లపై, రోడ్డుకు అడ్డంగా చెట్లు కూలిపోయాయి. కాగా మున్సిపల్ ప్రత్యేక అధికారి ఎల్ విజయలక్ష్మి , అసిస్టెంట్ ఇంజనీర్ రజనీకర్, టెక్నికల్ ఆఫీసర్ బి మానస, సానిటరీ ఇన్స్పెక్టర్ జి నవీన్ లు పరిశీలించి వెంటనే వాటిని మున్సిపల్ సిబ్బందిచే తొలగించారు.

### జిల్లాలో 74.8 మి.మీ వర్షపాతం..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 6.8 మి.మీ సగటున మొత్తం 74.8 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. మహదేవ్‌పూర్ లో 16.2, పలిమెలలో 0, మహా ముత్తారంలో 5.0, కాటారంలో 5.2, మల్హర్ లో 12.4, చిట్యాలలో 0, టేకుమట్లలో 0, మొగుళ్లపల్లిలో 0, రేగొండలో 2.0, గణపురంలో 21.8, భూపాలపల్లి 12.2 చొప్పున వర్షపాతం నమోదైనట్లు వారు తెలిపారు.

## అద్భుత క్యాచ్ పట్టిన దుష్మంత చమీరా

ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభమై దాదాపు 40 రోజులు దాటింది. ఇప్పటివరకు ఎన్నో క్యాచ్‌లను మనం చూసి ఉంటాం. కానీ, మంగళవారం కోల్ కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో నమోదైన ఒక క్యాచ్ ఈ టోర్నీకి హైలెట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఢిల్లీ ప్లేయర్ దుష్మంత చమీరా ఈ క్యాచ్ ను తీసుకుని ఒక్కసారిగా క్రికెట్ అభిమానులను పులకరింప చేశాడు. కోల్ కతా ఇన్నింగ్స్ 20వ ఓవర్లో ఈ వింత నమోదైంది. ఆ ఓవర్ ను మిషెల్ స్టార్క్ వేయగా, నాలుగో బంతిని కేకేఆర్ ప్లేయర్ అనుకుల్ రాయ్ బౌండరీ వైపు తరలించాడు . అంతా ఆ బంతిని చూసి సిక్సరో, ఫోరో అనుకున్నారు. అయితే బౌండరీ వద్ద కాపుకాసిన చమీరా మెరుపు వేగంతో కదిలి, గాల్లో ఉండగానే పక్షిలాగా అందుకున్నాడు. దీంతో మ్యాచ్ చూస్తున్న ప్రేక్షకులకే కాదు, ఆటగాళ్లు కూడా ఒక్క నిమిషం అలా షాకై చూస్తూ ఉండి పోయారు. తాజాగా ఈ క్యాచ్ ఇప్పటివరకు నమోదైన క్యాచ్ ల్లో అత్యుత్తమమైనదని నెటిజన్లు సోషల్ మీడియాలో చర్చ చేస్తున్నారు. ఇక కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్ లో కేకేఆర్ జూలు విదిల్చింది. డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగిన కేకేఆర్ ఇప్పటివరకు స్థాయికి తగ్గ ఆటతీరు కనబర్చలేదు.


## ప్రజా ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది మేము, శ్రీ సుప్రజా ఇన్ఫ్రాకాన్ & ఇతరులు, సర్వే నంబర్ 134/పి లోని ఎకరం 14.02 గుంటల విస్తీర్ణంలో లేఅవుట్ చేయడానికి డిటిసిపి అనుమతి పొందాము. దీనికి సంబంధించిన లేఖ నెంబర్: రోక్ నెంబర్ 3309/447/2024/హెచ్/ఈ/పి, గ్రామ పంచాయతీ తేదీ: 19-09-2024, ఘనాపూర్ గ్రామ పంచాయతీ, మర్పల్లి మండలం, వికారాబాద్ జిల్లా. రోడ్ల పరిమాణం, పార్కుల స్థలం & ప్లాట్ల సంఖ్యను సవరిస్తూ అనుమతి కోసం మేము ఇప్పుడు 18/04/2025 తేదీన అదే గ్రామ పంచాయతీ నుండి దరఖాస్తు నెంబర్ 1045 ద్వారా దరఖాస్తు చేసుకున్నాము. ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉంటే, వారు ఈ నోటీసు వెలువడిన తేదీ నుండి 15 రోజుల లోపు సక్రమమైన పత్రాలు మరియు వారి అభ్యంతరాల యొక్క వ్రాతపూర్వక ప్రకటనతో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఘనాపూర్ గ్రామ పంచాయతీ, మర్పల్లి మండలం మరియు డిటిసిపి/టిపిఓ వికారాబాద్ వారికి తెలియజేయవచ్చు.
మరింత సమాచారం కోసం, దయచేసి సంప్రదించండి

**మెస్సర్స్, శ్రీ సుప్రజా ఇన్ఫ్రాకాన్ & ఇతరులు**
**సర్వే నెంబర్ 134/పి, ఘనాపూర్ గ్రామం,**
**మర్పల్లి మండలం, వికారాబాద్.**
**సంప్రదించండి: 9652209315**

జనంసాక్షి www.janamsakshi.org
శుక్రవారం 2 మే 2025 తెలంగాణ

# ఉపాధ్యాయులు లేకుంటే సమాజం ఉండదు

- జీవితంలో జ్ఞానానికి ఎంతో ప్రాముఖ్యత
- ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా బోధన
- ఉన్నత శిఖరాలు ఎదిగిన వారు జన్మభూమి కి సేవలు చేయాలి : మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, మే 01(జనంసాక్షి) :** ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు ఎదిగిన ప్రతి ఒక్కరు తాము పుట్టిన జన్మభూమికి సేవలు చేయాలని, ప్రైవేటు పాఠశాలల కు దీటుగా ప్రజా ప్రభుత్వం ఉన్నత విద్యను అందించడానికి చర్యలు తీసుకున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. విద్యను బోధన చేసే ఉపాధ్యాయులు లేకుంటే సమాజం ఉండదని, జీవితంలో జ్ఞానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షల ఫలితాలను విడుదల చేయడంతో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచిన ములుగు జిల్లా విద్యార్థినీ విద్యార్థులను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్‌తో కలసి పాల్గొన్న కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 97.63 శాతం విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలో 8వ స్థానంలో నిలవడం హర్షించదగ్గ విషయమని, రానున్న విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. చిన్నతనం నుండే ఉత్తమ విద్యను అభ్యసించి అనుకున్న స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పొందినప్పుడే కుటుంబాలను పోషించుకుంటారని, ఆస్తి ఉంటే గుంజుకునే అవకాశం ఉంటుందని విద్యను ఎవరు గుంజుకునే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో నూతన పరిజ్ఞానం తో విద్యను బోధించడానికి ఇప్పటికే జిల్లాలోని 10 పాఠశాలలకు 100 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, ఏఈ పరిజ్ఞానంతో విద్యా బోధన జరుగుతున్నదని, రానున్న రోజులలో జిల్లాలోని మరికొన్ని పాఠశాలలకు 150 కంప్యూటర్ లను అందచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థినీ, విద్యార్థులలో ప్రతిభను పెంపొందించడానికి చర్యలు తీసుకున్నామని, దీనిలో భాగంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడడం తనను ఎంతగానో ఆకట్టుకున్నదని అన్నారు. భవిష్యత్తులో జీవనోపాధి కోసం ఉపయోగపడే కోర్సులను విద్యార్థులు ఎంచుకోవాలని, ప్రతి ఒక్కరికి ఆత్మవిశ్వాసం అవసరంతో పాటు, పెద్దలను గౌరవించే సంస్కారం అలవర్చుకోవాలని సూచించారు.

ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా పాఠశాలలకు ఫీజులు చెల్లించడం లో ఇబ్బందులకు గురవుతున్నార ని, పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల తమ పిల్లలను పంపించాలని అన్నారు. ఎంత చదివినా విద్యకు ముగింపు లేదని తాను సైతం ఇప్పటికీ మంత్రి హోదాలో ఉన్నప్పటికీ విద్యను అభ్యసిస్తున్నానని అన్నారు. మంచి జ్ఞానం పొందిన విద్యార్థులు పది మందికి తమరి జ్ఞానాన్ని పంచాలని, ఏజెన్సీ జిల్లాగా పేరు పొందిన ములుగు జిల్లాలో ఉన్నత స్థానాలు ఎదిగిన వారు తమ సేవలను కొనసాగించాలని కోరారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల క్రితం జిల్లాలో తక్కువ శాతం లో ఉత్తీర్ణత ఉన్నప్పటికీ ఈసారి 97.63 ఉత్తీర్ణత సాధించడం హర్షించదగ్గ విషయమని, ఉత్తమ ఫలితాలు సాధించిన 35 మంది విద్యార్థులలో 25 మంది విద్యార్థినిలు ఉన్నారని, నలుగురు మాత్రమే ప్రవేటు పాఠశాలలు చెందిన విద్యార్థులు ఉన్నారని తెలిపారు. రానున్న విద్యా సంవత్సర కాలంలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో నిత్యం సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

ఉపాధ్యాయులు భగవంతుని తో సమానమని ప్రతి ఉపాధ్యాయుడు తమ స్వంత పిల్లలగా చూసుకుంటూ నాణ్యమైన విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులతో కలసి కేక్‌కట్ చేసి అభినందించి, శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి పాణిని, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థి నీవిద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ముందుచూపున్న నేత

- కులగణన డిమాండ్‌తో రాహుల్ సత్తా తేలింది
- మోడీకి ఈ ఐడియా ముందే ఎందుకు రాలే
- కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**హైదరాబాద్,మే 01 (జనంసాక్షి) :** రాహుల్ గాంధీ జోడో యాత్రలో దేశ ప్రజల సమస్యలకు పరిష్కారం చేసే దిశగా అడుగులు వేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. భారత్ జోడో యాత్రలో ప్రధాన అంశం కుల గణన.. కుల గణన చేయాలని రాహుల్ గాంధీ పదే పదే చెప్పారు.. ఇప్పుడున్న కేంద్రం కుల గణన చేస్తామని ప్రకటన చేయడం స్వాగతిస్తున్నాం.. రాహుల్ గాంధీ ముందు చూపుతో ఉన్నాడు అనడానికి కుల గణన ఒకటి.. దేశ రాజకీయాల్లో రాహుల్ గాంధీ హీరో.. రాష్ట్రంలో కుల గణన చేసినందుకు రేవంత్ రెడ్డి హీరో అని కొనియాడారు. ఇప్పుడు బీజేపీ వాళ్లు సంకలు గుద్దుకున్న లాభం లేదు.. రాహుల్ గాంధీకి ఎంత ముందు చూపు ఉందో అర్థం అవుతుంది.. మోడీ చేయకపోతే.. రాహుల్ గాంధీ ప్రధాని కాగానే ఆయనే చేసే వాడు అని జగ్గారెడ్డి తెలిపారు. అయితే, రాష్ట్రంలో కుల గణన లెక్కలోకి రాని వారు.. కేంద్ర కులగణనలో లెక్కకు వస్తారు అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. రెండేళ్ల క్రితమే మోడీ చెప్తే బాగుండేది అనుకుంటున్నారు.. రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని బీజేపీ నేతలకు మింగుడు పడటం లేదు.. రాహుల్ గాంధీ అనే వరకు మోడీ ఎందుకు ఎదురు చూశాడని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి వచ్చిన ఐడియా మోడీకి ఎందుకు రాలేదంటూ సెటైర్లు వేశాడు. బీజేపీ వాళ్ళ లెక్క పదవుల కోసం ఎదురు చూసే రకం కాదు రాహుల్ కుటుంబం.. వాళ్ళే ప్రధాన మంత్రులను చేస్తారు.. కొందరికి భయం ఉంటది.. రేవంత్ కుల గణన చేసి మార్కులు కొట్టి పడేశాడన్నారు. రేవంత్ కూడా అదృష్టవంతుడు.. రాహుల్ గాంధీ లైన్ లో వెల్లి జాక్ పాట్ కొట్టేశాడు అని టీ–పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఇక, కిషన్ రెడ్డి ఇప్పుడు ఏం అన్నా లాభం లేదు అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. సుష్మ స్వరాజ్ 2010లో అంటే.. ఇప్పటి వరకు ఎందుకు చేయలేదు మీరు.. మీరేం చెప్పినా కుల గణన హీరో రాహుల్ గాంధీ.. కుల గణనలో ఇతర మతాల వారు ఉండరని కిషన్ రెడ్డి కాదు మోడీ చెప్పాలన్నారు. కిషన్ రెడ్డికి ఇష్టం లేదు కదా అని వదిలేస్తారా..?.. ప్రధాని ఏం చెప్తారో చూసి మాట్లాడదాం.. ముస్లింలు భారత దేశ పౌరులు కదా..? అని ప్రశ్నించారు. దేశంలో పుట్టిన హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు అంతా భారత దేశ బిడ్డలే కదా అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులు

## తమిళనాట రైతు బలవన్మరణం

**చెన్నై,మే 01 (జనంసాక్షి) :** లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులకు ఒక రైతు బలయ్యాడు. వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన తమిళనాడులోని సేలం జిల్లాలో జరిగింది. తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీలో బలవంతపు రికవరీ పద్ధతులను అరికట్టడానికి బిల్లును ఆమోదించిన రెండు రోజులకే ఈ మరణం సంభవించింది. జిల్లాలోని వళపడికి చెందిన తుక్కియంపాలయం నివాసి అయిన 55 ఏళ్ల వడివేలు, తన భూమిని తాకట్టుపెట్టి ఓ ప్రైవేట్ బ్యాంక్ నుంచి రూ. 4.80 లక్షల అప్పు తీసుకున్నాడు. ఏప్రిల్ 10న వాయిదా చెల్లించకపోవడంతో, మంగళవారం బ్యాంక్ లోన్ రికవరీ ఏజెంట్లు– వడివేలుని వేధించడం ప్రారంభించారు. బకాయి చెల్లించడానికి గడువు ఇవ్వడానికి కూడా నిరాకరించారు.దీంతో వేధింపులు భరించలేక వడివేలు పురుగుల మందు తాగి మరణించినట్లు– సమాచారం. రైతు మరణంతో గ్రామ ప్రజల్లో ఆగ్రహావేశాలు నెలకున్నాయి. న్యాయం కోరుతూ రైతు మృతదేహాన్ని తీసుకోవడానికి నిరాకరించారు. ఆ తర్వాత వజపాడి పోలీసులు ప్రైవేట్ బ్యాంక్ మేనేజర్‌ని ప్రశ్నించేందుకు అదుపులోకి తీసుకున్నారు. దీంతో రైతు మృతదేహాన్ని తీసుకునేందుకు కుటుంబీకులు అంగీకరించారు.

# శంషాబాద్‌లో మూడున్నర కిలోల బంగారం పట్టివేత

**హైదరాబాద్,మే 01 (జనంసాక్షి) :** శంషాబాద్ ఎయిర్ పోర్టులో భారీగా బంగారం పట్టివేసారు. మస్కట్ నుంచి వచ్చిన విమాన సిబ్బంది వద్ద బంగారాన్ని డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మస్కట్ నుంచి బంగారం తెచ్చి గ్రౌండ్ స్టాప్ కు ప్యాసింజర్లు అందించారు. ఎయిర్ పోర్ట్ నుంచి బంగారాన్ని బయటికి తీసుకొచ్చేందుకు గ్రౌండ్ స్టాప్ ప్రయత్నించగా.. 3.5 కిలోల బంగారాన్ని పట్టుకున్నారు. బంగారం స్మగ్లర్‌కి సహకరించిన గ్రౌండ్ స్టాప్ ని డీఆర్ఐ అధికారులు పట్టు–కున్నారు. ఎయిర్ పోర్ట్ నుంచి పార్కింగ్ వరకు బంగారం తీసుకొచ్చి అప్పగిస్తుండగా పట్టుకుని.. 3.5 కిలోల బంగారాన్ని సీజ్ చేశారు. పట్టుబడ్డ బంగారం విలువ 3.45 లక్షల రూపాయలు ఉంటుందని అంచానా వేశారు.

# రేషన్ బియ్యం విక్రయిస్తే రేషన్ కార్డు రద్దు

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**మంచిర్యాల ప్రతినిధి , మే 1 (జనంసాక్షి) :** అర్హులైన నిరుపేద ప్రజలకు ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ఈ బియ్యం విక్రయించిన లబ్ధిదారుల రేషన్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. చౌక ధరల దుకాణాల ద్వారా జిల్లాలోని తాండూర్ మండలం అచలాపూర్ గ్రామానికి చెందిన 11 మంది రేషన్ కార్డుదారులు తాము ప్రభుత్వం ద్వారా పొందిన సన్నబియ్యంను విక్రయించిన సమాచారం మేరకు సంబంధిత లబ్ధిదారుల రేషన్ కార్డులు రద్దు చేయడం జరిగిందని తెలిపారు. 11 మంది రేషన్ కార్డుదారులు అచలాపూర్ గ్రామానికి చెందిన కుంకుమొట్టి మహేష్ కు బియ్యం విక్రయించిన సమాచారంతో మహేష్ నివాసంలో తనిఖీలు చేయగా సన్నబియ్యం నిలువలు లభించాయని, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం సంబంధిత రేషన్ కార్డుదారుల కార్డులను రద్దు చేయడం జరిగిందని తెలిపారు. నిరుపేదల కోసం చౌక ధరల దుకాణాల ద్వారా అర్హత గల రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం విక్రయించినట్లయితే సంబంధిత కార్డులు రద్దు చేయడంతో పాటు కార్డుదారులు, బియ్యం కొనుగోలు చేసిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.




హైదరాబాద్ నగరానికి ఒకప్పుడు సిటీ ఆఫ్ లేక్స్ అండ్ గార్డెన్స్ అనే పేరు ఉండేది. కానీ, నేడు పట్టణ అభివృద్ధి పేరుతో కాంక్రీట్ జంగిల్ లా మార్చేసిన దుస్థితి నెలకొంది. అయితే, ఇటీవల కాలంలో ఈ హైరైజ్ పరిస్థితి మరింత దారుణంగా తయారు అవుతున్నది. హైదరాబాద్ నగరంలో నియంత్రణ లేని ఎత్తైన భవనాల నిర్మాణాలతో ఈ మహానగరం విపత్తు వైపు వెలుతున్నది. ముఖ్యంగా మూసాపేట్ %-% ఐడీఎల్ చెరువు ప్రాంతం ఈ ముప్పుకు ఎక్కువగా గురవుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇప్పటికే అక్కడ 5,000కి పైగా అపార్ట్‌మెంట్‌లున్నా, వచ్చే మూడేళ్లలో ఈ సంఖ్య 25,000కి చేరే అవకాశం ఉందని అంచనాలు చెబుతున్నాయి.

# భాగ్యనగరంలో భారీ భవంతుల బాగోతం



## మూసాపేట్, కూకట్‌పల్లి ఐడీఎల్‌లో విచ్చలవిడిగా హైరైజ్ బిల్డింగులు

- పర్యావరణ సమతుల్యతను దెబ్బతిసే ప్రమాదం
- హెచ్చరిస్తున్న టౌన్ ప్లానింగ్ స్టడీలు
- ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని ఎన్విరాన్‌మెంటలిస్టుల ఆందోళన




**హైదరాబాద్ బ్యూరో, మే 01 (జనంసాక్షి) :** ఇక్కడి రోడ్లు చిన్నవిగా, ట్రాఫిక్‌ను తట్టుకునే సామర్థ్యం లేనివిగా ఉన్నాయి. బోర్లు వేసుకునే ప్రదేశాలు లేవు, రాయి భూమిలో భూగర్భ జలాల తవ్వకం అసాధ్యం. ఇప్పటికే హెచ్‌ఎండబ్ల్యూడబ్ల్యూఎస్ఎస్‌బీ నీటి సరఫరాలో ఒత్తిడితో ఉంది. భవిష్యత్తులో ఈ పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉంది. అధిక భూగర్భజల తవ్వకాల వల్ల అక్విఫర్ లు దెబ్బతిని భూ అస్థిరతకు దారితీసే అవకాశం ఉందని అధ్యయనం చెబుతున్నది.

హైరైజ్ నిర్మాణాలు ఆ ప్రాంతాన్ని "హీట్ ఐలాండ్"గా మార్చేస్తున్నాయి. గాలి ప్రసరణ తక్కువగా ఉండటంతో ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒకేసారి వేల కొద్దీ వాహనాలు రాకపోకలు సాగించే స్థితిలో ట్రాఫిక్ ఘర్షణలు తీవ్రంగా ఉండే అవకాశం లేకపోలేదు. ఈ ప్రాంతంలోని చెరువులు, నాళాల ద్వారా కలుపబడి ఉన్నా, లేక స్వతంత్రంగా ఉన్నా... అనుమానాస్పదంగా శుద్ధి చేయబడిన లేదా అసహ్యంగా కాలుష్యితమైన మురుగును పొందే ప్రమాదంలో ఉన్నాయి. ఈ విధంగా సాగుతున్న నిర్మాణ ఉధృతికి మూలకారణం, మునుపటి ప్రభుత్వాలచే మంజూరైన అనుచిత ఎఫ్ఎస్ఐ అనుమతులు, ట్రాన్స్ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) దుర్వినియోగం, పాతవాటి ఆధారంగా కొత్త నిర్మాణాలకు ఆమోదం ఇవ్వడం కారణంగా తెలుస్తుంది. వీటిని పునఃసమీక్షించకుండా కొనసాగించడం వల్ల పర్యావరణం, మౌలిక వనరులపై తీవ్రమైన ఒత్తిడి పడుతుందుని పర్యావరణ, పట్టణాభివృద్ధి నిపుణులు చెబుతున్నారు.

కొన్ని నిర్దేశిత ప్రదేశాల్లో(ముఖ్యంగా ఆ ప్రాంతంలో ఉన్న గల్ఫ్ ఆయిల్ కార్పొరేషన్) తక్కువ డెన్సిటీ విల్లా ప్రాజెక్టులు అభివృద్ధి చేయవచ్చు. కానీ ఇక్కడ ఎత్తైన టవర్‌లతో ప్రాంతాన్ని నెత్తిన మోస్తున్నారు. నగరం మధ్యభాగంలో ఇలాంటి హైరైజ్ అనుమతులను తక్షణమే నిలిపివేయాల్సిన అవసరం ఉంది. జిహెచ్ఎంసీ, హెచ్ఎండిఎ, రాష్ట్ర ప్రణాళిక సంస్థలు వెంటనే మేలుకుని, దీనిపై సమగ్ర వ్యూహం తీసుకోవాలి. ఈ సమస్య కేవలం మూసాపేట్‌దే కాదు ౧ నార్సింగి, మైహోం అవతార్ వంటి ప్రాంతాల్లో కూడా ఇదే తరహా డెన్సిఫికేషన్ కనిపిస్తోంది. కొన్ని చోట్ల బహుళ రహదారులు ఉండవచ్చు, కానీ మూసాపేట్‌కు అలాంటి సదుపాయాలు లేవు. నగర ప్రణాళిక అంటే ముందుగా మౌలిక సదుపాయాలు... వెడల్పైన రహదారులు, శక్తివంతమైన డ్రైనేజ్ వ్యవస్థ, పచ్చదనం, భరోసా కలిగించే నీటి వనరులు ఉండాలి. అలా కాకుండా కేవలం నిర్మాణాలపై దృష్టి పెడితే, హైదరాబాద్ తనే తాను మింగేసే పరిస్థితిని ఎదుర్కొంటుంది. ఈ పరిస్థితిపై ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొవాలి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టారీతిన అనుమతులు ఇచ్చింది. దాంతోపాటు, నిర్మాణాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి.

# గాలివానకు 151 స్తంభాలు నెలకొరిగినయ్

- చెట్లు కూలడం వల్లే నష్టం
- రాత్రిపూట యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేశాం
- విద్యుత్ శాఖ అధికారులు మల్హార్ నాయక్, పాపిరెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి సర్కిల్ పరిధిలో మొత్తం 151 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, చెట్లు కూలడం వలన ఎక్కువ నష్టం వాటిల్లిందని సూపెరింటెండింగ్ ఇంజనీర్ మల్హారు నాయక్, డివిజనల్ ఇంజనీర్ పాపిరెడ్డిలు తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ బుధవారం రాత్రి సంభవించిన భారీ ఈదురుగాలులు, వర్షాల వల్ల భూపాలపల్లి సర్కిల్ పరిధిలో పలు చోట్ల చెట్లు విరిగి లైన్ ల మీద పడటంతో స్థంబాలు విరిగి పడిపోయాయని, పిన్ ఇన్సులేటర్ లు దెబ్బతిన్నాయని, లైన్లు తెగిపోయాయని అన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రాత్రంతా విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టడం జరిగిందని, సిబ్బందితో కలిసి వెంటనే విద్యుత్ మరమ్మతు పనులు చేపట్టి విద్యుత్ సరఫరా అందించామన్నారు. సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఇతర అధికారులు కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం సరఫరా తీరు తెన్నులను పర్యవేక్షిస్తూ పలు సూచనలు చేశారని తెలిపారు. సరఫరా మెటీరియల్ అందుబాటులో ఉంచుకున్నామని, దానివల్ల పనులు తొందరగా చేయడం జరిగిందన్నారు. గణపురం, రేగొండ, కొత్తపల్లి, పెద్దాపూర్, భూపాలపల్లి, తాడిచర్ల, మహాముత్తారంతో పాటు వివిధ ప్రాంతాలలో ఎక్కువగా నష్టం వాటిల్లిందని మెరుగైన సరఫరా అందించడానికి ఆహర్నిశలు నిబద్ధతతో పనిచేస్తున్నామని వివరించారు. ప్రజల సహకారంతో క్షేత్ర స్థాయిలో ఉండి పునరుద్ధరణ పనులు వేగంగా అయ్యేలా శ్రమించడం జరిగిందన్నారు. ఎక్కడ అంతరాయం ఏర్పడినా హుటాహుటిన సిబ్బంది చేరుకొని విద్యుత్ సరఫరా అందిస్తున్నట్లు వారు తెలియజేశారు.






# నేడు రాజ్‌భవన్‌కు కాంగ్రెస్ నేతలు

## బిసి బిల్లు ఆమోదించినందుకు గవర్నర్‌కు కృతజ్ఞతలు

**హైదరాబాద్, మే 01 (జనంసాక్షి) :** రాజ్‌భవన్‌లో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు కలవనున్నారు. ఏప్రిల్ 8వ తేదీన బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ శాసన సభలో చేసిన బిల్లుకు ఆమోదం తెలపడంతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకి కాంగ్రెస్ బీసీ నేతలు ధన్యవాదాలు తెలపనున్నారు. ఉదయం రాజ్ భవన్ తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు– మాజీ ఎంపీలు వి.హనుమంతరావు, కేశవరావు ,మధుయాష్కి గౌడ్, అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, దండే విఠల్, విజయశాంతి, నారాయణ, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, వాకటి శ్రీహరి, మక్కన సింగ్ రాజ్ ఠాకూర్, ఈర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఇతర ముఖ్య నేతలు ఉన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370